ప్రొద్దుటూరు నివాసి ప్రకృతము రాజమహేంద్ర వరము
డిప్యూటీ కలెక్టరు పూజ్యులు
శ్రీ బీగాల పిచ్చయ్య — మహాశయుల యుదారాశయమున
నీ పొత్తము బయలు వెలిసినది.

కూర్పరి
నాగనార్య.

★

ఒక మనవి

పండితులు – కవులు – విమర్శకులు – కళాకారులు – పాఠశాలలు
కళాశాలలు – గ్రంథాలయములు కోరుచో నా
గ్రంథము లన్నియు సగము ఖరీదునకే
యీయఁబడును.

ఇట్లు,
దేశీయ సోదరుఁడు,
నారు నాగనార్య
(వైద్యవిద్వత్పండిత సత్కవి కవితా కళానిధి)
నాగవరము.
12—9—72.

రామకథ

[అచ్చ తెనుఁగు]

కూర్పరి

పండిత. నారు నాగనార్య.

★

1972

ఎల్ల చెల్లుబడులు_కూర్పరివే]

[వెల

రా మ క త

అచ్చ తెనుఁగు -

జో త లు -

ఉ॥ ఎవ్వని కన్ను సన్న నొక - యించుక
కల్ల జగమ్ము ప్రమ్ము నా
యెవ్వని కన్ను సన్న నొక -
యించుక లేమి జగమ్ము వమ్ము నా
యెవ్వని యాన బూతములె - కేనియు
నొదల మోయు నట్టి తే
జెవ్వత మేని నాయెదఁ గ - దించి సిరుల్
దొరయించుఁ గావుతన్ ౧

క॥ తనుఁ దా నెఱుంగ కుండిన
దని సనునేఁ మేనితాల్పు - తన సొంతముఁ గ
న్గొనఁ దా విడుదల నందుట
కును మేలొందుటకుఁ బేర్మిఁ - గొని పొందుటకున్ ౨

క॥ అబ్బురపు టచ్చ తెనుఁగీ
కబ్బము డెబ్బది యొకండు - గా "రామకతన్"
బ్రబ్బిన బత్తిని వ్రాసితి -
జొబ్బిలుతన్ దల్లిబాస - చొరవల్ తెరువుల్. 3

క॥ ఎందఱొ! వ్రాసిన యాకత
యెందుల కిఁక వ్రాయుటెంత - యెబ్బెఱికె మటం
చెందుదు రొందఱు రాముని
యందలి ప్రేముడిని వ్రాసి - తచ్చ తెనుఁగునన్. ౪

కం॥ 'తిమ్మన, యచ్చ తెనుంగున
గమ్మని 'రామకథ వ్రాసెఁగద! వలదిఁకఁ బో
పొమ్మనకుఁ డేరికైతను
దిమ్మన మొకకొంత కలిగి - తీరు నిజముగా. ౫

కం॥ 'రామకథ, వ్రాయ నామది
యామని కారయి చిగిర్చి - నంత మెయిఁ దెవుల్
బ్రామిన నిటు కూర్చితి నెటో?
వేమరుఁ గైసరులు చేదువ - వేఁడెద బత్తిన్. ౬

గీ॥ అచ్చ తెలుఁగారు తెనుఁగులో - నర్వదారు
కబ్బములు వ్రాసి నేనూడి - గమ్ము పలుకు
వెలఁది! నీయడుగుల బత్తి - సలిపినాఁడ!
నిబ్బరపుటెదఁ గబ్బముల్ - నిలుపుమమ్మ! ౭

కం॥ మనుగడ నలంతి వెలితియుఁ
గనుపఱుపక, లోటుపాటుఁ - గావింపక మే
ల్మినిడి పజేఁ గొలిచి మన దీ
వనలిమ్మా విడుద లందు - బాటగుఁ జుమ్మా. ౮

కం॥ తెగులుఁ దగుల్కొని వగ చెడి
మిగుల బడల్పడిన నేను - మీఁదెఱుఁగక, వ్రా
యఁగల - నను తలఁపు సందియ
మగుఁ దుది సీకాన్కఁ గొనుమ! యాదటఁ గనుమా ౯

కత మొదలు

కం॥ ముట్టినది ముత్తెమై చే
పట్టిన యది యెల్ల మిసిమి - బంగారంబై
కట్టుపకాసగు - "భారత,
మిట్టట్టని పొగడ బమ్మ - కేనియుఁ దరమే? ౧

కం॥ 'సరయువు, దరిఁ 'గోసల, నా
దొరయును సిరులంది పొంది - దొరతన మందున్
బరగును బాణివడమ్మం
పఱ తెఱఁగు 'నయోధ్య, హాయిఁ-బజేతని సనఁగన్ ౨

చం॥ పగలఱుఁ గంచుకోట మిడి -
పల్కులకాదరువైన పేట! యొ
త్తుగ దరమంపుఁ బూల్విరియు -
తోట! జెగా నడయాడి రచ్చెలన్
నెగడిన మాట! సత్తెమున -
నిక్కి హాళాహాళిఁ ద్రొక్కు బాట! పొ
ల్పగ నపరంజిమూట! సగి - పోల్పెఱ
యుద్దియె కాఁదయోధ్యకున్. ౩

కం॥ ఎత్తగు మిద్దెలు - మేడలు
నోత్తగు పజె - పాడి పంట - లువ్వెత్తుగఁ బె
ల్లోత్తరమయి కలిమికి బి
ట్టొత్తరమయి నగరు మిగుల - నెచ్చియుచుండుౝ ౪

కం॥ నట్టువ సాలలు గరిడీ
లట్టడు లంగళ్ళు మేలి - యాయిదపు గదుల్
చిట్ట పనితనపుఁ గోట్టులఁ
గోట్టిడులుం గలవు పజెల - కుసు గూర్మినిడౝ ౫

కం॥ కలుచేలుఁ గారోరుసొత్తులఁ
దలఁపరు విద్దెలను బెద్ద - తనిసనుదు రెదన్
గలదక్కటికము - మఱిఁ బెఱ
పోలఁతులఁ దలఁచెదరు తల్లి - పోలిక బత్తిన్. ౬

కం॥ సోమరులుఁ గారు, పనులను
వేమరు కనుగల్గి చేయు - వెరవరయుదు రెం
తే మెయివంచి పొనర్చెద
రేమరకయె కరిసనమ్ము - దెంతయు బూన్కిన్. ౭

చం॥ కలిమికిఁ గాళ్ళుజాపుకోని -
గంతులు వేయరు లేమికిన్ వగన్
గలఁ గరు, కల్మిలేములోడి - కమ్మగ
జోగుల బాగుఁ జూచి రై

తులు బనిపాటు లెప్పుడును -
దొడ్డమదిన్ గిసుకన్ బొనర్తు రే
స్తుల మొగసాలఁ గల్మి చెలి -
చూపఱ నట్టువ సాలయై తగున్. ౮

కం॥ కఱదలును లంచగొండులు
మొఱకులు వెలిచేవ్రులు మరగు-మొప్పెలు దొంగల్
పిఱికితన మొరయు పందలు
గుఱిఁ దప్పినవారు మందు - కును గానరటన్. ౯

కం॥ వెలయుదురా యాణెము మేల్
గలిగించెడి వారు విద్దె - కై యడియాసల్
దలకొను వారు బత్తిమ్ములు
సలిపెడి వారిచ్చమెచ్చు - సత్తెము వారున్. ౧౦

ఉ॥ కొండలఁ బిండిగొట్ట 'సెల - గో!'యని
మిత్తిని దుంపఁ ద్రెంపఁగన్;
బిండలివండు సేయ మను, బెల్కరి
సంద్రము లేదుఁ ద్రావ, నొం
డొండును దాళగింప, బువి -
నుప్పరమున్, గఱి నాగు కోఱలన్
బెండులు వోలె రాల్పఁ, దగు -
బీరపు జోదులు వొల్తు రయ్యెడన్. ౧౧

కం॥ వేవెలుఁగు కొలము కడలికి
రేవెలుఁగయి 'యజుని' కొడుకు_ఱేఁడు 'దశరథుం'
డై వెలయు నలువలంకులఁ
గావలసిన పేరు పెంపుఁ_గలుముల సొంపున్. ౧౨

ఉ॥ ఆడినమాటఁ దప్పఁడురి – యాటను
నైన నిబద్ధిఁవీడఁ డే
నాఁడు నడెట్టి వింగడము – నన్
దలయొగ్గఁడు దాయనేనిఁ బో
నాడఁడు పేద సెల్లిదము – లాడడు
చిక్కినవానిఁ జాగపున్
జాడఁ దొలంగిచూడఁడు ప – జన్
గను సంతును బోలి ఱేడొగిన్ ౧౩

సీ॥ నెవ్వ జెవ్వనుల క్రొం – దీవె కౌనులయంద
కుదిరిక సకుల చేన్ – గుబ్బలంద
కదలిక కలుకుల – కళుకు చూపులయంద
పెనకువల్ బోటుల – తనివులంద
వంకరల్ ముగుదల – వ్రాలు ముంగురు లందఁ
యన్నె మింతుల పొల – యలుక యంద
రాయిడి చెలుల తో – రపుఁ గౌఁగిళుల యందఁ
తొడిబడు టతివల – నడకలంద

గీ॥ వ్రేఁగుపడు టన్న వెలఁదుల - విడుచుటంద
ముడివడుట ననబోండ్ల క్రొ - మ్ముడుల యంద,
దప్ప వేఱొండుఁ గానక, మెప్పుకోలు,
వడసి యాణియమేలు నా - పుడమిఱేడు. ౧౪

సీ॥ కన్నెలా! మరునేస్తు - గున్నలా! కపురంపు
దిన్నెలా! రతనంపు - గిన్నెలనఁగ
కొమ్మలా! జాజిపూ - రెమ్మలా! జాళువా
సెమ్మెలా! యపరంజి - బొమ్మలనఁగ
బోటులా! ముత్తెంపు - పేటలా! వలరాచ
తోటలా! వెన్నెల - బాటలనఁగ
నింతులా! మరుచేతి - బంతులా! 'రతి' యింటి
దొంతులా! వేల్పుఁ బ - డంతులనఁగ

గీ॥ చానలా! కాక పెఱతేనె - సోనలా! వ
లంతి బిగి తేజు జిగి కూన - లా! పసందు
జాణలా! యన గట్టివాల్ - సకులుఁ గలరు
కాసె కొస గాలి గోవాళ్ళ - నోసరించి. ౧౫

కం॥ 'తల్లి - పజే'వోలె మను తే
డల్లికబిల్లిక మెలంగి - యనుఁగయి యోమర్
అల్లారు బెల్లమై వా
రల్లటమును లేని మనికి నందిరి యొందుర్. ౧౬

కం॥ తాఁజేయఁ బూను దరమం
బే జగమెదిరినను జేసి - యే తీరు, జగా
తేజులు మేల్మేలను విరి
జాజులు నెత్తావులుగ్ దె - సల్ విరియు నటుల్. ౧౭

కం॥ కల వన్నియు సంతొక్కటి
వెలిపై యేమున్న నేమి? - విర విర వోఁజా
మ్మలు సుట్టి యెల్ల ప్రొద్దులు
వెలలింపుచు మనికిలపడి - వెల వెలఁ బాఱెన్. ౧౮

కం॥ సంతు కొఱ కంతులేని ది
సంతులు వడి మంతు కెక్కి - జీతనము లెన్నో
వంతుమెయిఁ జేసి లాబము
సుంతయినను లేమి వంత - సొంతం బాయెన్. ౧౯

గీ॥ సంతు లేని పుట్టువెంతయు వంతయే,
తప్ప సుగము లేదు - తనువు లేదు
పున్నె మేని రాదు - మన్నిక కాదు, మ
న్గడయు లేదు! యేడు - గడయు కాదు. ౨౦

కం॥ అని యెనమంద్రగు మంతురు
లను బిలిచి "సుమంత్రు" గన్న - లను బొదివి యిటుల్
వినిచెను సంతొక్కటి లే
మిని బున్నెపుఁ బంటఁ బండ - మిని మనికి చెడెన్ ౨౧

కం॥ మనవిగ 'సుమంత్రుఁ' డిట్లను
మనుజేనికి నాజ్ఞ లెంత _ మందియొ? కలరో
య్యన వారిఁ బిలిచి తీర్పుం
బొనరించిన చాయఁ జేయఁ_బూసుదు ననుచున్ ౨౨

గీ॥ వామదేవ, వసిష్ఠ, జా _ బాలి, కణ్వ,
కశ్యప, సుయజ్ఞులు మొదలు _గా రుసులను
బిలువఁ బంచిన వచ్చిరి _ పెంపు నింప
వారికడ మన్ను జేడిట్లు _ పలికె బత్తి ౨౩

కం॥ సంతు కొఱ కొక్క_ జన్నము
దెంతయుఁ జేయుదిఁకఁ దబిసు _ లేమందురు? మీ
వంతుసుమా! పలుకుఁడు మీ
యంతటన 'సనత్కుమారు' _ డపు డిటు లనియెన్ ౨౪

ఆ॥వె॥ 'రోమపాదు', డనెడి _ బూమి యేలిక కల్లుఁ
డైన' ఋశ్యశృంగు, నామతించి
వ్రేల్మిఁ జేసి నంత — వెన్నుని బుజముల
వడువుఁ గలుగఁ గలరు _ కొడుకు లనిన ౨౫

కం॥ రుసు లితవుఁ బలుక నెమ్మది
విసువాసము తోడ జేడు _ వేలిమి పనుల
ప్పస మొనరుపఁ బ్రెగడల బి
లైస కొల్పెన్ జేతన మెంత-యేః సంతసిలన్ ౨౬

సీ॥ రాణులను మూవురను దశ - రథుఁడు కూర్మి
దగ్గఱిలి ప్రేముడి తలంపు - లుగ్గడించి
సంతుష్టైఁ గోర్కె - లెట్టింప - సంతసిలిరి
యన్నులకు బిడ్డలన గంపెఁ - డాస కాదె! ౨౭

ఆ॥వె॥ "రోమపాదుఁ డంపె - రోవెలందుల" ఋశ్య
శృంగు కడకు "వారి - నెగడిగఁ గవి,
యెంత తబముఁ జేసి - రివ్వారు కొమ్మలు
రెండు మొలిచె నా కొ - కండు సుమ్మి. ౨౮

కం॥ తొలకరి మెఱపుల వలె వెల
వెలఁదుల నెపుడేనిఁ గనక - వింగడమున ని
చ్చలమయి కనుఁగొని సంతస
కులమంగ రాఁ బిలిచి బోడ - యబ్బురముబ్బన్ ౨౯

సీ॥ గుబ్బెతల నిబ్బరపు టుబ్బు - గుబ్బలఁ గని
కొమ్మ నాకొండె, కలదు వీరా - కు మఱి యొకటి
వెలయ నచ్చెరువగుఁ బున్న - ముల వలంతు
లెందఱో! యని మెచ్చెనా - 'ఋశ్యశృంగు' ౩౦

సీ॥ చూచి తలయూచి మదినేచి యాచేదురుఁడు
గొప్పవాఁడని మెప్పుకోల్ - కుదిరి తివ్ర
దనమునన్ వెలవెలఁదులు - తమకు లోఁగు
నట్లు జాణతనమ్మున - నంగవింప ౩౧

చం॥ తెగఁబడి 'ఋశ్యశృంగుఁ గొని - తెచ్చు
పనిం బొనరింపఁ డోన నె
వ్వఁగఁ గొని 'రోమపాదుఁ' డను - వాని
కుఅంగటి కేగి జోతలి
మ్మగ జేతఁగూర్చి సొంతపని -
మొట్టమొదల్పులుకాడి యొప్పుకో
లుఁ గుదిరినంత న త్తబిసి - లోఁగొని
తెచ్చెను జే'డయోధ్య'కున్. ౩౩

గీ॥ 'అంగ' నాడు వీడి - యా - 'శాంత;' ఋశ్యశృం
గులు 'నయోధ్యఁ, జేరి - కొడుకుల కయి
జెన్న మొప్పనమున - సంతన పడి జేడు
వారువమ్ము దెసల - వదలి పెట్టె. ౩౪

గీ॥ 'సరయు' వొడ్డున - గుఱ్ఱంపు - జెన్నమునకు
నదవదలుఁ గొని కొదువయు - నొదవఁబోని
కూర్పు సంబారముల జేతఁ - గూర్ప నెంచి
పుడమి జేడాయితంబగు - పూన్కి మించె ౩౫

ఆ॥వె॥ జెన్న వాడ యందు - నన్ని వితమ్ముల
మేని తాల్పు లలరి - మెచ్చువచ్చు
పిండివంట లెల్ల - మెండుగ బోసేసి
గఱ్ఱు మనుచుఁ ద్రేపఁ - గలిగి రపుడు. ౩౬

కం॥ ప్రేలిమి పను లంతంతట
మేలిమి పస నివ్వటిల్లె – మిడి మిడి యావుల్
చాల నొసంగఁగ దేవర
యాలో జేన్నంపు టగ్గి – యందుం బొడమెన్. ౩౭

కం॥ తెవులడఁచు మంచి నించును
మివులన్ సంతుఁ గలిగించు – మేలిమిఁ బెంచున్
తవతవఁ బెంచును పాసె
మ్మవలన్ ముపురాంధ్ర కిమ్మ – టంచుం బలుకన్. ౩౮

గీ॥ వారువపు జేన్నమందు 'దే – వర' యొసంగు
పసిఁడి గిండిని గొనవచ్చి – పాసె మింత
మన్ను జేడపు దగ్గఱం – పంగఁ జేరి
బత్తి చిగురొత్తి కేల్దోయిఁ – బట్టుకొనియె. ౩౯

గీ॥ సంతు కోరిక ప్రేలిమి – సవదరించి
కోరు కొండలపై వానఁ – గురిసెఁ గానఁ
దబిసులకుఁ బెక్కు కానుకలఁ దనివిదీర
నిచ్చి సంతసపెట్టె తే – డెంతయేని. ౪౦

గీ॥ చెప్పినటు ముప్పురాంధ్రను – జేరఁ బిలిచి
పంచియిచ్చిన సంతస – పడిరి వారు
కాని తటి నెట్టిదియు రాదు – గాని యయిన
యదను నంద తనంత నె – య్యదియు వచ్చు ౪౧

సీ॥ 'దశరథుని' మూవురిల్లాండ్రు దాల్చి చూలు
నంత కంతకు నెల లెక్క - లైన కొలంది
నోట నీరూట, మంటికై - పాటుబడుట
యలసటయు నోర్వలేమి - బిట్టటమటమ్ము ౪౨

గీ॥ కనులు విరియుటం జేను లుబ్బ - కమ్మం గనుట
నడుము బలియుట తియ్యని - నుడులు వినుట
చిట్టుములు పొడచూపుట - చిన్ని నవ్వు
లాట ముగురాండ్రకును సాజ - మై తనర్చె ౪౩

గీ॥ జెగము పోకడ గుర్తించి - ముగితి నించు
తలంపు లెడ నెడ జెతంగూర్చి - మెలపు మీరి
యొరుల సేమంపుం బని పాటు - లొమ్మి వచ్చు
జెతనపుం గోర్కె తీగెలు - సాగు చుండె ౪౪

కం॥ వీణియ మీటుట కలసటం
బూనిరి జెగమనెడి పొత్త - మును జెదువంగా
మానిరి యిలువేల్పులం గొలు
పూనిరి ముగురాండ్ర బత్తి - యొత్తర మగుటన్. ౪౫

గీ॥ అంతం 'గౌసల్య' 'రాము'ని - యవలం గైక
'భరతు'ని 'సుమిత్ర' 'లక్ష్మణు' - మఱియు నొక్క
కుఱ్ఱ 'శత్రుఘ్ను' గనియె న - ల్లురను వెన్ను
నాల్గు చేతుల వోలె రా - ణుం గనిర పుడ. ౪౬

గీ॥ ఏటఁ బెరిగెడి వారొక్క - పూటఁ బెరుగ
వెమరు మోవుల వలెఁ గోల - మ్ముఁ దరియంగ
వలఁతి నవ్వులుఁ దప్పట - డ్గలును మల్లె
సరులుఁ జెరివిన కూకటుల్ - మరులు కొలుప. ౪౭

ఉ॥ కాటుక రేకతో నొసలి - కన్నర
విప్పిన బొట్టుతో జిగా
మాటల తేటతో నెనరు - మాటిన
డెందముతో హళాహళిన్
బాటిలు నాటతో దెసల - పాఱెడి
చూపులతోఁ బితాళ్ళకై
లాటపు రాటుతోఁ గొడుకు - లం
గనితేడలరారు చుండినన్. ౪౮

ఆ॥ వె॥ కప్పురంపు సిరముఁ - గప్పినటుల్ వెన్న
విద్రుచు మాడ్కి మల్లె - విరియు పగిది
వెన్నెలలము తీరు - వన్నెలుఁ జిన్నెలుఁ
గొమరుఁ దనపు నవ్వు - లమరఁ జూచి. ౪౯

కం॥ ముగురాఁడు వారితో తే
డగచాట్లుం బెక్కుపాట్లు - నంది తుదకుఁ గాం
చెఁగదా! నలువుర కొమరుల
వగపేది సుగమ్ముఁ దగిలి - బలకాయించెన్. ౫౦

శా॥ మున్నేనాఁడెఱుఁగంగఁ జాలని
సుక - మ్మున్ సంతసమ్మున్ మదిన్
గన్నాకై పెనుపొంది తాఁ గొడుకులన్ -
గారాముమై పెంచుచున్
గన్నారంగను జేతులారఁ దడవున్ -
గాఁగింటఁ దన్పొందుఁ జే
సన్నన్ ముద్దుల ముచ్చటన్ దనిసనన్
సంతుం గనం బ్రేముడిన్. ౫౧

మ॥ ఎదురన్ మెచ్చుల పచ్చ వచ్చి
నటు లెం - తే వేలుపున్ గారు పాల్
పిదుకం జాలిన పోల్కి - వెన్నెల
నెఱా - విప్పారు తీరొప్ప ఱె
ల్లదరం బూచిన తేవ నవ్వొ
కెరటా - లందందుఁ బొంగారు న
ట్లాదవున్ బిల్లల నవ్వుతాలు
తలిదం - డ్రుల్ జూచు నప్డెంతయున్. ౫౨

కం॥ పవలొక చాయను జేయొక
సవురున నిముస - నిముసమున - జెక్కని తీర్పుం
దవిలి యనటి మోవు వలెన్
తవతవఁ బెరిగిరి కడున్ హు - టాహుటి నిసువుల్ ౫౩

కం॥ చిటిపొటి ముద్దులతో ము కం॥
చ్చటల నిచ్చు మెఱుంగు పలుకు - సందడితో న
చ్చట ముచ్చటమొగములతోఁ
బుటపుటమని నల్వురొక్క - మొగిఁ బెరుగు తఱిన్ గిరి

కం॥
కం॥ ఒకనాఁ'డయోధ్య'నే లెడి
యెకిమీఁ డోడ్డోలగమున - నెల్లఱు పజెలం
దెకదొట్టి వెలయు నదనున
గకవిక పాటొంద నడవి - కాఁపరి వచ్చెన్. గిరి

కం॥
సీ॥ పొడవు గడ్డము వాఁడు నిడుపైన మీనుమీ
నమ్ముఁ బోలిన జేన్నిదమ్ము వాఁడు
నెమ్మోయి వెన్నెల - నిమురు నటుల్ బూదిఁ
బలుచఁగ మెయిఁ బూయు - బక్క వాఁడు,
రుదురాకు పేద్దపేరులుఁ దాల్చు మెడవాఁడు, గీ॥
నోసలఁ గుంకుమ బొట్టు - నెసఁగు వాఁడు,
నొక కేలలోత మిం - కొకట కమండల
మరుదారఁ జేపట్టి నట్టివాఁడుఁ

గీ॥ చేక్కిలిని బూది నింపిన - సంచివాఁడు కం॥
ముదుక బాఱిన జిగి కావి - బొంతవాఁడుఁ
దలఁపు లోలోన దేనమ్ము సలుపువాఁడు
వచ్చె జడదారి తేడంత - పిచ్చలింప గీ

కం॥ పేరోలగమ్ము - పజే - జో
హారువు లిడి రంత - బోడ - యదుగుం దమ్మోల్
పేరెమ్ముగవాతు నర్మిలి
నాజేడెంతయును ప్రొమొక్కి - హారతు లిడినన్. ౫౭

కం॥ సరదార్లు వజీర్లును మం
తిరులును బజేలెల్ల నడరు - దెంచిన మది సం
బర మలర మేముగలమున
నిరాబారి పలికె నొక్క - నిమిషము లోనన్ ౫౮

కం॥ మీారంద రెందులకు? నా
వారిచ్చోటఁ గలరు తేజువడసిన యగినిన్
మీారిన బరవసమున పసి
వారలు నల్లారు ముద్దు - పాప లటంచున్. ౫౯

గీ॥ రామ - లక్ష్మణ - యను పేర - గోము మీార,
బెరుగుచున్నారు - పని నెఱ - వేర్చు జోదు
కుఱ్ఱ లవ్వారితోఁ బని - కుదురుఁ గాన
వచ్చితిని వారిఁ గొంపోవ - వలయు, మఱియు ౬౦

కం॥ మగఁటిమి సిగ మిగిలిన జేగ
మగ లెందఱో? కలరుఁ - వారి మన్నికలిట వీ
లగునే? దరమము నిలుపుచు -
ముగితిం గ్రైసేయు వారి - పొందొడఁ గూడన్. ౬౧

గీ॥ వచ్చితిని, రాచేపుట్టు లి – ప్పట్ల నుఱవె?
కతము, మెయి పుట్టు వొంది, ని–క్క మ్మెఱింగి.
రాచేలీవి, మెఱుంగుఁ, దు – ఱంగలించు,
ధోసఁగెసంగని, పుట్టుల – తోఁ, బనియన! ౬౨

కం॥ ఆమాటలు విని నంతట
మైమై తేడడలు గుడిచి – మల్లామడియై
సామీ! యేమని సెలవిడి
యోముదురో! మాఱలఁ బలుకుఁ_డొకసారి యనన్ ౬౩

చం॥ అనవిని కోనకాఁపు నగి – యల్లన
మెల్లన 'రాము – లక్ష్మణుల్'
మునుకొని వెంటఁ బెట్టుకొని –
పోవ నిటే యరుదెంచినాఁడ నా
పని తడవోర్వ రాదనిన –
ఫట్ అని గుండెల సేరు నిప్పుఁ బో
సిన యనువై దిగాలుపడి –
చెమ్మగిలన్ గనులంత తేడనుల్. ౬౪

కం॥ కానక కను సంతిట్టులు
కానకుఁ బంపింప నెల్లు – గాళ్ళాదును మీ
యాన సుమీ! కాలరుల నూ
రేనియు వేయేని లక్ష – యేనియు సరియే! ౬౫

శా॥ పంపింతున్ నెఱవేర్చి జన్మమును
గా - పాడన్ జేగా జోదులన్
దెంపుం, బెంపు, మదింపు సంపతిల,
లే - దేనిన్ సరే! నెనె! యే
జెంపున్ మంపును లేక రక్కస గుమిన్ -
జెక్కాడి బన్నమ్ము మా
యింపన్ సొంపుగ వ్రేలిమిన్ గడవ
నెం - తే సత్తిఁ బోరాడెదన్. ౬౬

కం॥ కనికరము జాలు కొలమున
కనువగుటన్ వెఱఁ గడింది - యగు నా మనవిన్
విని ప్రోవ వేఁడెదను జే
క్కనిసామీ! యంచుఁ బడియెఁ - గాళ్ళన్ వ్రేళ్ళన్ ౬౭

గీ॥ ఓలగమ్మున్న వారల - య్యో! యటంచు
వారు ముకుపచ్చలారని - పాపలనుచు
వలవ దిటు తల్లిచాటు పి - ల్లలని మివులఁ
గనికరముఁ దోఁపఁ బలికి ర - క్కఱ కొలంది. ౬౮

ఆ॥ వె॥ ఆకుచాటు పిందె - యలుఁ బూప పాయంపు
కొమరు నిమురు రాచె - కొమరు లేడ?
ఆటకాఱు! కుమ్మ - లాటకు దొరకొంటఁ
గాదె! రుసికిఁ దెలియ - రాదె! యిదియు. ౬౯

గీ॥ ఎవ్వరెటుఁ జెప్ప తన పంత - మింత విడఁడు
జడల రాయఁడు పలుకాడె - జిన్నమోము,
రామ - లక్ష్మణు - లే ముందు - రావలెనని
పట్టుదల నుడుముపట్టును - బట్టినట్టె ౨౦

కం॥ ఎవరెంత జెప్ప తేనికి
సవరించు కొనంగ లేక - చేదికిలఁ బడి యే
డువ మొదలు వెట్టె నాయెడ
లివ తోడఁ వసిష్ఠుఁ డెదుర - లేచి యిటులనెన్ ౨౧

కం॥ మనుజేడ! యిట్లు పనవుట
చనునే? సరివారు నగరె! చాల్చాలిఁక లే
చి నిరాబారి మదింగల
యనువున నెఱవేర్పు మనుచు - నండయి పలికెన్ ౨౨

ఉ॥ పంట వలంతి తేడ! యొక -
పట్టున, నీరుసి, సాయ మాటచే
యంటును సొంటులేని యొక -
యల్లట ముండని పోరులందు ము
క్కంటిని నైన గెల్వఁగల -
గండుమగంటిమిఁ గల్గు విద్దెలన్
గొంట నిజేమ్మ! మేలుఁ గయి - కొంట
తిరమ్మని నచ్చెఁ జెప్పినన్ ౨౩

కం॥ ఒడ్డోలగమున బజ లెటు
లడ్డిన రుసి వెంటఁబంపు - టరువని పలుమా
రొడ్డారించిఁ వసిష్ఠుఁడు,
బిడ్డలఁ బంపించుటందుఁ - బెంపఱలాడెన్ ౨౪

కం॥ ఈడంత వసిష్ఠుఁడు మా
టాడుట విని యెడఁదఁ జెల్ల - నై కుదిరిక నా
బోడ యడుగులకుఁ జేతులు
జోడించి వలంతి బత్తి - నూడిద లిచ్చెన్ ౨౫

ఆ॥వె॥ ఒంటికాని వెంట - జేంటయౌఁ రాము - ల
క్ష్మణులఁ బంప నెడఁదఁ గలఁత పడుట
రాచ వంగడమ్ము - రాణువ కదలెను
సిసుల విడిచి యుండ - వసముఁ గాక ! ౨౬

ఆ॥వె॥ అడవికాపు హజ్జ - లడఁకువఁ బుడుకుచుఁ
బుడమి యొడయుఁ డపుడ - జేడిఁ గొను కనుఁ
గొలఁకు నీరుఁ దుడుచు - కొనుచుఁ దా బ్రతిమాలి
గనికరించి నన్నుఁ - గావు మనిన ౨౭

ఆ॥వె॥ క్రోనకాపు పల్కె - జేనితోఁ జూపుడు
వ్రేలు చుట్టుఁ ద్రిప్పి - వెలయ రోకరు
సాటివారు వీర - లోటమిఁ గనబోరు
వెఱపదేల? పొమ్ము - విడిచి పెట్టి ౨౮

కం॥ నీవంగడపున్ వెలుఁగులు –
నై వెలిఁగెడి వీరు జగము – నందెదురొడ్డన్
లావరులు లేని మగలై
వేవెలుఁగును రేవెలుంగు – విత ముందురనన్ ౨౯

కం॥ ఏలిక కడ బంటుండిన
పోలిక రుసి యొద్ద తేడె – పో లెంక వలెన్
కేలుదుగ – మొగిచి నిలిచెను
మేలిమి జడదార్ల సత్తి – మిండం డగుటన్ ౩౦

గీ॥ చేయునది లేక, యేమియుఁ – జెప్పలేక
విడిచి పోలేక, వెంటాడు – వెరవు లేక
యెట్టులో బోడకాళ్ళను – బట్టి మ్రొక్కి
దశరథుండూరుఁ జేరంగఁ – దరలి వచ్చె ౩౧

కం॥ కన కన మండుచు ముచ్చి
చ్చును బలె దెసలంటి వెలుఁగు–చును బెంపుఁ దన
ర్చునఁ విశ్వామిత్రుం డా
తని వెనుకన్ జనిరి యన్న – దమ్ములు బత్తిన్ ౩౨

కం॥ ముమ్మొన వాలు తుదిం బలె
నమ్మూవురుఁ గలసి మెలసి – యడవిం బడి పో
నెమ్మి రుసి దరిసిఁ రాముం
డిమ్మెయి నా 'సాడుఁ' గూర్చి–యేమని యడుగన్ ౩౩

శా॥ దానిం గూరిచి 'గాధిపట్టి'
        పలికెన్ - దాదవ్వలన్ గోన డెం
    దానన్ మెచ్చుచు మున్ను మంచు
        మలపై - నన్ దేనముం జేయు కా
    ప్రేనిన్ బూవిలుకాఁడు ముల్కుగమిచే -
        డీల్పాటుఁ గావింపఁ దో
    డ్తో నైదమ్ములవానిఁ ద్రుంపఁ దగు
        చో - టున్ గాదె! యీ యా యెడన్. ౭౮

మ॥ వలిగుట్టన్ వెలిగిబ్బ రాతు
        తబమున్ - వాలాయముం జేయఁ గొం
    డల రాచూలి వలంతి బేటమున
        జెం - తం బొంతఁ దాఁజేరికన్
    గొలువన్ బూవిలు దంట వేలుపుల
        కె - గ్గున్ బాపఁగాఁ బూని వా
    రలపై నేసె నసోగ పూములుకు
        లా - రాటమ్ముఁ బేటెత్తఁగన్. ౭౯

ఉ॥ చిచ్చుఱ కంటి మంట మసిఁ -
        జేసెను జెన్నపుఁ గొంగ వెంటనే
    పచ్చనివింటివాని నిట - బన్న
        మొనర్చిన తావుఁగాన నా

మచ్చు నెఱుంగు కోసమయి -
మానిసు లెల్లఱు 'నంగనాడు' నా
హెచ్చుగ వాడుకొందు రిది - యెంత
పసందగు చోటు రాఘవా! ౮౬

క॥ అడవుల బడి నడయాడుచు
బడిబడి నాయా యెడములఁ బరికించుచు; రా
ముఁడు - 'లక్ష్మణుండు' రుసివెం
బడి చేనిరి 'సుదాము' కొండఁ-బడి మొఱపు లటుల్ ౮౭

సీ॥ ఇంతలో నొక్క రక్కెస - యెట్టయెదుర
వచ్చు నూరేనుఁగుల సత్తు - వఁ గలదానిఁ
గాంచి యిదియేమి? బూతమా - కాక మేని
తాలుపా! యని 'రాముఁ'డా - తబిసి నడుగ. ౮౮

క॥ ఇది యొక యాఁటది జేన్నము
సదమద మొనరింప నిటకుఁ జేనుదెంచెను జేం
పఁదగు నని తబిసి పలికిన
నది యెటు? మగుదలను జెంప_నగునా! తగునా? ౮౯

క॥ 'రాముం' డిటు లడిగిన, వి -
శ్వామిత్రుఁడు, 'తాటక' యనఁ బఱఁగినది పే
రామికను రుసుల, వారల
బూములఁ, జెఱచు నది గానఁ_బోకార్చు మనన్ ౯౦

కం॥ గోరపు మార్వేసమ్ములఁ
బోరాటము సేయు దానిఁబోలియుఁగ నంపా
చారము తీరుల కోరులఁ
బోరితమున జెంపె బుజేము - పుట్టు వితఁడనగ ౧

కం॥ మొగు లెక్క- ప్రోడ 'రాముని'ఁ
బాగడుచు జడదారిఁ జూచి - ముందంపగుమిన్
దగ 'రాము'ని కీయుందగుఁ
దగు నని యితవాడి పోయెఁ - దన దారి బడిన్ ౨

కం॥ విలువిద్దె యెంత గలదా
కొలఁదులు నేర్పించి 'గాధి - కొడు' కిచ్చెను వా
రల కెచ్చుగ మెచ్చుగ ని
చ్చల మగు బలు నంపగములు - చేట్టమ్ములతో 3

గీ॥ అచటి సన్యాసు లెల్ల వ - హ్వా! యనంగ
'రాము' గుర్తించి తమ యాసరాకు నామ
తించి పొగడిరి 'రాముఁడు' - మించె మంచుఁ
బాసిన పునాస చేందురు పగిదిఁ బోలిచి. ౪

కం॥ అంతట 'రాముం' - డా రుసి
చెంతకుఁ జేని పోలసుఁ దింఢ్ల - చేఁతలు రోఁతల్
వింతగ వినఁ గోరెద నన
నంత వినిచె పోఁకుమూఁక యాలజేడి చెయ్వుల్ ౫

గీ॥ ఉక్కివులు రక్కసులు వారి - కొక్క నేమ
మించుకయును లేదు దరమమూ! యెంచఁ బోరు
సత్త్రపుం దెర్వుఁద్రొక్కరు - చెక్కని నడ
వడి యెఱుంగరు వలఁతి మే - వడి నెఱుఁగరు. ౯౬

చం॥ పొలఁ దిని నల్లఁ ద్రావి పలు -
పోకలఁ బోయి పరాయి వారినిన్
గలఁచి నిసిన్ మెలంగి చెడు -
కర్జములం బొనరించి జెన్నముల్
నిలుపఁగ నెత్తు కండలగి - నిం
బడవైచి తొలంచి మంచి సా
దులఁ బుటమార్చి మన్నడ నె - దుర్కొని
యోడరె! నల్లఁద్రావుడుల్. ౯౭

కం॥ మంచి, చెడుగు, లివి దొందము
లంబాడుదు రెందుఁ బెద్ద - లరయఁగఁ మిగులన్
వంచకులగుఁ బ్రావేల్పులు
మంచియనఁగ వేల్పులే సు - మా! సాకిరిదై. ౯౮

కం॥ అనవిని ప్రేలిమి మేల్పడి
చేన మేమెటు మసలవలయు జేయ్యన సెలవిం
డన, 'రాముని'తో నానతి యి
చ్చెను 'రుసి' బలు మంతనములుఁ జెఱు పలుకులతో ౯౯

కం॥ వరుసఁ బ్రేల్చెఁ బొనర్పఁ బూనుకొను
'వి - శ్వామిత్రుపై రాముపై
కఱదల్ రక్కసు లొక్కచో బలిసి
మూ - కల్ గట్టి దండెత్తిన
వెల్లఱచిన్ బ్రేవులు నెత్రు ఎమ్ములు
మ - తెన్నెన్ వేయ వెన్వెంటనే
తఱుమన్ వాలు మెఱుంగు తూపు
గుమి కా - దండున్ వితాకొందినన్. ౧౦౦

చం॥ పెలుకుఱి నోటఁ గాల్గఱచి -
వేగిరమే, పరువెత్తఁ గ్రొత్త దం
డొలసి మొయిళ్ళ చాలు నిలు - చుండి
తటాలున సూదిఱాలు, అ
ప్పలు విసరన్ గనుంగొని గ -
బాలున నాల్కలు చాపి ముందు పే
రలుఁగులు పైపయిన్ విడువ -
నంతట చిచ్చున కోడి పాటినన్. ౧౦౧

కం॥ ఇటు లెందఱసర లిట వ
చ్చుటకును గతమగునో! యరయు-చున్ మెలకువ నా
కిటుకుఁ దెలిసి పొంచి హుటా
హుటిఁ బోరఁగఁ గాచి వేచి - యన్నట్టి తఱిన్. ౧౦౨

కం॥ గుఱి మీఱి పాఱుటసరలుఁ
బఱతెంచిన 'రాముఁ, డరసి – భగ్గన మంటల్
చురచుర మూఁగి రగుల్కొన
సురక్రోవిన్ బఱపెఁ బగఱు–చుమ్మలుసుట్టన్. ౧౦౩

కం॥ వెనుచేఱచి రంతఁ 'రాముని,
పెను చిచ్చెఱ కోల సెకల – వెఱనొకఁడొకఁడే!
అనుకొని నటు జేన్నము సో
బనముగ నేఱవేరె, 'గాధి - పట్టి' యెలర్చెన్. ౧౦౪

కం॥ జేన్నమ్మా 'మారీచుఁడు'
మున్నగు రక్కసుల చేతఁ – బాడవడఁగఁ, గ
ల్పు న్నెగ్గుటచే. 'రాముని'
పున్నెమ్మా యనుచు జేగము–పొగడెన్ నెగడెన్. ౧౦౫

ఉ॥ అంతట, 'రామ–లక్ష్మణులు, నంచేల
పంచేల వెల్గఁ బైనమై
చెంతఁ గలట్టి యమ్మిథిలఁ -
జేరిన యంత విదేహరాజు, తా
నంతటఁ దాను వచ్చి రుసి –
యడ్గులఁ జాఁగిలి మ్రొక్కి విన్నపం
బెంతయు బత్తి నిట్లనియె –
నేనిఁక మేవడి యైతి నంచొగిన్. ౧౦౬

కం॥ వీరెవ్వరు? పుడమికిఁ బం
చారించిన దేవరులు గనంబడు నట్టుల్
సారొప్పెఁ 'బలకు'డన జడ
దారి 'మిథిల' – జేని కనియెఁ – దనివార నిటుల్ ౧౦౭

కం॥ ఊరును బేరును దీరును
సౌరును బొల్పారుటెల్ల – జెక్కని కతగాఁ
గూరిచి వినిచినఁ జనకుఁడు,
కోరిక తీరికల నెలమిఁ – గొప్పరమందెన్. ౧౦౮

కం॥ తనతల్లి తిట్టు విడుదలఁ
గని తలిదండ్రులును గూడి – కసు, మెలఁగు టొగిన్
వినుట 'శతానందు'డు, 'రా
ముని' మిగులన్ బొగడికోలు – ముమ్మర మాయెన్ ౧౦౯

తే॥ మిత్తి గొంగ విల్లు – నెత్తిన జోదున
కిత్తుఁ బుడమిపుట్టు – వెత్తరమున
రండు రండటంచు – రాజులఁ బిలువఁ జా
టించినాఁడ! దెసలఁ – బంచినాఁడ! ౧౧౦

గీ॥ అనుచు 'జనకుఁడు' పలికిన – నడవికాఁపు
మంచి దలచెద దీవించి – మంతుకెక్కు
రాకొమారులు వీరు వీ – రేకొలంది
చూచెదని పట్టుఁబట్టి య – చ్చోటి కరుగ. ౧౧౧

కం॥ పలు నాణియంపు తేలిక
లలరారఁ గొండమల్ల - యా విలు నిటారుం
బలె మోపెట్టఁగ వచ్చిరి
బలువిడి తమ నిలుపు బలుపు-బయ లుబ్బంగన్ ౧౧౨

సీ॥ దగ్గటించి యిదేమి - దయ్యము వలె నున్న
దిఁక వీలుఁగాదని యెరియువారు
తాఁకి యెత్తఁగఁబూని తరముఁగాదని చెప్ప
రించి దాదవ్వుల - నేగువారు
నటు నిటుఁ గదిలించి యయితిఁ గాదని దెసల్
పరికించి ప్రక్కకు - జేరుగువారు
నెటులైన దీని నె - త్తుటమంచిదని చేతఁ
గాక తటాలునఁ గదలువారు.

గీ॥ అంత వారింతలైరి మే - మెంత యనుచు
బిక్కమొగమున సిగ్గిలి - వెడలువారు
సైరి సెగకంటి విల్లెత్తు - నయ్యలెల్ల
నుప్పునకుఁ గూడఁ గొఱమాలి - యున్నవారు! ౧౧౩

సీ॥ ఇదియెంత? చిటికలో - నెత్తమే? మేమని
జొల్లు బురద గుంటఁ - ద్రెళ్ళువారు
నిదియొక్క లెక్కయే - యేమెంత వారమం
చరసి వీల్గాక యు - ల్లాడువారుఁ

దటుకున నెత్తి 'సీ - త'ను బెండ్లి యాడమే,
యని చెయిఁదాఁకి మి - న్నరయువారు
నీసారి నాబీర - మెట్టిదో? కనుఁడని
పఱతెంచి చేదికిలఁ - బడెడివారు.

సీ॥ మగఁటిమి కొఱంతఁ గల్గు ని - మ్మానిసులకు
డాయరాదని కోఁతలుఁ - గోయువారు
కొలువు కూటము పెద్ద గ గ్గోలుఁ దప్ప
కలఁడె మందున కొక్క - మ - గన్నయైన. ౧౧౪

ఉ॥ అత్తఱి 'గాధిపట్టి' తన -
యండ మెలంగిన రాచపట్టితో
నుత్తరు విచ్చి 'రాము' డపు -
డొయ్యన జీలుగ బెండుఁ జేతితో
నెత్తిన మాడ్కిఁ జుల్కన మె -
యిన్ నిముసమ్మునఁ నెత్తిపట్టి వి
ల్లొత్తి 'పెఠిల్లనన్' విఱిచె -
నుక్కరి జోదులు నబ్బురం పడన్. ౧౧౫

కం॥ అద్దరి దాపుల నుండిన
గద్దెలఁ గూర్చున్న తేంట్లు - గజిబిజియై యా
సద్దు విని దిగాల్పడె మది
బిద్దంబయి దెసలఁ జూచి - వెఱఁ బాఱె రెటో? ౧౧౬

మ॥ విలు మోపెట్టిన యప్పు డంతిపురిలో -
విప్పారు కందోయి వె
న్నెలలుం గాయఁగఁ జూచి 'ఫెళ్ళు'
మని త్రు - న్చెన్ జూడరే, పూపజా
బిలి తాల్పుట్ విలునంచుఁ దొయ్యలులు
గ - న్వెందుల్ నిగారింపఁ బే
రెలమిన్ గాంచిరి 'రాము' -
నింగి సిగ వి - ల్లీటార్చు చూపామనిన్. ౧౮

మ॥ కనులారన్ దెలిసిగ్గుఁ దోఁప వెనుకన్ -
గై వ్రాలు వాల్జూపులన్
గనుఁ దోడ్తో సకి కన్ను గీటి నగు -
వక్కాణించు బోటిన్ దటా
లున నోర్మాయు దెసల్ గనున్
బుఫుసరా-లున్ మూర్కొ-నున్ నిట్టని
ల్పున నుండున్ దనుఁజూచు 'రాముఁ'
గనుగెల్పున్ - సీత, కొండాడుచున్. ౧౯

గీ॥ అప్పుడ 'జనకుని' సంతస - మంతుముట్టెఁ
జుట్టు పట్టు తేండ్లుఁ దలలుఁ - గొట్టుకొనిరి
రాణివాస మెలర్చెరెం - తేనిఁ సీత,
యెడఁద నిండారు సంతోస - మినుమడించె. ౨౦

కం॥ 'రాము'నిఁ దలి దండ్రులకును,
బ్రేముడి నీ పోలు పొందు - వే నెఱిఁగింపం
గా మునువచ్చిరి యోఁణియ
మే మొదలూడి పడినట్టు - లిట్టులపు మదిన్   ౧౨౦

తే॥ 'దశరథుండుఁ దలఁచెఁ - దబిసుతో బిడ్డల
పంపునెడఁ గలంకు - పడితి - నేఁటి
మేలుఁ దలఁపరాని - దై అగ్గొనర్చె ముం
దేది? జెరగునేరి - కెఱుకపడును.   ౧౨౧

గీ॥ 'సీతఁ' గై సేసి వాసిమై - చెలులు పూస
రములుఁ గయి దండనిచ్చిరి - 'రాము' మెడను
బేర్మిమెయి సప్పనము సేసి - కూర్మివడసెఁ
దాను మగనినిఁ గోను బత - మూను 'సీత'.   ౧౨౨

చం॥ పలువురు జోదు లెట్టెదుర -
ఫట్ అని (పట్టని) చిచ్చఱకంటి విల్లుఁ దు
నుకలఁ బొనరించి పోటరికిఁ
గానుకగాఁ జెయిసాపి తీసికో
వలయు నటంచు 'సీత'నిడె -
బత్తి మదిన్ 'జనకుండు' చుట్టు ప
ట్టులు బళిరాఁ సెబాసని క - డున్
బొగడన్ గయిదండ లిచ్చుచున్.   ౧౨౩

కం॥ 'జనకు'ని కొమరిత 'నూర్మిళ,
పెనుపరి 'లక్ష్మణున కొసఁగి - పెండిలి చేసెన్
దన తమ్ముఁడగు 'కుశధ్వజు'ఁ
డను జేసి కొమార్తె లిరువు-రం దాకరితయా. ౧౨౪

గీ॥ 'మాండవి'ని 'భరతు'నకిచ్చి - మఱియును 'శ్రుత
కీర్తి 'శత్రుఘ్ను'నకు నొసం-గి కొలువరులు
మేటి హంవీరుల కొలువు - కూట మందు
'జనకుఁ'డొనరించెఁ బెండిలి - జెగము మెచ్చె. ౧౨౫

గీ॥ పెండ్లి సంబర మంతయుఁ - బెచ్చరిల్లి
వరుసగాఁ దొందరలుఁ గొంత - వఱకుఁ దఱిఁగి
వేఁగు తఱి చెందుకుంబలె - వెల వెల నయి
పలుచెఁ బాఱిరి యిరువాగు - బందుగులును. ౧౨౬

కం॥ కానుకలుఁ బసిఁడి సొమ్ములు
నేనికలున్ వారువమ్ము - వెలనాగలు న
న్నె నల్లిండ్ల నొసంగెను -
దానయి 'జనకుండు' కొమరి-తలు నలువురకున్. ౧౨౭

కం॥ అరదమ్ములు పెక్కు-వపై
నరుదెంచిరి పెండ్లి వార - లందఱ'యోధ్య'ఁ
బెరిమ నొరిచు మది వచ్చిరి -
తిరుణాళ్ళకుఁ బోలెఁ బజెలు - తెందేపలుగా. ౧౨౮

చం॥ అటఁ జేనుదారిలో నడుమ -
యా'జమదగ్ని' కొమారుఁడడ్డి యె
చ్చటి కిటుబోవ నెంతురిఁక -
సాఁగదు నిల్వుఁడు జేసికంటి విల్
పుటపుటఁ ద్రుంచి తంట యిటు -
పోలునె! బీరముఁ గల్గనేని ద్రుం
చుటకిదె! నాదువిల్లుఁ దెగఁ -
జూపుమ! మేటి మగండవైనచో! ౧౨౯

కం॥ అనినంత 'దశరథుం' డో
య్యనఁ జేతులుఁ గట్టుకొని య-య్యా! తబిసులకున్
గినుకఁ జెనకంగ నగునే?
కనికరమున గుఱ్ఱవానిఁ-గావుండనినన్. ౧౩౦

కం॥ ఇరువదొక మారు ఱేండ్లన్
బరిగొని తుత్తుమురు సేయు-బాపం డెదురన్
వెఱఁ బఱవక నిలుపోపుట
లుఱవే! యీ'పరశురాముఁ-డుండు టెఱుగవే?. ౧౩౧

కం॥ ఊరక పోనిత్తునె? తెగ
టాఱుచు పనిఁ బూనకుంట-యనువగునే! రా
రాఁ రామా! యిద్యోడఁ దెక
తేరకు నిను విడుతునే? పదింబదిగ ననన్. ౧౩౨

కం॥ రుసిపాపవు బాపఁడ వ
ప్పసముగ నీతోడఁ బోరఁ - బాడియె! యీయ
క్కసమేల? వదలుమనఁ గ
క్కసపున్ వాఙ్జూపుఁజూచి-కడ కిట్లనియెన్. ౧33

కం॥ నాయొజ్జె విల్లు విఱిచిన
నీయొళ్వరి తనముఁ గనక - నిను విడువ ననన్
చేయెత్తి వింటఁ గోలన్
డాయన్ బాపండు గడగ - డన్ వడఁకాడెన్. ౧3౪

ఉ॥ ‘రాము’ని డాసి యా‘పరశు -
రాముఁడు’ దేవర వీవు, సాజెమా
‘రాము’ఁడటంచు నెంచి యిటు -
ప్రల్లదమాడి యెఱింగితిప్డు న
న్నే మెయి నేనిఁ బ్రోవ, నెన -
రెంచుమటంచు ‘మహేంద్ర’ మేగెదన్
దామిపుడోము చో-నని వి -
తావితలై పలుసార్లు వేడినన్. ౧3౫

కం॥ మనుగడ నీసరు దేవ
మ్మున గడపుచు మిన్నకుండు - మొగి విడిచినచో
నన ‘రాముఁడు’ సరియనియెన్
జనియెన్ జమదగ్ని కొడుకు - చాలని కడఁకన్. ౧3౬

కం॥ ముదుసలి తేడగు 'దశరథుఁ'
డెద సంతస మంది పయన _ మెంతయుఁ దొరగా
ముదలించె నంత యూరున
బదిలముగాఁ జేరి రెల్ల - వారరుదారన్. ౧౩౭

కం॥ కనుచూపు మేరఁ బజ పరి
గొని చూచిరి దీవెనలను _ గురిసిరి పెద్దల్
తన రాణివాస మలన
ల్ల నివాళులొసంగ మేళు _ లం బడయు మదిన్. ౧౩౮

గద్దెము। కం॥ కలదన్ని యెడలఁ దెలియం
గల వారికిఁ దన్ను మించి _ కలదె? మఱెందున్
బలుకవె! మదిఁ దాటిన యా
వల వెలుఁగే నిక్కమంచుఁ _ బ్రామినుకులొగిన్. ౧౩౯

రా మ క త

మలిపాలు (అయోధ్యాకాండము)

కం॥ జగమంతయు నీవే యని
ముగితికి నీవాలవాల – ముగడా! యని సో
యగముల నెలవని బూ
తగముల కాదరు వటంచుఁ – దలఁచెద! సామీ!

ఆ॥వె॥ అంతఁ గొంతవడికి – నా'రాము'పైఁగూర్మి
నేలుబడి నొసంగ నెంచి కొలము
సాము లెల్లఁ బిలిచి – తామదిఁ గోర్కి నం
తయును దేటపఱచె – 'దశరథుండు'

ఆ॥వె॥ ప్రజకుఁ జాటఁ బంప – వచ్చిరి తెందేప
లుగను మంతనమ్ము – లును జెరుపఁగ –
నిచ్చగించి రంత – నేకతమాడి 'రా
మునికి రాచఱికము – ముట్టఁజెప్ప

గీ॥ పుడమి జేడెంతొ! సంతస – మున నెడంద
విరియ మంతిరులను బిలి – పించి వలయు
కర్జములొనర్ప సంబారు – గములఁ గూర్పఁ
గూర్పరుల నేర్పరించెను – నేర్పు కొలఁది.

కం॥ తనయేలు బడికి లోఁబడు
కనుచూపు కొలంది మేరఁ గడచిన నాడుల్
తనవసమగు వణితమ్ముం
మునుకొని 'రాము'నికిఁ బట్టమును గట్టుమదిన్. ౫

కం॥ పలునాడుల పున్నెపు టె
రుల నీళ్ళను నాకుటింటి _ రుసి యడుగుల దు
మ్మలవోకఁగఁ గొని తెచ్చిరి
యలవడు నేలుబడి కనువు _ నగు సరకులొగిన్. ౬

గీ॥ ఏలుబడి గద్దె 'రాము' నెక్కింప నెంచి
పెక్కు నాడుల ఱేడులఁ బిలువఁబంచి
కబురు 'దశరథుఁ' డంపె న _ గ్గలిక మించి
'రాము'డది వినితల్లిఁ జే _ రం దలంచె. ౭

గీ॥ తల్లి యడుగుల కెడ మ్రొక్కి _ తండ్రి మాట!
జెప్ప మొదలిడు నంతలోఁ _ జేరఁబాఱ
పిన్నతల్లి 'సుమిత్ర' యం _ పిలిన బత్తి
నామె హజ్జెల మోడ్పుఁగేల్ _ 'రాముఁ' డిచ్చె. ౮

కం॥ ఇది యిటులుండఁగ 'దశరథుఁ
డెదమెచ్చిన కజ్జమగుట _ నెంతయు నెలమిన్
బొదలాడి పూనికఁ దెలుపఁగ
మొదలిడి యటవదలి యంతి _ పురికిం బోయెన్. ౯

క॥ రాణులెఱింగిన సంతస
మూనదరని తేమపలుక నోఁగి జేతనుపడెన్
గాని 'కయికమ్మ' యెదురుట
చే ననువగు పనియె-కానిచేఁతగ మాఱెన్.

క॥ ఉన్నట్టు లుండి క్రన్నన
జెన్ని తెగుల్ దగులు పగిది - జెగమెఱుఁగక తాఁ
గొన్నట్టి కోడి కొకకా
లన్నటు 'కైకమ్మ' లేకి - యై సోఁకాయెన్.

క॥ 'రాము'న కెగ్గొనరింపఁగఁ
దా మును దలపోయు కతనఁ - దటి జేతపడుటన్
ఏమరక యెఱిఁగి - 'మంథర'
బూమెలు వన్నంగఁ 'గైక' - పొంతకుఁ బోయెన్.

క॥ ఏమేమి? కుట్ర పన్నెనో?
ఆ'మంథర' విసపు గాలి - యలమెనో? వారె
ట్లామికఁ బల్కిన పల్కులె!
ప్రామినుకులఁ బోలెఁ జెల్లు - బడి కాఁబొచ్చెన్.

క॥ 'కౌసల్య'కును 'సుమిత్ర'కు
వాసిమెయిం బలికి - 'కైక' వద్దకుఁ జేన తే
డాసమెయి, బిలువఁ 'గైక' యె,
రోసపు గది నుంట జేని - లామెవ్వ విఱిగెన్.

కం॥ అనువు మెయిఁ బిలిచి పలికిన
వినియు విననియట్టులుండి - వింగడమున దా
ననియె, నిటు మున్ను నేఁగో
రిన కోర్కులఁ దీర్చి సవద - రింపుఁడు పనులన్. ౧౫

కం॥ సత్యమ్మె యేడుగడ యగు
సత్యమ్ము కొలమున బాడమి - సత్యము కొఱకై
కుత్తుకలు వోవ నోర్చెడి -
సత్త్వం గల ఱేడదెట్లు - సత్యముఁ దప్పున్. ౧౬

కం॥ కొడుకుల పయి ప్రేముడి విడి
వడకయ సత్యమ్ము విడిచి - బ్రదుకొల్లక యె
క్కుడుఁ గుతిలపడియు నీకో
రెడి కోర్కిం దీర్తు నంచు - ఱేడు సకికనెన్. ౧౭

గీ॥ 'రాము'నకుఁ గాక నాడు 'భ - రతు'న కిడుట
యాతఁ డీరేడు నేడులు - నడవినుంట
రెండు కోరిక లేరికో - రినది 'కైక'
సరియె, యటు లిచ్చితంచు ద - శరథుఁడాడె. ౧౮

గీ॥ 'కైక' చెడు పేరు పడుటకో? కాక! 'రాముఁ'
డడవి నిడుమలఁ గుడువనో? పుడమిఱేడు
వలపు కొసవెట్టి బలియుటో! తొలికొలంపు
సత్యమును నిల్ప నిట్టి క - ర్జనుసుఁ గలిగె. ౧౯

క॥ పలుకుట తడవుగఁ గను గ్రు
డ్డులు క్రిందికి మీఁది కెటుల - టుల్ దిరిగి నురుం
గులు సెలవులఁ బడి వెలలఁ
టల పల నయి పడక వయి గ - బాలున పడియెన్. ౨౦

గీ॥ నలుదెసలఁ జిమ్మచీఁకటు - లలమె, నెఱకుఁ
దారు పులుఁగులు గూండ్లకుఁ జేరఁ బాఱె
నాకసం బంత సీసంపు - రేకు వీఁక
నల్లనై కానుపించెఁ గ - న్స్వామి పజేకు ౨౧

క॥ అటునట రిక్కలు తటపట
పొటమరిలెన్ గంకి గింజ - పుట్టి నటుల్ చీఁ
కటి పలపలవోఁ దొలిమలఁ
బుటపుటనై రే వెలుంగు - పొడమి వెలింగెన్. ౨౨

గీ॥ జీవ్వనము, వెన్నెలయు, సిరి, జేగము నంత
హాయిఁ జేకూర్చెఁ గాన నా - రేయి పిండి
యారఁ బోసినటుల్ చెలు - వారె జిలుఁగు
వెలుఁగు లొలసిన వెన్నెల - బలిసి మిపుల. ౨౩

మ॥ ఎఱ్ఱకై తెక్కలుఁ దట్టుకొంచు
బయలెం - తే గ్రుడ్డుకాన్పుల్ సరా
సరి పోయెన్ మెఱుఁగెక్కె - నల్వలఁకులి -
చ్చెన్ గాఁపులుం గాండ్లుఁగ

ట్టిరి - వేవెల్గటుపైనఁ దూర్పుదెసఁ
బా-టిల్లెఁ నిగారింపు పెం
పు రహింపన్ జెగమంత మేలుకొని
యేపుం జూపి ప్రాపుం గొనెన్. ౨౪

కం॥ ఊఁకించి కాకి మూఁకలు,
కా - కా - యని తెక్క - లడఁచి-కకవికఁ పాటున్
జేకొని యంతిపురిం గడి
వోక, రవాళించె సకున - ముం దెలుపునటుల్. ౨౫

గీ॥ తతిఁ గడచిపోయె 'లగనము'ఁ - దప్పిపోవుఁ
గాన 'దశరథుఁ' బిలిపింప - నౌనటంచు
నొజ్జగు 'వసిష్ఠుఁ, డంపిన - నొగి' సుమంత్రుఁ
డరిగెఁ గైకేయి, నగరు డా - యంగఁ దొరగ. ౨౬

గీ॥ వేవెలుఁగు జిల్గు వెలుఁగులు - వెలలఁ బాతె
నేలుబడి గద్దె 'రాము' నె - క్కించు లగన
మల్లదే! వచ్చె 'దశరథుఁ' - డరుగు దేరు -
నట్లు సెలవీయుఁ డని 'కైక' - నడిగి నంత ౨౭

కం॥ 'రాముం' డిటుఁ బుత్తేరం
గా మనుజేడానతి - నిడెఁ - గాన సుమంత్రీ !
ఆ మాటఁ జెప్పి పనుపుము
నేమము పాటించు మని, య-నియెఁ 'గైక' వడిన్. ౨౮

కం॥ ఆమాటలు మది నమ్మి స
రే! మంచిది, తల్లి! యట్టు-లే రాము, నిదే
ప్రేముడిఁ బంపెద నని, గా
రామున బలికెఁ - 'సుమంత్రి'-రామునితోడన్.

చం॥ పిదప 'సుమంత్రి' పల్కు విని -
వేగిరమే తన తండ్రి యొద్దకే
గఁ దలఁచి 'సీత' తోఁ బలికెఁ -
గైకమ, ప్రేముడిఁ బిల్వఁ బంపెఁ బో
యెద నని 'రాముఁ' డాడియొక -
యించుక జంపుతనమ్ము లేక య
య్యెదనున కేగి తండ్రిఁ గని -
యాదల వంచి జోహారు చేసెనన్.

గీ॥ తెప్పిరిల్లి లేచి - తేరి పాఱంజూచి
యొడలు బడలుఁ దొడర - మస్సరనుచు-
సొమ్మసిల్లి మెదడు - దిమ్మెక్కి పలుకు పో
కడయుఁ జూపు లేక - కదల కున్న.

కం॥ 'కైకమ్మ' యడుగుఁ దమ్ములు
సేకొని బత్తి మది మ్రొక్కి - చేరువ నిలువన్
పైకొని 'రాముని' కిట్లను
ఖాకున గ్రుమ్మినటు లామె - పరుసంపు నుడుల్. 3

మ॥ పదునాల్గేడులు 'రామ!'
నిన్నడవికిన్ - బంపించి నీకిప్పుడీ
యఁ దలంపుం గొను నేల్బడిన్
'భరతుఁ డో-య్యంజేయు మీతండ్రి బె
ట్టిదపుం గట్టడఁ జేసి చెప్పె నిది
తం - డ్రీ! బత్తిమై కొల్చి చే
సెదా! త్రోసాడెదా! వంగడంపు
గుటివా-సిన్ నిల్పెదో! దుల్పెదో! ౩౩

క౦॥ అని కచ్చితముగఁ జెప్పిన
విని 'రాముఁడు' తలను వంచి - పినతల్లి కెదన్
హాణిగ లిడి తప్పనని రి
వ్వనఁ జేనె 'నాగేటిచాలు - పుట్టువు' కడకున్. ౩౪

క౦॥ నాగటి చాల్పుట్టువునకు
నాగడపుం గత జేరిగిన - దంతఁ దెలిపి తా
వేగిరమునఁ దల్లుల కడ
కేగిన వారిది యెఱింగి-యిరువు రెరియఁగన్. ౩౫

గీ॥ 'రాము' వెంబడి 'సీత'-గా-రవము మీర
'లక్ష్మణుఁడుఁ' దోడరాఁబడి - లముగఁ దల్లు
లిరువురం జేరి మ్రొక్కి- రెం-తేని బత్తి
జెరుగు కత విన్నవింప న-చ్చెరువు నెంది. ౩౬

ఉ॥ చుమ్మలుసుట్టి, బీడువడి – చొక్కి,
వనారిలి గోడుఁజెంది పే
రుమ్మలికమ్ము ప్రమ్మవగ – నూర్చి
కనారిలి యోర్చి నేమమున్
నెమ్మదిఁ గ్రమ్మ నెట్టెటులా!
నీకును నీకును నీకు సేమమున్
బ్రమ్మ నటంచు నిండు మదిఁ
బల్మరు దీవెనఁ బ్రాలుపోసినన్.

గీ॥ తమ్మిదొర వంగడమ్ము స – త్తెమ్ము మీర
కునికిఁ దమతేని యానతి – నొప్పటికను
సేయమిని గుంది యేమియుఁ – జేయలేక
యిద్దఱొప్పి రడవికి వా – రేగుటకును.

గీ॥ నారచీరలుఁ గట్టి కానలకు మెట్టు
వారిఁగని యూరివారు వెం – బడిలిరపుడ
కుమిలి పొర్లాడు నవ్వారి – గోడుఁ జూడఁ
దల్లిపజె చుట్టఱికము సం–తరిలె నరరె!

గీ॥ 'రాముఁ' డడవికిఁ బోయి మా–రాము పడుటఁ
దెలిసి 'దశరథుఁ' డెనలేని – కలఁత నలఁగి
గోడుఁగుడుచుటతో నెడ – బీడువడియె,
నెమ్మదికిఁ దోడు నెమ్మోయి – వమ్ము సెందె.

కం॥ జడలుంచి నారచీరలుఁ
దొడి బసుమ మలంది యడవిఁ – దొట్రిలి నడువన్
నడిదారి 'గంగ' యెదురే
ర్పడ దాటించెను 'గుహుండు' – రహిఁ బడవపయిన్.

కం॥ 'భారద్వాజు'ని – పాకన్
జేరంజేని రంత మివులఁ – జెచ్చెరఁ బలుసిం
గారంపుఁ 'జిత్రకూటము'
నారసి సంబరము సెంది – రట – దశరథుఁడున్. ౪౨

గీ॥ అవలఁ 'గౌసల్యఁ బిలిపించి' – యజ్ఞదత్తు
నేనుఁగని చేంపఁ దలిదండ్రు – లిచ్చినట్టి
'తిట్టుఁ' దలకొని నీనాఁటి – కిట్టులయితి
నక్క-టా! చావుఁదప్ప దే – మందుననుచు. ౪౩

ఆ।వె॥ వనరి వనరి మివుల – వాపోయి వాపోయి
కుంది కుంది డిందు – నంది డెంద
మెరియ సురియపోటు – నెయిది నటుల్ దుది
'దశరథుని' కుసురులుఁ – దటపటించె. ౪౪

కం॥ కానక కానక కనుసం
తే నడవుల పాలగుటకు – నెంతేవగపుం
బూనుచు హా! రామా! యని
పానమ్ములు విడిచె ఱేడు – బలు తగులమునన్. ౪౫

గీ॥ 'భరత - శత్రుఘ్ను' లకును వే - గరులఁ బంప
నెఱిఁగి తమగుండె చెఱువులై - యెరియ నేడ్చి
చేయునది లేక తమయూరుఁ - జేరుకొనిరి
తాతగారూరు 'కేకయ' - తరలి వచ్చి.

కం॥ 'భరతుఁడు' వచ్చిన పిమ్మట
జరిగిన కతలెల్ల నెఱిఁగి - చేయ్యనఁ దల్లిన్
దరిసించి గుండె చెదరిన
పరుసమ్ముల నెదిరి ఱిచ్చె - వడ మాటాడెన్.

కం॥ నాపుట్టువుఁ గొను దోసం
బీపగిదిన్ గట్టికుడిపె - నేమని నిన్నుణ్
ఆపాడఁగలను కలుఁచేవు
మోపికలీ పానులంది-పొంది మ్రెలంగన్.

కం॥ చెడువంగడపున్ మొలకఁగఁ
బొడమిన నీకెటుల మంచి - బుద్ధి పొసంగుణ్
విడుచుట మేల్ తల్లి వినై
యడరుట నిన్నేమి చేయ - నగు రాకాసీ!

కం॥ దేవరఁ బోలిన 'రాముని'
నీవెటు లడవులకుఁ బంప - నెంచితొ? నీనా
ల్కా-వితె మెటులాడెనో? త
ల్లీ! వినఁజాలన్ దోసంగు - లెసఁగవె! నీకుణ్.

కం॥ నీ కడుపున బుట్టుటచే
నాకీ వెతఁగాక! కల్గు – నా మేటి యసం
బోకలుచే! మగనిఁ జంపిన
కైకమ్మా! నిన్నుఁదల్లి – గా నెటులెంతున్. ౫౧

కం॥ అని తండ్రి సబము 'సరయువు'
కను గొని చేని యగ్గిఁబేర్చి – కొదువ పనుల్ దీ
ర్చిన మీఁద నన్నదమ్ములు
వనరి మిగుల నింటిపట్టు – పాడజెయున్నన్. ౫౨

గీ॥ కొలముసామి 'వసిష్ఠునిఁ – బిలువనంపి
'రాము నెట్లైనఁ దోడ్కొని – రాఁ దలంచి
తమ్ముతోడను నలబల – గమ్ముతోడఁ
'జిత్రకూటమ్ము' మల దరిఁ – జేర నరుగ. ౫౩

కం॥ అలబలముఁ జూచి 'గుహు' డీ
చేల మేలొకో? 'రాము' పైనఁ – జేనదని – నాదా
బలిమిఁ గనుమంచు మార్కొనఁ
దెలివిడి భరతుండు నిజముఁ – దెలిపిన దోడ్తో ౫౪

కం॥ ఆరామునిపై బత్తిని
దారిని జూపించి 'గుఁహుడు' దనదారిఁ జనెన్
'భారద్వాజుఁడు' రాణువ
తీరుంగని యొడలు మండి – తిరుగం బడియెన్. ౫౫

కం॥ భరతా! యేమిది? యడవులం
బఱచినదే గాక! 'రాము' పయి దండెత్తన్
బరిగొంటివి సిగ్గింతయు
వఱలదె? 'కైక' కొడుకగుట-వలనం గలిగెనో.

గీ॥ మగనిం జంపించు మగువ కుం-దగిన కొమరుం
డీవ యని ములుకు-పలుకుల - నెదురుదిరుగ
నపుడ 'భరతుండుం' గేల్దోయి - యప్పళించి
యాదలను వంచి తుదకిట్టు - లనియె రుసికి.

గీ॥ 'రాము' నిన్ వేడికొని పోయి - రాచెఱికము
నంచి యెప్పటి యట్లప్ప - గించు కొఱకుం
దోడుకొని పోం దలంచితంచాడి నంతం
దబిసి తలమునకలయిన సం-తసము బలిసి.

ఉ॥ దీవనలిచ్చి, పొమ్మనె, న-
దేపనిగాం బయనించి దెందమం
దావిలపాటు దారిబడి - యన్నం
గనుంగొను నాస పేర్మి నెం
తే వెరవారయున్ 'భరతుం'-
డిట్లరుదేరంగ జూచి 'లక్ష్మణుం'
డావపు గ్రచ్చకాయలటు -
లట్టె పెకిల్మని చిట్లు నల్లెదన్. ౨

శా॥ అన్నా! చూచితె! దండుతో 'భరతుం
డో - య్యన్ వచ్చె విస్వోది యం
దు న్నిండారెను వార్వ్రపుం దడము
కా - ల్దుమ్మెల్ల నింకిట్టులూఁ
కొన్నఁ మేల! యెదిర్చి క్రొమ్మగటిమిన్ -
గూలార్చి గెల్పొందుమా
యన్నన్, 'రాము'డు, నవ్వి 'లక్ష్మణు'ని
డా - యంజేరి తానిట్లనున్. ౬౦

కం॥ చెట్టెక్కి చూడనేలా?
కట్టలుకన్, 'భరతుఁడ'న జే_గా బత్రిమదిఁ
గట్టుపకారయి నిలుచును.
కట్టా! నీకంటె నతఁడె! - గలువ యనఁ దగున్. ౬౧

కం॥ అనవిని 'లక్ష్మణు' డూరక
వెనుకంజన్ నిలిచెఁ గనుల వెంట జేడిఁ గొనన్
జేను నీరు దొనలఁ బాఱెడి
యనువున భరతుండు, దరిసి హా! యని యేడ్చెన్. ౬౨

గీ॥ ఏమిరా! తమ్ముఁడా! యిటు లేడ్వ నేమి
కతమొ! తెలియదు మదికి విం-గడముఁ దొడరె!
నంచు 'రాముండు' బలికిన - నపుడ, 'భరతుఁ'
డయ్య మనలను విడి తోంటి - జియ్యఁ జేరె! ౬౩

కం॥ అనుటయు తడవుగ వారల
కనుదమ్ముల వెంటఁ దెలియ - కయె, కాలువలై
మునుకొని వఱదలు వాఱెను
గొనకొని వారెచటనుంటఁ - గూడ మఱచుటన్. ౬౪

చం॥ కడుపున జేయిపెట్టి పడి - గాఁ
గలబెట్టిన యట్టు లబ్బపో
యెడి పలుకుల్ వినన్ గలఁగి -
యేడ్వఁ దొడంగెను 'రాముఁ' డంటియుం
డెడి సయిదోడు 'సీత' పల -
వించుట లబ్బమె! చెంత పొంత నుం
డెడి జడదార్ల కన్నుల వి - యించె
వనారిలి కావి రేకలల్. ౬౫

కం॥ ఎడనెఱుఁగు కోనకాఁపులె
బడిబడి యితవాడి 'రాము' - బన్నముడుపఁ బా
ల్పడి రంతఁ గొంతవడి కూ
రడిలిరి దేవరను బోలు - 'రాముం' డైనన్. ౬౬

కం॥ జగమున మెయితాల్పులతోఁ
దగులాటం బుంట, వగపుఁ - దగులుకొనెన్ మి
న్నగు 'రాముఁ' డంతవానికి
నిఁగ మొఱకుల 'మాట' పల్క - నేలా? పొసఁగున్. ౬౭

గీ॥ రాణివాసంపు సేమ మూ - రఁగల పజెల
యునికి మఱి మఱి 'యడిగి' య - యోధ్యఁ గుఱిచి
పలుకునెడ 'భరతుఁ' డిట్లని - పలుకఁ దొడఁగె,
బత్తి చిగురొత్తు నెద తమ్మి - యొత్తిగిల్ల, ౬౮

ఉ॥ 'కైక'కు లోఁగి తండ్రివలు - కన్
దరమ మ్మెట్టులాయెఁ గానకుం
బోక పోసంగుటెట్లు? దలఁపుం
బడియొల్బడి వీడి బోడవై
వీఁక మెలంగుటెట్లు లిది -
వింగడమేకద! రాచఠీవిమై
నీకనుసన్న మమ్మరసి -
నీపజెపోలిక మమ్ము సాకవే! ౬౯

కం॥ నీయరయని యీయాణియ
మే; యొల్లన్ నీదు వెంట - నే వచ్చెదమం
చాయిత్తమైతి మనిపలు
చాయల 'భరతుండు' వినిచి - చక్కన్ బలుకన్. ౭౦

ఆ॥ వె॥ ప్రొద్దు వంగడంపుఁ బుట్టులు రాచవా
రింత వెఱ్ఱులంచు - నెఱుఁగనైతి
కసటు సేఁత నసము - 'గంగ'లోఁ గలిపిన
రాచకొల మదెట్లు - రాణకెక్కు. ౭౧

సీ॥ 'ఇక్ష్వాకు' కొలము వా - రేనాడు నాడి - త
ప్పనిమాట, పఱుగు రేర్పఱచు బాట,
తండ్రిమాటలు జవ-దాటని నీవది
విడచుట లూపిరి - విడచుటె యగు,
నత్తవారిలు సొచ్చు - నటు కానఁదిరుగుట
హానుత్తోటను నడ - యాడు జాడ
కనుమూసి తెఱచులో - ననె యానఁ గడచేను
మఱిరాక యూరూరుఁ - దిరుగ నగునె ?

గీ॥ ఏలుఁబడి గద్దెనెక్క - నిం - డోలగమునఁ
బజెల బిడ్డలవోలెఁ గా - పాడు టుఱవు
యింతకంటెను దరమ మొల - దేమికలద
టంచు 'రాముఁడు' 'భరతు'ని - కనియెఁ గూర్మి

ఆ।వె॥ ప్రొద్దులేని పవలు - పోలిక, నెత్తావి
పొసఁగనట్టి మల్లెఁ - బోలె నీవు
లేని యాణెయమ్ము - లెస్స! యుండునె? రెక్క
రాయఁడుండనట్టి - రేయిచాయ

గీ॥ అనిన 'భరతు'నకును 'రాముఁ' - డనియె; నిట్లు
తమ్ముడా! 'దశరథుండగు - తండ్రి - కొడుకు
నైన నేసత్తెమునకింత - యపసరిల్ల
జగము ముగితికి లంకె యే - పగిది జేరుగు.

గీ॥ సత్త్వమున లేని మనుగడ – జగతి కగునె?
సత్త్వమే లేక యెల్లప్డు – జగము బ్రదికి
యుండినను మండినను గాని – యొకటె సుమ్మి
గాన సత్త్వంపు నడవడి – మానలేను. ౭౫

కం॥ మన కాలమున సత్త్వపు వి
త్తన మెప్పటినుండియో, యి – తవుగ మొలిచి ప్రో
దును నయి కాచి పజేకా దని
సనఁ జేసెకా దానిఁ ద్రుంపఁ – జనునే? భరతా! ౭౬

గీ॥ అనిన 'భరతుండు' మాటాడు – నంత 'రాము'ఁ
డిద్ది నా – యానగా గడి – యింపు మింకఁ
దప్పరాదు సుమా! యని – యొప్ప జెప్ప,
'భరతుఁ' డా'రాము'తో మించిపలికెనిట్లు. ౭౭

అ॥వె॥ నీవురాక యిచట – నిలిచినఁ బానమ్ము
లూడ్తు దబ్బ సెజ్జ – నుండి యిపుడ
యనుచుఁ బల్కు తమ్ము – నరసి కౌఁగిటఁ దీసి
కుస్తరించి కూర్మిఁ – గొంత వినిచె. ౭౮

గీ॥ కాలము నడవడి దరమముఁ – గూడ ప్రొద్దు
వంగడముఁ బుట్టి సత్త్వమ్ము – వదల కునికి
పుట్టు వొందిన నే తప్పి – పోవు నెడల
భరత! నేపుట్టి యేమి లాబమ్ము చెపుమఁ ౭౯

కం॥ అని చెప్పి యొడంబఱచిన
విని 'భరతు'ని కోర్కెఁ దీర్ప - వెరవనియు 'వసి -
ష్ఠుని' యాన వినికి 'రాముం'
డనువున, దమ్మునకుఁ బావ - లందిచ్చె వడిన్. ౮

గీ॥ 'శత్రుజయ' మను నేన్గుపై - సవదరించి
పావలను గొనిపోయె సం - బరముఁ బెరయ
'భరతుఁ'డా 'నందిగామమ్ము' - పట్టుఁ జేరెఁ
గొండదారులఁ బట్టి 'రా - ముండు - మెట్టె. ౮౧

గద్దెము॥ కం॥ ఉన్నావో! లేవో! జెగ
మెన్ని తగాదాలఁ బడియె! - నిటఁ నుండఁ గలాఁ
డన్న యెడ, సేఁత - కుమ్మరి
యున్నాఁడని తెలియు టెంత - యో! తెలివి పబూ! ౮౨

రామకత

(మూఁడవపాలు అరణ్యకాండము)

కం॥ నీయునికి లేక జగమే
మాయును నీయునికిఁ గలుగ _ మఱి పొడచూపున్
నీయంత గొప్ప తేజీ
యాయెడ లేదిదియె, సత్తె _ మగునో సామీ! ౧

సీ॥ రక్కసుండు 'విరాధుఁడన్' మొక్కలీఁడు
గదిసె నీలోన 'సీత'ను గుదియఁ బట్టి
చంకలోఁ బెట్టుకొని యాతఁ _ డింక నిట్టు
లాడఁ దొడఁగెను కరవాఁడి _ వేఁడి పలుకు _ ౨

కం॥ జడదాఁరుల వేసముఁ గొని
పడఁతి యొకతె వెంటనంటఁ _ బఱతెంచితివే
జడదార్ల పచ్చి నెత్తురు
గడగడ నే త్రావునట్టి - కట్టడ; రామా. 3

కం॥ అన విని 'రాముం' డట 'ల
క్ష్మణు'తో మాటాడ నపుడె _ చంపెద వీనిన్
మును 'భరతు'పైన నలుక యి
తనిపైఁ జూపింతుఁ జూడఁ _ దగు నా బలిమిన్. ౪

కం॥ అని పలికి యంప పొదిఁ గల
మినుకుటలుంగును బెకల్చి – మిడి లావు మెయిన్
గనుపించి వేయ నెత్తురు
దొనఁబడి పాఱునటు వాఁడు – త్రుంగెన్ బ్రుంగెన్.

కం॥ 'శరభంగు' 'మందకర్ణి'ని
నరసి యగస్త్యుని' బొగడి 'జటాయువు'ఁ గన మూ
వురు న బ్రమంద నాకొనె
పరగున మాతండ్రి కయిన_సఖుఁడను రామా! ౬

కం॥ 'అరుణు'ని కొడుక 'జటాయువు'
పరగును నాపేరు మిత్రుల – బలిమిఁ గలాఁడన్
బెరిమన్ నీకయి మేల్మై
లోరిమన్ గూర్తునన 'రాముఁ' డూకొని వెడలెన్.

కం॥ చేని చేని 'పంచవటిన్' ల –
క్ష్మణ! చూచితె; యిదియ మనకు_మనికి కునికికిన్
జేనుఁగాన నాకుటిలు నోం
దనువుగ జేతఁగూర్పు మనుచు – నానతి యిచ్చెన్. ౮

కం॥ సై దోడాకుటిలున్ నిం
పాదిగఁ గై సేయ నదియు – ప్రాపై వారం
దాదట నుండఁగఁ బండ్లకు
గాదిలి సయిదోడుఁ బంపఁ – గా నొక్క యెడన్. ౯

ఆ॥ వె॥ వెదుకు పొదరు నఱకు – నదనునఁ జంబుకు
మారుఁ డూరు పేరు – మాసిపోవఁ
గాంచిఁ లక్ష్మణుండు – కళవళిపడి యన్న
గారి మ్రోలఁ జెప్పి – కావుమనిన ౧౦

గీ॥ అడవి కాఁపుల వలన న – య్యది యెఱింగి
దోసమును గాదటంచు సం – తోసపడిరి.
యింతలోఁ జుప్పనాతి య – య్యెడకు వచ్చి
తన కొమారుఁడుఁ జెచ్చినాఁ – డని తెలియుట ౧౧

మ॥ కనుగ్రుడ్డుల్ నిడుచంద్ర నిప్పురవలై –
కన్పింపఁ గిన్కన్ దటా
లున బర్వెత్తి నిజెమ్ము సెప్పఁడిఁక
మీ – లో నేరు? మా కుఱ్ఱవా
నిని దున్మాడిన వాఁటన్నఁ దబినుల్ –
నిక్కమ్మ! ఈడొక్కఁడా
తనిఁ ద్రుంచెన్ 'బొదటిల్లు ద్రవచ్చు నెడ
నా – తర్వాత నెక్లేగనో ౧౨

కం॥ అని వెఱపున మిడుకుచుఁ బ
ల్కిన బోడల వీడు పట్టుఁ – గెలఁకుల వెదుకన్
జెనె నటనట.నొకచో, రా
ముని సీతను లక్ష్మణుఁ గనె – ముగురెట్టెదురన్ ౧౩

[16]

సీ॥ తెలిదమ్మి ఱేకు వెన్నెల వన్నె జేతగూర్చి
కళుకుఁ దేర్చిన సోగ _ కనులఁ జూచి
పున్నమ చందురు _ నున్న కందేర్చిన
ముగుద జాబిలిరేక _ మోముఁ జూచి
మెలదీగ బాగు మీ_సలఁ జిందుఁ ద్రాక్ష క్రొ
మ్మొలక నవ్వుల తీరు_వలనుఁ జూచి
బోరతల్పుల నొక్క _ మారు మీరఁగఁ జాలు
ప్రమ్ముఁ దేఱు వెడంద _ ఱొమ్ముఁ జూచి

గీ॥ బలిమి రూపెత్తు నిడుద చే_తులనుఁ జూచి
మిసిమి సురతాణి తాడాలు _ మేనుఁ జూచి
యొడ లెఱుంగక వలవంత _ యొత్తరింప
'రాముఁ' జూచిన మది నమ్మ _ రానిదాయె.

గీ॥ వలపు కొసవెఱ్ఱి మందు సా_పడిన కతన
జగముఁ దోఁపక తనబిడ్డ _ చావు నెఱిఁగి
కూడ 'రాము'నిఁ గనినంతఁ గ్రుంగిపోయె,
సారిది వలపు విఁమ్మ్రాఁకఁ _ జుప్పనాక !

కం॥ 'రాము' దరిఁజేరి నీ_ పగా
నామదిఁ గలదంచుఁ బల్కి _ నన్ 'రాముం'డీ
గామును దిద్దుడు సేయం
గా మెలకువ యనుచు. నాకుఁ_గల దొకయాలున్.

కం॥ ఈ నా చిఱు తమ్ముని కా
లేనియు లేదంచుఁ బలుక_నెగబడి వలపన్
తాణా తెఱచి దివాణము
పోణిమి దొరసాని తీవి_పోలికఁబలికెన్. ౧౭

చం॥ అదివిని 'లక్ష్మణుండు' మొయి_
యంతయు నూడిన జాడ పల్కు_నీ
నుదురున నూదిఁ గ్రుచ్చినటు_
నొవ్వగు ముక్కు_చెవుల్ విదుర్చి పం
పఁ దగు నటంచు నెంచి పిద_
పన్ దఱిగెన్ దన యన్న సన్న కన్
దుదఁ గనఁ జాలి 'లక్ష్మణుఁడు'
తోడనె యాపని చేసి తీరినన్. ౧౮

కం॥ ఖరుఁడున్న కొలువు కూటము
దరిసి మొయిన్ నెత్తురొలుకఁ_దటపట నేలన్
బొరలాడె నేడ్పు కూడుగ
బిఱుసున బలుకాడె గోడు_పెంపరలాడెన్. ౧౯

ఉ॥ ఎవ్వఁడు కన్ను మిన్నెఱుఁగ_కీ
కొఱగామి పసిన్ బొనర్చె వాఁ
డెవ్వఁడు మిత్తి నెత్తి పగి_లించు
తలంపున పంతగించెఁ దా

నెవ్వఁడు మిత్తిగొంగఁ దల - నెక్కిన
'గంగ'ఁ గలంపఁ జూచు వాఁ
డెవ్వఁడు నన్నెఱుంగకిటు -
లేత్తైఱఁ జేసెను మీఁదెఱుంగకే.

చం॥ ఖరుఁ డిటులాడ రక్కసులు -
గండు మగంటిమి మించు జోదులై
పరిఁగొని 'రాము'పైఁ గినిసి -
పల్కుచు నుల్కుచు నీజెగమ్మొ పె
ల్కు-జి మసిచేయు చాయ -
సెలగో! సెలగో! యని గుంపుకట్టి వ
చ్చిరి పెను బూతముల్వలె ని - సీ!
యతఁడెంతని? పోటు మాటలన్.

కం॥ వచ్చిన 'దూషణు'ఁ దోడ్తో
వ్రచ్చి 'ఖరుని' జంపినంత - వడివడిఁజెనిపే
రచ్చువడ 'రాము' బలిమిని
మెచ్చి 'యకంపనుఁడు' పోఁకు - మేటికి వినిచెన్.

ఉ॥ అత్తఱిఁ జుప్పనాక యలుఁ - గంటిన
జింక తెఱంగు నొత్తి ప
ర్వెత్తుచు నన్నకాళ్ళఁ బడి -
యేడ్చుచుఁ గన్నుల నెత్తురొల్కఁ బే

పొత్తిన గిన్కఁ దిట్టుచు స-
యింపఁగ లేని నొగుల్ దగుల్కొనన్
దత్తర మెత్తి యొత్తిగిలి-తాఁ
బడు బన్నములన్ని యెన్నుచున్. ౨౩

కం॥ ముకుసెవులుఁ దెగిన మొగము
న్నకుఁ జూపక చూపి కెవ్వు-నన్ గేకలిడన్
సెకఁదాఁకు మేని తాల్పుటు
కకవిక పాటొందు నన్న-కడఁ జెల్లెలనెన్. ౨౪

చం॥ అడవిని నాకుటెంట నొక-యన్న
యుఁ దమ్ముఁడు వారి వెంబడిం
బడఁతుక యొండుఁ గద్దు నెల-
మాదిరి మోము వలంతి సింగపున్
నడుము వెలంది వెన్నెలను-
నవ్వీన నవ్వుఁ బదాఱు సాలులన్
బడసిన జవ్వనిన్ గనుల-
పండువుగాఁ గనుగొంటి మాయురే! ౨౫

కం॥ జిగమంత కడిగి గాలిం
పఁగ నగపడ దొక కడాని - బరిణఁ గనుఁగొనం
దగు నాకే తగుఁదగు నసఁ
దగులాటవు పొత్తి కోల్గ-దా! నీకయినన్. ౨౬

కం॥ ఆ నెలంత నాకు వదినగ
మైనన్ నా భాగ్యమేమి? - యని పలుకుదు నీ
కేనబ్బు టలసదనియే !
నానమ్మక మింతచూచి-నన్ దెలియ నగున్. ౨

కం॥ అని చెప్పిన చెల్లెలి యే
డ్పును మాన్పి యలంతి పల్కు - పోకడఁ బోపో
మ్మని యిదె ! బరతము పట్టిం
తును జేపో ! మాపా! చూచు-దువు నాబలిమిన్. ౨౮

కం॥ అనిపలికి చెప్పినటు చే
సిన గద! నాబతినఁ దీఱుఁ - జేయమి వాకా
టున కురవగు నని నిడుద తలం
పున మిగులన్ వగలఁ బొగిలి - మొఱకుఁ దనమునన్.

కం॥ మరునాడు 'రావణుఁడు' తన
యగదముపై నెక్కి-నిక్కి - యడవికిఁ జేనిచె
చ్చెర 'సీత'ను బెల్లింపున
బరువడిఁ గొనితేర నెంచి - పయనం బయినన్. ౩౦

కం॥ 'మారీచుఁ'-జేరి తనకుం
గూరిన సెగ్గింపుల వినఁ - గోరె పలుకుచున్
గేరుచు 'సీత'ను బడయం
గోరిక కలదంచు నతనిఁ - గొండాడు తటిన్. ౩౧

శా॥ ఔరా! రావణ! నీవ పల్కినటు నీ-
దౌ యుక్తివుల్ రక్కసుల్
మూతా మొందిరి 'రాము' చే
నతఁడనన్-మంపిల్లె నీబుద్ధి యీఁ
హా! 'రాముం' డన నీసరుండె!
మెయితా-ల్పంచుక మదిన్ నమ్మి నీ
పీ శ్రేద్రిమ్మరి చేఁతలన్ జెనకె దో? -
యీ కర్జముల్ మానుమీ. 37

కం॥ అని పెక్కు తెఱంగుల బు
ద్దిని గఱపిన బదులు వలుకఁ - దెగ తెంపునఁ ద
చ్చనలాడుట కంటెను 'రా
ము'ని ప్రోలను జేచ్చుటెంతో! పున్నమటంచున్.

మత్తకోకిల॥ వాడిపలుకుల నొవ్వనాడిన -
వాఁడు రావణుఁ గూర్చి యి
వ్వాడు మోఱకుఁ డడ్డుచెప్పిన -
బన్నముల్ గలిగించు నా
పాడుచావున కంటె 'రాము'
ని - పజ్జఁ జేచ్చుట మేలటం
చాడికల్ గానిఁ రావణుం గాని -
యాడెఁ దీయని పల్కులన్. 38

ఆ॥వె॥ నీవ చెప్పినట్లు నేఁగూర్తు నీయానఁ
దప్పనంచు నెడఁద – నొప్పగించి
నంతఁ బసిఁడి లేడి – వయి 'సీత' చెంగటఁ
బరువుఁ బెట్టుమనుచుఁ బట్టుఁబట్టె. 31

కం॥ ఇది నెఱవేర్చినచో ! నె
య్యది మార్గలుకకయె, సీమ – యం దొకసగముల్
దుదిఁ బంచియిత్తుఁ దప్పను
మదినమ్ముము నిక్క–మనుచు – మఱి మఱిఁ బలుకన్.

కం॥ బ్రతికితిని దేవరా ! యని
యతని వలం దవుల కీవ – లావలఁ బడితిన్
వెత రానున్నది కాని –
మ్మతుకు బ్రతుకు కంటె మేల్మి–యగుఁ జావైనన్. 32

కం॥ మేలుఁగదా ! యని రక్కస
యేలిక చే సెలవు నంది – యేతెంచెను దా
నోలి మెయి తాల్పుఁ బ్రాపే
చాలు ననుతలంపు – గుంపు – సంపతిలంగన్. 33

సీ॥ మేలిమి మెట్ట విల్మెఱిచే నున్నట్టి
జింకకు దీనికి – లంకె యేమొ ?
చేందురులోని ప – సందగు నిత్త్రికి
దీనికిఁ జెలికార – మౌనొ ! యేమొ ?

మించు మించిన సంచు - నొంచిన యిద్దాని
మేని మెఱుంగు ని - ల్పానెనేమొ ?
అడవి మెకాల ను - న్నట్టి క్రొన్నడతీరు
సొరు లీలేడికిఁ - గూరెనేమొ ?

సీ॥. వేల్పు పడఁతులు వింతకై - విడచి సంత
సమున గన్గొని ముటియు మె - కమొ ? మతేమొ ?
యనఁగ, నందమ్ము చెందమ్ము పుణికి పుచ్చు
కొన్నటుల్ లేటి వెలిఁగెఁ గ్రొం-గ్రొత్త మిసిమి. ౩౯

గీ॥ చెవులు. తిక్కించి కన్నులుఁ జేరఁజేసి
బెళుకు చూపులఁ జూచుచు - వెలికి నుటికి
కుప్పిగంతులు వైచుచుఁ గొమ్ములెత్తి
పర్వి గిట్టలదుమ్ము ను - ప్పరము మెఱయ. ౪౦

మ॥ వలకేలెత్తి కుఱంగటన్ బువుల
రా - ల్పన్ బూనికన్ జీలు కొ
మ్మల నాడించుచు నిట్ట నిల్వన
గనెన్ - మ్రాన్పాటుఁ బాటిల్ల ని
మ్ముల నెందుంగనఁ బోని క్రొందళుకు సొం-
పుల్ నింపు జింకన్ జిలుం
గులు వెల్గొంది న యంద చెందములు మై-
కోలాయెనా 'సీత'కున్. ౪౧

కం॥ ఎటులైన దానితో న
చ్చోట ముచ్చట నాడుకొనఁగ - సంబరపడి ప
ల్కుట కిచ్చగించె 'రాము'ని
కట నాగెలుచాలు పేరి - యతివ తనంతన్. ౪౨

కం॥ కానితటిఁ గట్టడులె, యె
వ్వానిక్ లోఁగొని కలంప - వచ్చును - మయితా
ల్పనియు మదివచ్చిన యటు
బోనిచ్చున్ గోరికల నె - పుడు బన్నపడక్. ౪౩

కం॥ చెడుతటి వచ్చునెడన్ గో
రెడు కోర్కులుఁ గూడ దాని - రెట్టింపుగఁ బా
ల్పడుఁ గాన 'సీత' జింకకుఁ
బడు పాటులుఁ గట్టడలయి - పలు వెతలవిడున్. ౪౪

కం॥ తనమగనిఁ జేరి నిగనిగ
మని నోటి నురుంగు వెన్నె - లటు వెడలిన లే
డిని జూపి దానిఁ గొని తె
చ్చిన 'సీత' యెడందఁ గడవ - నేమం బనియున్. ౪౫

కం॥ చిక్కక దక్కిన నొక్కెడఁ
జిక్కుల నెక్కువఁగఁ గూర్పఁ - జెండి యయిన దోల్
దక్కిన చాల్ గని వింతగ
నిక్కుచుఁ దనివారఁ జూచి - నెమ్మది నుంమన్. ౪౬

చం॥ అనవిని యాలిమాట నిజే -
మారయఁ జాలక 'రాము' డొయ్యనొ
యున్న బరువెత్తి జింక నెటు -
లైనను బట్టుకొనంగ నెంచి ఱి
వ్వున జెనుదాని వెంటఁ బలు -
పోకలఁ బోయి యెటేనిఁ జిక్క ద
క్క నటులఁ దోఁచి వేచి నటు -
కేరడముల్ పచరించి మించినన్. ౪౭

కం॥ అది నులికొమ్మల మొకముగ
నెదురం గనిపించుఁ గాని - యెంచ నసరయే!
యది వంచేనమని 'లక్ష్మణుఁ'
డదిరా! పల్కాడ 'రాముఁ' - డది వినఁడేమో? ౪౮

చం॥ అటునిటు దారితారి యెటో?
యడ్డము దిడ్డము వచ్చి సొచ్చి య
ప్పటముగఁ బిక్కి దక్కి నటు -
పర్విడి నుర్వును గ్రక్కి సొక్కి వే
సటఁ గలిగించి యాసలు వె -
సం బురికొల్పుచు డగ్గఱించుచున్
డటుకున దూఱి పాఱుచు న -
దాటున ముంగల దిక్కి నిక్కుచున్. ౪౯

ఉ॥ ప్రొద్దొక యింత దానికయి -
    పోరి బడల్పడి డస్సి క్రుస్సి తా
గ్రుద్దినటుల్ విశాకున ద -
    గుల్వడి కిన్క - రొకింత పున్కలో
నద్దినమాడ్కిఁ గోల దరి -
    యన్ గుఱిపో నరివోసి యేసినన్
గద్దఱి మాయలేడి గిర - కాల్గొని
    పొర్లుచుఁ జావు గొంతుతో. ౨౮౦

కం॥ హా! లక్ష్మణ! యని చేచ్చిన
నాలో, 'మారీచుఁ' జూచి - యబ్బురపడి ము
న్నే 'లక్ష్మణు' డిది పల్కిన
నాలింపఁగ నైతి రాఁగ - లట్టి దోసంగుల్. ౨౮౧

కం॥ మైతాల్పులకును 'గట్టడ'
పాతర లాడించు నెట్టి పట్టుల గానక్
లోఁ తెలుఁగ నైతి నచ్చోట
'సీత' యు - 'లక్ష్మణుఁ' డదెట్టి-చిక్కులఁ బడిరో. ౨౮౨

కం॥ అని తనలో దా సందియ
మును బెనఁగొని 'రాము' డెడఁదఁ-బొడమిన తలఁపుల్
మునుముకొని వేపఁ దొడ్తో
వెనుదిరిగెన్ వచ్చిన పని - విత యయి - యంతన్. ౨౮౩

మ॥ మరదీ! లక్ష్మణ! లక్ష్మణా!
యనుచు నే - మం బొప్పఁబిల్పొండు ద
గ్గర విన్పించెను 'రాము' నేమి సిలుఁ
గుల్ కార్చిచ్చుటుల్ దాఁకెనో?
తోరగాఁ బొమ్మన 'లక్ష్మణుం'
డనియొ, నేం - దుం గాని మాయన్నకున్
నెఱసుల్ దాఁకవు సోఁకవే మయిసఁగా -
నీ! యంచు మాఱొడ్డినన్. ౫౫

కం॥ మాయన్న కెవ్వరొక కీ
డేయెడఁ జేయంగ లేర - దేల? వెఱవన
మ్మా! యన దాసఁ గెసఁగనిచో?
మాయురె! నిన్నట్లు పిలుచు - మాటఁ దలఁపుమా!

మ॥ అను 'సీతన్' గని 'లక్ష్మణుండు'
వినుము - మ్మా! 'రాము' నిన్ బోర గె
ల్వను ముక్కంటియు బమ్మ వెన్నుఁ
డును బో - లన్ జాల రిచ్చోట మా
యను బన్నంగల రక్కసుల్
గలరు వా - రాతీరులన్ బూటక
మ్మును జాటం గలవారినమ్మ నెడ నె -
ప్డున్ జిక్కులన్ జిక్కమే! ౫౬

కం॥ అనినంతట 'లక్ష్మణు' గనుఁ
గొని యీవలఁ దిరుగఁ గన్ను - కొలఁకు లెఱుపునై
యనరాని మాటలాడుట
కును మొదలిడె! 'సీత' - చెలులు - కొఱగాములనన్.

కం॥ సవతుల కొడుకులు పగవా
గవుదు రనుచుఁ బెద్దలాడు - నది దబ్బఱయా!
అవునవు! దెలిసెను 'రాముని'
కవలన్ నన్నేలు కోర్కె - లదవద పఱచెన్. ౫౮

ఆ॥వె॥ అగ్గి నుఱికియైన - బగ్గము పాడౌదుఁ
గాని కీడుతలఁపుఁ - గలుగు నిన్ను
ముట్ట నోడుదాన! చెట్టపనుల్ గల
వాని సబముఁ గుక్క - లైనఁ దినవు. ౫౯

కం॥ అని తూలనాడినను 'ల
క్ష్మణుఁ'డమ్మా! చెడుతలంపుఁ - గలదా! యిక్కో
నను సోఁకుమూఁకచేఁ గీ
డెనయు నటంచాడి తింత - యెఱుఁగవె! నన్నున్. ౬౦

గీ॥ అమ్మ! 'సౌమిత్రి' కన్న సీ - వన్నె మించు
నెన్నఁగా లేదు మది నిట్టి - నన్నుఁ బట్టి
బిడ్డఁగాఁ దలపోయక - సొడ్డులాడఁ
దగునె? మగువల కిది సాజ - మగునొ? యేమొ?

కం॥ ఇటులాడి కన్నుఁదమ్ములఁ
బుటపుట వేన్నీళ్ళుఁ దొరఁగఁ బొనుపడి పిలుపె
చ్చట నుండి వచ్చెనో? య
చ్చటకుం బరువెత్తె 'రాము'-నరయుట కొఱకై. ౬౨

కం॥ వెనుదిరిగి చూచుచును దన
మునుపటి చొప్పరసి పరుగు - పొందిక మెయి నే
చిన వదిన పలుకులను గల
పెను చెడుగు మదిం దలంచు - బీతున జెనియెఁ. ౬౩

సీ॥ గిలుకు పానలు మెట్టి - తొలసి పేరులుఁ బట్టి
హర! హరా! యనుచుఁ గొం-డాడు వాఁడు
వెలిబూది మూఁడురే - కలు దిద్ది నుదుట గుం
డ్రని చుక్క-బొట్టు గం - దమ్ము వాఁడుఁ
జేమంతి పూసరుల్ - సెవుల పోగుల వాఁడు
రుదురాకు పెద్ద పే - రెదఁగలాఁడు
సంజె కెంజాయ నో - సరిలు కావిఁ గలాఁడు,
వలకేల్క-మండల - మొలయువాఁడు.

గీ॥ వలపు గిలుబాడు కోరచూ - పులుఁ గలాఁడు
మిండ జంగము వేసాన - మెఱయు వాఁడు
నాకుటిలు ముంగిటికి వచ్చి యట్టులిట్లుఁ
దారుచున్ 'రావణుం'డటఁ - దటపటించె. ౬౪

సీ॥ వెలఁది నెమ్మోముఁ బాయు - వెలిబూది వెలుఁగులు-
తఱపి వెన్నెల దెసల్ - ప్రస్తరింపఁ
గన్నెఱంగించు జే - గా మించు క్రొంజూపు-
కోపులు వలఁకులఁ గుస్తరింపఁ
జీటికిమాటికి - 'సీతఁ' గన్గొను నాస
ముందు వెన్కల కేదఁ - దొందరింప
పీలెటుఁగల్గు ని - వ్వెలఁదిఁ గొంపోవ నం
చరియాడు సందియ - మురవడింప

గీ॥ చిలుక తత్తడి మేటి వ - జీరు ములుకు
వెడఁద నోనాటి కళవళ - మినుమడింప
లెపుడెపుడుఁ గందు నాపని - యొట్లు నెగ్గు,
నేదివెర, వెట్లు, సేతు, నం - చెదఁ గలంప. ౬౫

ఉ॥ అత్తఱి 'సీత' నెమ్మదిన -
హా! యటు 'రాఘవుఁడు' వోయె నింతకు
వ్వొత్తుగ 'లక్ష్మణా!' యనుచుఁ -
బిల్వ నతండును బోయె లేడియో
జిత్తులమారిదై మిఘ్నులఁ జిక్కులఁ
బెట్టుచు నున్నదో? సిలుం
గత్తైనో? యేమొ? రాకునికి
నచ్చోట నేమి దోసంగెసంగెనో? ౬౬

కం॥ అని వగచి కన్నుఁగవఁ జా
ర్చిన నీరు తొణంకి పైట - చెఱఁగున బడ గో
టను మీటుచుఁ దనలో ని
ట్లనుకొనెఁ దనమగనిఁ గూర్చి-యడలి బడిబడిన్. ౬౭

సీ॥ ఇంతలో దొంగ సన్యాసి - యెదుర నిలిచి
మొగము తేట పిసాళింప - నగవు లొలుకు
తిన్నఁదనమున గొంతెత్తి - చిన్ని యెలుగు,
తోడ 'సీతమ్మ' తోడ మా - టాడఁ దొడఁగె ౬౮

కం॥ నమ్మక మెదఁ బదిలింపఁగ -
నమ్మాయలమారి జోగి - హార! హార! హార! నా
ముమ్మారుఁ బలుకు నెడ నెడ
నమ్మగువన్ దరిసి మాట - లాడును-బెక్కుల్. ౬౯

కం॥ ఊరెయ్యది? పేరెయ్యది?
తీరెయ్యది? పుట్టినింటి - తెఱఁగెయ్యది? నీ
సౌరు నిగార్తమున్నను, బయ
కారముఁ జూడఁగొను మగని - కత యెయ్యదియో?

కం॥ అని యడిగిన బైరాగినిఁ
గని, యీతఁడెవండొ? కొన - కాఁపరి యని యె
త్తిని బత్తి నూఱడిల్లుం
డని తన కత యెల్లఁ జెప్పి - యనువేర్పఱుపన్. ౭౦

మ॥ కలికీ! నీకత నేనెఱింగితిని నిం –
కన్ నాకతల్ నీకిదే
తెలియంబల్కెద 'లంక' నేలుపబుడన్ –
దిక్కోదు ౹మొక్కోదు న
ల్వాల(కుల్ తేండ్లకు నైదుబూతముల
కున్ – 'బమ్మన్న' మాతాత పే
ర్వాలయున్ 'విశ్రవసుండు' తండ్రి,
యి(క(బే – రే! 'రావణుండక్' జుమీ!

కం॥ ఈ రేడు జెగమ్ముల న
న్నేరీ? యెదురించు వార – లెందుంగల రె
వ్వారయిన సరియె, మార్కొని
దోరింతుర్ బోర నెంత! – దొడ్డ బలియునిన్.

కం॥ కోరిన బోటుల కూటమి(–
వారక పాటింతు నొకట – వలదని త్రోతున్
నీరూపు వినిన కోరిక
లీరికలెత్తె ని(క నన్ను – నేలుకొన(గదే!

నను(దల(చి యెందతెందఱొ?
కనుగీటన్ గోట(బుచ్చి – కలికీ! నీరూ
పును గాంచి పొందవచ్చితి(
గనుకన్ దరితీపు మాని – కలియవె! నన్నున్.

సీ॥ అనిన మోమోడి వెనుకకు _ నాకటింటఁ
జొరఁబడిన సీతఁ జూచి యా _ మొఱకు టసుర
అంత విడువక ముందున _ కింత జేరిగి
చెలఁగి నీతీరు మాటాడె ! _ 'సీత' తోడ. ౭౬

ఆ। వె॥ కాయ గసురు లేరి _ కడిఁగాఁగ బోసేయు
నలఁతి 'రాముఁ' డేల ! _ యసురమిన్న
నన్నుఁ గొన్న సుకము _ లన్నింట రాణివౌ
దన్నుఁ జూచి 'సీత' - యతని కనియె. ౭౭

ఆ। వె॥ పాఱుటసుర, యిట్లు _ వలికిన నగ్గిపై
గుగ్గిలమ్ము చల్ల _ భగ్గుమన్న
యట్లు మండి మోరి _ యసుర ! నీ నెమ్మేను
పడుఁగాను సంతు _ బీడుపోను ! ౭౮

కం॥ 'రాము'నకు నీకు నేన్గుకు
దోమకు గల తెఱపు మఱపుఁ _ దొడరు నిఁకన్ నీ
వామిక వేమరు నీమెయి _
బూమెలు వలుకాడ నోటఁ బురుగులు పడురా ? ౭౯

సీ॥ మిత్తి నెత్తిన కాలెత్తి _ మొత్తినట్లు
వినపు ముద్దను మ్రింగిన _ వితము - జేముని
దుంత కనుగ్రుడ్లు దురుసున _ బెఱుకుతీరు
నోరి ! 'రావణ !' 'రాము'తోఁ _ బోరు టనిన ! ౮౦

కం॥ అనినంత వింత వేసముఁ
గొని బెబ్బులి జింక నెత్తు - కొని పోయిన చా
యను 'సీత' నెత్తుబరికా
నిని పోలెన్ సొంతదారి - నిం బడి పోవన్. ౮౧

చం॥ ననుఁ జెఱఁ బట్టి 'రావణుఁ' డ -
నందగు రక్కసుఁ డుక్కుమీరి తే
రున గొనిపోవు వాఁడిదె! యొ -
రుల్ గనరిచ్చుట లక్ష్మణా! చెల
మ్మున నినుఁ దిట్టు లాబమిటుఁ బొం
దితి దోసమ - యేమిచేయుదున్
నను విడిపించుకోఁ గలిగి -
నన్ బెను పున్నెముఁ గల్గు వెంటనే- ౮౨

కం॥ ఓ రామ! యొక్క యుక్కవుఁ
డో రామను! దీసికొని యి-టేగెను దిక్కై
లేరెవ్వరు! రారెవ్వరు!
గా రాముని వచ్చి నన్నుఁ గై కొనఁ బోవే! ౮౩

గీ॥ 'రాము' నిల్లాల నే 'దశ - రథు' ని కోడ
లను 'జనకు' కూఁతురను 'సీత' - లంక నేలు
'రావణుఁడు' దొంగలించి కొం - పోవుచున్న
వాఁడుఁ గావరె? పున్నెమ్ము - వాడుకొనరె! ౮౪

కం॥ అని 'లకుముకి' వలె నేడ్చిన
విని రోసము పొసరింపఁ - బెంపఱ మది 'రా -
వణు'తో 'జటాయు' వటుఁబో
రినసరి యెదిర్చి వాని - ఱెక్కలు నఱకెన్. ౮౫

గీ॥ పులుఁగు ఱెక్కలఁ ద్రుంచి గొ - బ్బునను బోయి
హాసుతోఁట నశోకము - నందుఁ గ్రింద
డించి 'సీత'కుఁ గావలి - యుంచె నసర
ముసరెఁ గలకండఁజీమలు - ముసరినట్లు. ౮౬

కం॥ మరునాఁడొక్కెడ వేపిన
తఱి మరుని లకోరి సెకలఁ - దాళనివాఁడై
పరువెత్తె నందచెందము
లిరవందఁగ 'రావణుం'డ - దే పసిమీఁదన్. ౮౭

శా॥ సింగారమ్ము దరంగరించినటుఁ గై -
సేసెన్ బదార్వన్నియా
బంగారమ్మున మాసికమ్ము పొదుగం -
బడ్డట్టి సొమ్ముల్ మెయిం
బొంగారన్ సవరించి యంబెరవళున్ -
మారోస్మయుఁ దేరెక్కి ని
ల్వాం గొల్వన్ సకులున్ బరాబరులు
గెల్వం జాటి పోటొగ్గఁగన్. ౮౮

కం॥ వచ్చుట తడవుగ 'సీత' ను
హెచ్చరికఁ బొనర్చి నన్ని - ఓ! చూడుమ! నా
హెచ్చగు నందము చెందము
మచ్చున కై యొక్కసారి - మాటాడు చెలీ! ౮౯

కం॥ దచ్చి కడ తేలువారిని
ప్రచ్చుదు నాయాన మీరు - వారిని మరుఁడ
ప్పిచ్చును సొగసున కుంకువ,
ముచ్చిరు నాబీరమరసి - బూతము లెల్లన్. ౯౦

కం॥ ఇకఁ 'రాము' నాస పదలుము,
సకి సంద్రము దాటి నెవఁడు - జాలును! మది మా
ర్పొకయింతఁ బూని నాతో
సుకముం జూఱఁగొను మివిగో? సూడిదలనినన్. ౯౧

కం॥ విని 'సీత' మొగమ్ము సగ
మ్మును వంచి చిరాకుఁ బెంచి - ముందొక కేలన్
గొని గడ్డిపఱక నడ్డ
మ్మును నిడి 'రావణు' నితోడఁ - బోరిత మాడెన్. ౯౨

ఉ॥ రావణ! గడ్డి పోచకుఁ ద - రమ్మునుఁ
గాని దొసంగు చేఁతలన్
బ్రోవగు నీవదేడ? జెగ -
ముం దన యాన మెలంగ నేర్పుఁ దీ

ర్పావటిలంగఁ బ్రోవఁ గొనియాడఁగ
నిక్కఁగు 'రాముఁ' డేడ? 'ఛీ'
కావరమింతఁ జేసె నుడి - కారము
మానుము నీదు బీరమున్. ౯౩

చం॥ మగటిమి యున్నఁ గట్టెదుర -
మార్కొని గెల్పు సిడమ్ము నెత్తి మొ
ల్లఁగ వెలుఁగొందఁగాఁదగు బ -
లారె! సకిన్ దెరచాటు దాని నొం
టిగ నడయాడుదాని నిటు -
టెక్కునఁ గోణముదారి వేసమొ
ప్పఁగఁ గొని దొంగలించితివి -
పోకిరి సేఁతల నిద్దిబుద్దియే. ౯౪

కం॥ సీయూలెట్టులో సీక
ట్లే యొరులకు వారి యాంధ్ర - నెంచుట సాజం
బోయసర! యింత యెఱుఁగవు
ఛీ! యొప్పనివారిఁ దెచ్చి - చెడెదవు చెడుగా! ౯౫

కం॥ అనవివి 'రావణుఁ' దీనీ
ళ్ళను దన పప్పా లుడుకవను - లాగున దలపో
సి నెటీ వలపోర్చి గిట్టున
జేను పూనికఁ జెలుల కాన - సరి క్రొత్త నిడెన్. ౯౬

కం॥ తడవుమెయి నోర్చి నీకిదె!
గడువిచ్చెద నొక్క-యేడుఁ గాకుండిన నిన్
గడికండ లేర్చి గ్రద్దల
కిడెద! సుమీ! యనుచు నసర - యేగెన్ గినుక

కం॥ ఇది యిటులుండఁగ 'రాముం'
డెదురయి 'లక్ష్మణుఁడు వచ్చు-టెఱిఁగి మది బదా
బదలయి నిప్పుల కుంపటి
యెదఁ గుదిరిచినట్లు పొగిలి - యిట్టులు వలికెన్. ౮

శా॥ ఏరా! తమ్ముఁడ! యేకతంబొ?
యిటు నీ - వేతెంచుటల్ తోఁపదీ
ఘోరమ్మౌ యడవిన్ సతమ్మసుర లె-
గ్గున్ సెగ్గు నెగ్గింతురే
తీరున్ నీకెఱిఁగించితిం దెలిసి బ్రాఁ-
తిన్ వచ్చితే 'సీత' యే
మారాముళ్ళ బికారి చేపడెనో! యే-
మై - పోయెనో? మాయురే! ౯

కం॥ నాలావు, చేవ, బీరము
నో లక్ష్మణ! నీవెఱింగి - యును. నివ్వెఱతో
వాలాయముఁ బరునెత్తితి
వీలాగున 'సీత' విడచు - టేమన వచ్చున్? ౧౦

కం॥ అనవిని హా! 'లక్ష్మణ' యను
పెనుసడి యొకఁడేగుఁదెంచి - వెఱఁ గూర్చిన నీ
యునికరయ వచ్చితిని హె
చ్చిన మచ్చికపెచ్చు పెరుగ - సెడు గడరునోకో ! ౧౦౧

కం॥ జెరిగిన దంతయుఁ దమ్ముఁడు
వరుసఁ బూసఁ గ్రుచ్చినటుల - వక్కాణింపన్
మఱి మఱి 'రాముఁడు' లక్ష్మణు'
నరసి దోసంగెసఁగెఁ గడచి - నది తలఁపేలా ? ౧౦౨

కం॥ ఇత్తెఱఁగున దమ నెదమొల
కెత్తిన ప్రేముడిని జెట్లు - తీరమ్ములు ను
వ్వొత్తుగ దాటుచుఁ బొడగని
రుత్తది పజేనెలవుఁ జూచి - యుల్లం బడలన్. ౧౦౩

ఉ॥ అంతట నిద్దఱుం గలిసి -
యాదర బాదర నాకుటింట నొ
క్కింత బిరానఁ జొచ్చి యట -
నిట్టటు లారసి 'సీతఁ' గానమిన్
వంత గుబాలునన్ దవిలి -
ప్రయ్యలు వాఱు మదిన్ వితాకునన్
గ్రంతలఁ బుంతలన్ బొదలఁ గానలఁ
గోనల వాగులన్ గడున్. ౧౦౪

కం॥ చెట్టుకుఁ జెట్టుకు గుట్టకు
గుట్టకుఁ బుట్టకును బుట్ట - కున్ వెఱ్ఱులటుల్
నట్టడవిఁ బట్టి మొట్టిరి
కట్టెదుముల తిట్టులై చె - కాపికిఁ దిరుగన్ ౧౦౫

చం॥ వలదని చెప్పినన్ వినక -
వైళమ దాలిచి నారచీరల
గ్గలమగు బత్తి వెంటఁబడి
కానల ద్రిమ్మరి యాకుటిల్లై' కెం
పుల యయినిల్లుగాఁ దలఁచి -
భోగములన్ విడనాడి కాయ గూ
రల బ్రదుకీడ్చి జింక కయి -
ప్రాచిత మిట్లగలించి నోంచెనే! ౧౦౬

కం॥ అని కాలును గాలిన పి
ల్లినిబోలెన్ విరిగి సురిగి - లేమరి యయి మె
ట్టిన యెడ మెట్టక పో
యినపోకన్ బోయె నడవి-పొలమరు లగుచున్. ౧౦౭

చం॥ ఎఱిఁగిన 'సీత' పోఁబడి యొ -
కించుక తెల్పి యితమ్ము సల్పి నా
మొఱవిని కావరే! యెడఁదఁ -
బూనరె! యక్కటికమ్ముఁ బున్నెపుం

దెరువును ద్రొక్కె-రే! యనుచు -
దేవురుగొట్టయి రాముఁడొగ్గి వా
చఱచుచుఁ గోనకాఁపరులఁ -
జెట్టుల జెట్టుల బిట్టు వేఁడుచున్ ౧౦౮

ఆ।వె॥ అలసి సొలసి సొమ్మ-సిలి బెగ్గడిలి నడ
యాడు తఱి 'జటాయు'-వనెడి పులుఁగు
వారి తోడ నిట్లు పలుకాడె నెత్తు వ
జ్జోడఁ దెగిన ఱెక్క-జోడు తోడ ౧౦౯

కం॥ హారామ! యనుచు నేడ్వఁగ
నోరామా! డేగ చిలుక-నొడిసి యెగయు న
ట్లా రావణుఁడరుగు నెడన్-
బోరాడితి ఱెక్కదోయిఁ-బొడవడఁచె నిటుల్. ౧౧౦

కం॥ ఎంత యెదురొడ్డి లాబము
కింతేనియు లేమిఁ దెలుఁగడఁ-దెలుపుటకై
యింత తఱి వేచి కాచితి
సొంతము పని యనుచుఁ దాను-సురులన్ విడిచెన్.

గీ॥ చేయవలసిన పనులెల్లఁ-జేతులారఁ
జేసి పక్కికి మేల్గార్చి-వాసి చేనిరి
'సీత'కై, వారి యటమటఁ జెప్పనేల?
రాముఁడంతటి వాఁడె యా-రటముఁ గుడిచె. ౧౧౨

గీ॥ వింత మెయిఁ దాలుపుఁ 'గబంధు' – నంత దరియు
వారలిర్వురుఁ జేఁజిక్కి – బాదవడిరి
తెప్పిఱిలి వాని చేతులఁ – దెగ నఱికిన
విడుదలందిరి మాయను – విడుచు వడువు. ౯

కం॥ చేతులఁ దెగియుఁ 'గబంధుఁడు'
బ్రాఁతిగ మీరెవ్వరనుచుఁ – బదులడిగిన వా
రీ తీరు తీయములు విని
సీత మగండాఁ కబంధుఁ – జెవి నిట్లనియెన్. ౧౦

కం॥ 'రావణు' నడవడికలు నీ
కేవితమున నైనఁ దెలియు – నెఱిఁగిన వఱకా
లోవయిన మెఱుక పఱుపుము
నా, వాఁడొక కోర్కి గోరి–నన్ వెను వెంటన్. ౧౧

గీ॥ వాని కోరికఁ దీర్పఁ 'గ – బంధు' సబముఁ
గాల్ప మేల్మేలి రూపును – గయికొని కను
పించి 'రావణు' కతలెల్ల – వెల్లడించె
నిట్లు 'సుగ్రీవు' చెల్మిఁ గా – వింపు మనుచు ౧౨

చం॥ ఇడియును గాక 'వాలి' వెడ–లింపఁగఁ
జేరెను 'ఋశ్యమూకమం
దు' దరిని మంతిరుల్ గలరు –
దొడ్డ మగంటిమిఁ గల్గు పోటరిన్

వెదకుచు నుండు నన్నపయి -
వేఁటిమి 'వాలి' నిఁ జంప నిబ్బరం
బెదఁ గలఁగఁ దలంచి యిది -
యే లగనంబని పట్టుఁ దెల్పినన్ - ౧౧౭

కం॥ అంతట 'రాముఁడు' - లక్ష్మణుఁ
డెంతయు నరవిరుల తీగె - లెగఁ బ్రాఁకు పొదల్
జెంతఁ గల యాకుటింటన్
సంతోసం బంతుముట్టు - 'శబరిం' గాంచెన్. ౧౧౮

గీ॥ వేలుపుట్టులు తబముఁ గా - వింప నెట్ట
యెదుర దేవర కనుపింప - నెంత సంత
సమ్మొదవు నంత నెమ్మది - నెమ్మిఁ బ్రమ్మి
ముంగిటను - రాము నడుగుల - మొక్కు లిచ్చె.

గీ॥ అడుగుఁ దమ్ములఁ గడిగి నీ - రాదల నిడు
కొంచుఁ బున్నెపు నీర్దావి - కొన్ని వేల
పుట్టు దోసాలు మాసెనాఁ - బొగడి కోలు
సేసి యయ్యెడ నూడిగ - మాసఁ జేసి ౧౨

గీ॥ ఆరముగ్గిన పండ్లు నే - ర్పార నేరి
కొఱికి చేవిఁ జూచి మేల్దీపిఁ గూరినవియె,
తీసికొని యారగింప నం - దించె 'శబరి'
బత్తియే గాదె! జగమెల్ల - ముత్తిఁ గూర్చు ౧౨౧

కం॥ నాపుట్టువుఁ గడఁ దొలఁగెను
నాపున్నముఁ బండె వీరె - నాదేవరలి
ట్లైపార నేగుఁ దెంచిరి
నా పాలిటి వేల్పులెల్ల - నను మన్నింపన్. ౧.

కం॥ నేనెంత పున్నెపుం బను
లేనియు గావింపకున్న - నీవేల్పులు ని
ట్లే నెవము లేని కూరిమి -
మై ననుఁ జూతురని 'శబరి' మఱి మఱి పొగడెన్.

కం॥ ఎన్నో పుట్టుల ప్రాఁచిత
ము న్నెగ్గుట గాక! పున్నె - ముం గూరుటచే
మన్నికఁ గొని మనుగడ నా
కన్నయ్యల కొఱకుఁ గనులుఁ గాయలుఁ గాచెన్. ౧

గీ॥ 'రాము' నడియాలమును జూచి - 'రాము' నూడి
గమునకై వేచి బిమ్మిటిఁ - గాంచె 'శబరి'
ముజ్జగమ్ములు నొక్కచో - మ్రొగ్గతిలిన
బత్తికిన్ దక్కినవి యెల్ల - బడిసివాటు ౧.

గద్దెము - కం॥ నీవెలుఁగందని పొందని
తావొక్కటి నరయు కొఱకుఁ దరలితిఁ దుది నే
నై వెలుఁగుఁ గలిగి మెలఁగుటఁ
గావర మడఁగారె! గోరికలు జారె! దారా!

రామకథ

(నాల్గవపాలు కిష్కింధాకాండము)

కం॥ తరముల కొలంది తబిసులు
వరుసన్ నిన్నెఱుఁగు కొఱకుఁ – బన్నుగడల్ ప
న్నిరి వెలినున్నఁ గదో! ని
న్నరయుట? దానయ్యె నొరుల–నరయుటెటు? పబూ!

కం॥ గుంపులు గుంపులు తామర
తంపరగాఁ బూచి పండి– తనిసనఁ బొదరిం
డ్లింపున బెంపున సొంపున
అంపిలి చూపఱకుఁ 'బంప' బ్రాఁతిన్ నింపున్. ౨

గీ॥ అడవి లచ్చికి సోబన – మైన తేయి
పడకటిలు విరిసెజ్జ నేర్పఱచు తెఱఁగు
విరులు నెత్తావి గుబుఱు తీ – వెల బరువున
వ్రాలి రాలుట బవి పూలబాట యయ్యె 3

ఉ॥ అంతట 'ఋశ్యమూక' మను నఘ్నలఁ
జేరిన 'రాము' లక్ష్మణున్
వింతగఁ జూచి క్రోఁతు లొక –
వేడబముం బచరించి యేలికన్

మంతిరులం గనుంగొని సు -
మాళము మాలిన డెందమందు బీ
తెంతయు నాటఁ దెల్విడుల -
హెచ్చరికం బొనరించి మించినన్.

కం॥ గాలికి రాలిన రూకుల
పోలిక ప్రెగ్గడలు పాఱి - పోయి రడవికిన్
వాలాయము 'సుగ్రీవుం'
డాలించి నిడూర్చి పల్కె - హనుమంతునితో

కం॥ అనుమంతా ! వారెవ్వరో?
పెను సందియమందెఁ బెద్ద - పెనఁదువ మెయి వం
చేన మొనరింపఁగ వచ్చిరో?
కనుఁగొని రమ్మనుచు నానఁగా నిట్లనియెన్.

కం॥ దొర లన మార్వేసమ్ములఁ
బరిమార్తు రదెంత దొడ్డ - పగతురఁ దబిసుల్
తెఱఁగున నసుఁ జెంపఁగ వ
చ్చిరో! లేదో? తెలిసికొనుమ! - చెచ్చెర జెనుమ

కం॥ విలు నమ్ము లెందు జడదా
రుల కుండుటెఱుఁగ ? వాలి - రోసముతో నీ
బలియుర నంపెనొ ? చంపఁగఁ
బరుగునఁ బన్నెమ్మొర్చి - వడయుమ నిజమ్మున్.

మ॥ అని సుగ్రీవుఁడు నిర్వేజుం బలుక న
య్యా! వైళమే పోయి చె
ప్పిన మాడ్కిన్ దరిఁజేరి వారి యెడఁదన్
విప్పారు తప్పొప్పులన్
గని మీకా వివరమ్ముఁ దెల్పెదను గ్రాఁ-
కన్ బొంది యుందంగ వ
చ్చునె! కొండల్ తలక్రిందులై పడిన రా-
జుల్ వెన్నుఁ జూపింతురే! ౯

మ॥ అని మోమోడక పల్కి మేవడిన డా-
యం జేరి నిల్వెత్తు బ
త్తిని జేమోడ్పు లొనర్చి 'రాము' దరి బం
తిన్ నిల్చి మైత్రావాల్చి యి
ట్లనియెన్ సాములవార లిచ్చటికి రా-
న య్యెన్ గదా! కూరిమిన్
దని సేన్ మాపజ లాణియమ్ము సుఖమం-
దర సందియం బున్నదే! ౧౦

కం॥ మీ రెచ్చేటి నుండి యిటకరు
దేరితిరో? యేమిపనియొ? తిరుగా నెటకున్
జేరఁ దలఁ పున్నదో? యా
తీరుల్ సెలవీయ వలయు - దేవర లనుచున్ ౧౧

కం॥ ఊరును పేరును కొలమగు
తీరున్ను మఱి జేరగుకతలుఁ - దెందేఁపలుగా
సారెకు నెఱిఁగింపం దగు
వారక నాకనిన వినుచుఁ - బ్రన్నదనమునన్. ౧౨

తే॥ అన్న మిన్నకున్న - నయ్యెడ 'లక్ష్మణుఁ
డున్నమాటఁ జెప్పి - యోటువడియె,
'హనుమ' యూరడించి - నంతటఁ దమ బడ్డ
బన్నములను బలికె - వరుసఁ బెట్టి ౧౩

గీ॥ అవల 'హనుమంతు' తో రాముఁ - డనియె మాకు
మీకు వేరమ్ము లేదు చె - ల్మియె కడిందిఁ
గోరు వారము 'సుగ్రీవుఁ' - గోర్కెఁ దీర్ప
వలయు నామారుగాఁ బల్కె - వలె నటన్న ౧౪

గీ॥ నేలఁ జాఁగిలి పడి మోడ్పుఁ గేల లేచి
సెలవుఁ గైకొని యేలికఁ జేరి యున్న
యన్ని వివరమ్ములను జెప్పి - నంత సంత
సించి 'సుగ్రీవుఁ డానతి - నిచ్చె నిట్లు ౧౫

తే॥ అంత మంచి వారలైనచో నవ్వారి
చెలిమి కలిమి మనకు - బలిమి యలము
తోడితేరఁ బంచెఁ - దొందర సుగ్రీవుఁ
'డనుముఁ' గాంచి వేఁడి - కొను మటంచు. ౧౬

చం॥ 'అనుమ'యు 'రామ - లక్ష్మణుల' -
యండకు వేఁ జేనుదెంచి మాపబుం
డును మిముఁ దోడి తేరఁగఁ గ -
డున్గడు ప్రేముడిఁ బంపెఁ గాన రం
డని వెనువెంటఁ దోడుకొని -
యాదరబాదరఁ బోవ తేదున
చ్చిన మది హెచ్చు బత్తిఁ గొలి -
చెన్ జెఱు లెంకలు యూడిగమ్ములుల్

గీ॥ 'ఋశ్యమూకమ్ము' దాటి యెం - కింత దవ్వు
పోయి 'గందంపుమలఁ' జేరి పొలపపు మది
నగ్గినాకిరిగాఁ జెల్మి - ననువు పడెన
టంచు నొండొరు లొకట మా - టాడు కొనిరి.

గీ॥ అంత 'రాము'ని చెంతకు - 'హనుమ' చేరి
యడుగుల మడుగులొత్తుచు - వాణిగల నిడి
మెల్లఁగాఁ జెల్లఁగా నోడ - లెల్లఁ బులక
రింపఁ బెంపున సొంపు గ-డింపఁ బలికె.

కం॥ మాపబుఁ డిక్కట్లకు గుఱి
యై పెక్కులు చిక్కులంది - యగచాట్లకు లో
నై పాలిపోయి లేవడి
కాపురమై పోయె వారి-కత వినుఁ డనినన్.

శా॥ ఆలిన్ గోల్పడి యాణియమ్ము విడి నీ-
యట్లీతఁడుం గూడ గ
గ్లోలుం జెంది చిరాకునంది యడవిన్-
గోల్పాటు లేకిట్లు తం
టాలన్ బ్రుంగె నిఁకేని నిబ్బరము సిం-
దఁగ గుందుమనన్ డిందఁ మేల్
మేలుం బొందఁ గలాఁడటం 'చనుమ' కూ-
ర్మిన్ బల్కు సాగించినన్. ౨౧

గీ॥ తోడ సుగ్రీవుఁడు'ను లేచి - దొలకి నట్టి
'సీత' సొమ్ములు ముడిచిన - చేల చెఱఁగుఁ
దీసికొని 'రాము' చేతి కం - దించి యిట్లు
పలికె గాదిలి నెనరుట్టి - పడిన యట్లు ౨౨

కం॥ మంతిరులతోడ నేనును
మంతనమాడు తఱి 'సీత' - మముఁ జూచి మదిన్
వంత పెనుపొంది నిది చే
మంతి పువ్వుంబోలె విసరె - మా యెట్టెదురన్. ౨౩

కం॥ కొని తెచ్చిన నెచ్చెలి న
చ్చిన కూరిమి సొమ్ము లంతఁ - జేకొని నిముస
మ్మున దవ్వు తలఁపుఁ బోఁ ఱి
వ్వనఁ దాఁ దొల్లింటి మాడ్కి - బొదలాడు తఱిన్.

కం॥ నా వలనఁ దీరుపం దగు
నే వేనియుఁ గోర్కు లున్న - ని పుడడుగుఁడు నాఁ
జేవఁ దలిర్పఁగఁ దీర్చెద
నావుఁడు 'సుగ్రీవుఁ డిట్లు - నన్ మొదలిడియెన్. ౨

చం॥ బలియుఁడు వాలి దెబ్బ కిటు-
వ్రాలితి సోలితి సొక్కితిన్ గడున్
గలఁగితి నాలిఁ గోల్పడుటఁ గాక
విలాయతి పీడనాడితిన్
వెలికిని బాఱఁద్రోల నిదె-
వీఁగుచుఁ దూఁగుచు విక్కుచున్ గటా
వలపటు దాపటన్ జెడితి -
వాలినిఁ జంపిన మేల్మి నందెదన్- ౨౬

ఉ॥ నావిని 'రాముఁ' డిట్టులనె -
నాదగు బీరముఁ జూపిఁ వాలినిన్,
గావర మూచముట్టు తోలఁ -
గన్ బొనరింతును జూడుమన్న 'సు-
గ్రీవుఁడు' సంతసించి మది -
తేకరవిప్పిన యట్టు లిట్లనున్
దేవర! యింతకంటెఁ గల -
దే! పెను పండువుఁ గాదె మన్గడన్. ౨౭

గీ॥ తండ్రిసన నేలుబడి యెల్ల - దక్కెఁ వాలి,
కాతఁ డాణెయమేలఁ మాయావి యనెడు
రక్కసుండుక్కు నిక్కి పో - రం దొడంగె
రేయి తఱినేను 'వాలి'కి - సాయమెంచి ౨౮

గీ॥ వెంట ఁటింగ నొండొండ - గెఁటు బలిమి
లేమి గవిఁ జొచ్చె నసర 'వా-లియుఁ జొరబడె
నొక్క యేడైన రాదై రి - నొకఁడుఁ గూడ
నేమి చేయుటకుం దోఁప - దించు కేని - ౨౯

కం॥ తఱిఁ గడచి తుదకుఁ గ్రొన్నె
త్తురు పాఱెన్ 'వాలి' మడసెఁ - దుది రక్కసి య
ద్దరి దాటఁడంచు బండను
బొరియకు నడ్డమ్ము పెట్టి - పోయితి నంతన్ ౩౦

కం॥ సూనరి! నేఁ గెడసినచో
నా నెలఁతం గూడి సుగము - నను రాచేఱికం
బూనఁగ నెంచితె యని పగఁ
బూనికనే జంప 'వాలి' - పూనుకొనె దొరా! ౩౧

కం॥ ఇది నిజమని 'సుగ్రీవుం'
డెదపైఁ జే వైచి పలుక - నెట్టులు 'వాలిన్'
సదమదము సేసి నినుఁ బ్రో
చెద నని తా వక్కాణించె - సీత మగఁ డటన్. ౩౨

గీ॥ అంత 'సుగ్రీవుఁ' డిట్లనె - నన్న 'వాలి'
'దుందుభి' సబమ్ము డాకాలి - తోఁడ దవ్వుఁ
జిమ్మెఁ దామట్లు సేసిన - నమ్ముశ్రదవినఁ
బూని 'రాముఁడు' నెగఁజిమ్మె - బొటనవ్రేల ౩

కం॥ అప్పు డది పచ్చిది బరువగు
నిపు డెండుట కతన నెంత - యేఁ జుల్కన నే
రుపు తోఁడ నేడు తాఁడుల
నిపుడే తెగనోక లకోరి - నేయఁగ వలయున్. ౩౪

గీ॥ అటు లయిన 'వాలి' నొంచు ను - దుటు బలిమియుఁ
గల దటంచెద నమ్మ వీ - ల్గల దటన్న -
చెచ్చెరన్ 'రాముఁ' డందఱ - చ్చెరువు నొంద
'ఖెళ్ళు' మని తాళ్ళ నేడింటి - త్రుళ్ళడంచె ౩౫

కం॥ పిడుగులు పడు వడువున న
య్యెడ నేలంగూలు తాళ్ళ - నేడిటి 'సుగ్రీ'
వుఁడు సూచి యెడఁద నబ్బుర
పడి 'రాముని' బలిమికలిమి - వడిఁ గొండాడెన్. ౩౬

కం॥ నిన్నని నెదిరించెడి వాఁ
డున్నాఁడా! ముజ్జగముల - నొక్కఁడయిన, మా
యన్న యన నొక్క తెక్క!
అన్నా! నీ సాయమెంత - కయినం దగదే! ౩౭

కం॥ అనుటయుఁ దోడనె 'సుగ్రీ
వుని' గనుఁగొని 'రాముఁ' డనియెఁ-బొమ్మా! నీయ
న్నను బోరి కీడ్వఁ గిష్కిం -
ధను వాకిట నిలిచి పిలిచి - నన్ వచ్చునన్. ౩౭

కం॥ వాకొనినన్ సుగ్రీవుం
డూకొని 'కిష్కింధఁ' జేరి యురవడి రవళిన్
జేకొని 'వాలిం' బిలిచిన
బాకున గ్రుమ్మినటు 'వాలి' - బలుతలఁపులతో ౩౮

చం॥ ఇదివఱకేని లేని దగు -
నీరస మిడ్డెటు వచ్చె నప్పుడే
ల్లి దమున బాఱుపోతయిన -
లెంక యిటే యెదిరించి నిల్వ బ
ల్లిదుఁ డెవఁ డొక్కఁ డీతనికి -
లెస్సగ సాయము సేయనోపు బె
ట్టిదముగఁ దాఁకి నొంచెదఁ గ -
డింది మగంటిమిఁ జూపి త్రుంచెదన్. ౪౦

కం॥ కట్టాయితమయి తిరముగఁ
గట్టుపకాసయి వలంతి - గరువము కనులన్
మిట్టిపడి బుజము లిరుదెసఁ
దట్టుచుఁ బరువెత్తి యొత్తెఁ దమ్ముని సత్తిన్. ౪౧

ఉ॥ అంతట నిర్వ్యో రొక్క మ్రోగి -
నందెల బిందెలు వీఁగమ్రోఁగి పో
టంతయు వారునై బిరుదు
లందిన జోదుల తీరు పోరులో
నెంతయు నొండొరుల్ వెనుక -
కిగ్గక తగ్గక మగ్గకగ్గియై
పంతముఁబట్టి కొట్టుకొను -
పట్టున నెట్టన 'వాలి' హెచ్చినన్. ౬

కం॥ విడువక మడమను ద్రిప్పక
కడువడి దీకోలుకోలఁదిఁ గావరమురపై
బడిబడి నొకళ్లొకళ్ళి
బ్బడి ముబ్బడి పగ్గెఁబూని-బవరము సేయన్. ౬

కం॥ గడియ లొకకొన్ని కడచుఁడు
గడుసరి య'వ్వాలి' బలిమిఁ గడుకొన-'సుగ్రీ
వుఁడు' బడలి యడలి నట 'రా
ముఁడుఁ' జూచుచు నుండె విల్లు-మోపెట్టి కటా!

కం॥ అప్పుడు 'సుగ్రీవుఁడు' చా
వొప్పమిఁ దప్పించుకొనియె - నూపిరిఁ గలచో
నుప్పమ్మి బ్రదుక నగునని
ఒప్పుచు నా 'రాముఁ' జూచి-రోఁజుచుఁ బలికెన్.

గీ॥ ఆడి తప్పని కొలమునుం బాడుచేసి
చెప్పి తప్పించి తిరుగుట - లొప్పగు నొకొ ?
'వాలి'చేఁ జెచ్చి యుండు నీ పలుకు నమ్మి
నెట్లొ? తప్పించుకొని బ్రదు - కీడ్చినాఁడ ! ౪౬

కం॥ అని యేడ్చిన 'సుగ్రీవునిఁ'
గని బిక్క మొగమ్ముతోడఁ - గా దటు నాచే
పనుపడి విడు నమ్మారక
చేనునే? యుసు రడఁచు నంచు - సందియ పడితిన్.౪౭

గీ॥ ఇద్ద ఱొకపోల్కి నుంట - గుర్తింప లేక
విడిచితిని గాక ! 'సుగ్రీవుఁ - డిత మెఱుంగ
నొక్క యడియాల మిడుమని - వక్కణించు
'రాము' నానకు 'లక్ష్మణుఁ - డామతించి. ౪౮

గీ॥ పొగడ పువ్వుదండ మెడనిండ సాగియు చుండ
గుఱుతు పట్టఁగ వీలు నే - ర్పఱచి యవల
ఆణి పోటునకుం బొమ్మ - టంచు 'లక్ష్మ-
ణుండు' బలుకాడ 'సుగ్రీవుఁ - డండ నుండి. ౪౯

కం॥ ఈసారి యైన 'వాలిని'
గాసిపడఁగ జెంపి నన్నుఁ గాపాడు మటం
చా సాసల 'రాము' నితో
బాసాడెఁ జేతఁ జేయి - వైచిన యట్టుల్. ౫౦

కం॥ తప్పక నీ పగతుని నా
చెప్పిన చొప్పునను జెంపి - చేపట్టుదు నం
చప్పసము బతినఁ బూనెనొ
కప్పుడు 'రాముఁ డటు విడువ'-నడలవె ! జగముల్

గీ॥ మఱల రెండవ సారి నే - మమ్ముఁ గూరి
'వాలి'తో దుర మొనరింప - వచ్చినట్లు
'తార' విని యిది యేమి క్రొ - త్తదగు వింత
యిప్పుడోటమిఁ బొందు వాఁడెట్లు? వచ్చు! గీ

ఉ॥ కాన నెవండొ కండితని -
కర్జముఁ దీర్పఁగ మేల్మిఁ గూర్పగన్
బూనిక సాయమా ననుచుఁ -
బొంపిరివోని కడింది డెందమం
దూనిన కూర్మిఁ జేరిమిని నోరిమిఁ
బల్కెను దొల్త 'వాలి' యే
మైనను బోదిలోఁ జొరక -
యంతట నింతట నుండ లగ్గగున్. గీ

కం॥ అని యొత్తి తార చెప్పిన
వినక యతెండెంత విన్న - విడిచిన దోసం
బున మఱల ననికి దొరకొనెఁ
గనుక నిదే దుంపఁ బ్రెంపి-కాని సయింపన్. గీ

కం॥ నేనెంత పెద్దవాఁడనొ
దానిని గుర్తింప కిట్లు - దద్దమ్మయి నా
పై నెదురొడ్డెదె! 'సుగ్రీ -
వా: నీవంతమ్ముడంతుఁ - బలువా! తులువా! ౫౫

కం॥ తన్నిన తావునఁ దన్నక
నిన్నగదా! విడిచినాఁడ - నీకింతటిలోఁ
గన్నులు తలపై కెక్కెనె!
దున్నా! నీమేని నూగు - దులిపెద నిపుడే! ౫౬

కం॥ ఇట, నిలువక రమ్మని య
చ్చోట ముచ్చోట లాడు 'తార' చేనవలదని మి
క్కుటముగ నడ్డిన వినకయె,
తటుకునఁ బయనించె 'వాలి' - దండడిసేయన్. ౫౭

కం॥ ఎట్టెదుర నెదిరి పదటున
గట్టలుకఁ బోరఁగోరు - గడుసరి 'వాలిన్'
గిట్టి తలపోసెఁ దమ్ముఁడు
గట్టిగ నాచేత గిట్టుఁ - గలఁడో? లేడో? ౫౮

ఉ॥ వచ్చిన 'వాలి' మ్రోల నిలు -
వన్ గెలువన్ గలవాఁడనే యటం
చోచ్చెము పొచ్చెమా మదిని -
నోరిమిఁదూలి యెటానో? రాముఁడీ

ద్రుచ్చును జంపునో ? విడిచి -
పుచ్చునొ ? యట్లయినంత మిత్రిచేఁ
జెచ్చుట నిక్క మిక్కతలు -
సాగక దేవర ప్రోచుఁ గావుతన్

మ॥ అని 'సుగ్రీవుఁడు' సందియంపడి సరే -
యట్లైన నిట్లైన ని
య్యానిఁ బోరాడుము నీసరుండె; కలఁడో -
య్యన్ 'రాముఁ'డే దిక్కటం
చని చేతన్ దొడలప్పళించి బుజేముల్ -
వాళిన్ వడిందట్టి వా
లిని జేసేత సిగమ్ము పట్టి తిగిచెన్ -
లేకిన్ బలెన్ గొట్టుచున్

కం॥ ఇటు పెక్కు తెఱంగుల ముం
గిటి వేలుపుగిడ్డి 'రాము' - నిం దలఁచుచు నె
ప్పటి కైన 'వాలి' మడి యిం
చుటఁ దప్పదటంచు గోటినూలలఁ గ్రుమ్మెన్.

చం॥ ముడివడు కన్బొమల్ కినుకఁ -
బుణ్కిన కన్గవ చింత నిప్పుకల్
మిడుగురు లుప్పతిల్ల నికి -
లించిన సంచునఁ బండ్లు గీటుచున్

విడివడు కోల వోలె బువి -
పెల్లగిలన్ బరువెత్తి యొక్కమా
రొడుపున సందిటం బొదివి -
యొత్తి దిగంబడ వైచి మొత్తుచున్. ౬౨

ఉ॥ తమ్ముఁడు నన్నపై నుఱుక -
దాటులువెట్టక పెక్కు మార్లెదన్
గ్రుమ్మచుఁ గ్రిందికిన్ దిగిచి -
గ్రుక్క మెదల్పక నోరుమూసి యీ
రమ్ములఁ గంపతుప్పల స -
రాసరి నీడిచి నాస నాలిఁ బోఁ
జిమ్ముఁగ లేక యోటువడి -
చీకిలిమాకిలి యైన వెంబడిన్. ౬౩

శా॥ వాలారుం గొన గోళ్ళతోఁ జిలుక సా -
ళ్వం బెట్టులుం బట్టున
వ్వాలిం బట్టి బిరాన నీడ్చి పుడమిన్ -
వైవన్ జిరాకెత్తి గ
గ్గోలుం బొంది వితాకుఁ జెంది యుసురుల్ -
గోల్పాటుమై తమ్మునిన్
గాలన్ ద్రేలఁ గదించి మొత్తెఁ దుమురై -
కన్పింప మేనెల్లడన్ ౬౪

మ॥ పడుచున్ లేచుచు వంగుచున్ నిలుచుచున్-
బై వ్రాలుచున్ సోలుచున్
కడకున్ నెట్టుచు నెత్తిపట్టుచుఁ గడం -
కన్ దిట్టుచున్ గొట్టుచున్
బిడుగుల్ వడ్డటు గ్రుద్దుచున్ బొడుచుచున్ -
బేరీ పెలన్ దూటుచున్
నడ యేనుంగుల వీఁకఁ దాఁకుచు ననిన్ -
గాటంబుగాఁ జేయుచున్. ౬౫

కం॥ ఈలాగున 'సుగ్రీవుఁడు'
'వాలి'యు లావు మెయిఁ దొడరి - వడఁబడి పోరం
జాలక బడలిరి గాములుఁ
జాలని యెడఁ బెద్దలైనఁ - గనుగందు నటుల్. ౬౬

కం॥ ఇది యదనని 'రాముఁడు' ప్రమా
న్మోదలన్ బొంచి కొని యంప-పొదిఁ గల నలుఁగున్
మొదలంటఁ దిగిచి విడువఁగఁ
గుదురఁగఁ జేసి 'వాలి' నేలఁ గూలం ద్రోసెన్. ౬౭

చం॥ ఉసురులు గొట్టు మిట్టిపడి -
యూడని బాడఁ గలంగి తాళ లే
కసురుసురంచు బాదపడి -
యానల 'రాము'నిఁ జూచి వంచనన్

రుసి వలె వేసమూని నెన -
రుఙ విడి రక్కాస చేఁతలన్ ననున్
బసగరఁ గొన్న నీకొదవు -
ప్రన్నని లాభమదేమి - చెప్పుమా ౬౮

గీ॥ అన్నదమ్ములు జెగడమ్ము - లాడుచుండఁ
దీర్పరివిఁ గాక ! యుసురులుఁ - దీయు టుఱవె!
నాడుఁగాదింక నీపజెఁ - గూడ కాదు
వేఁడుకొన లేదు - పొమ్మను - వాఁడఁగాను. ౬౯

కం॥ క్రోఁతుల పోల లేరుదిస
రాతోలుడుపులనుదాల్ప - రనువు పడని న
న్నీతీరు జెంపి మన సుగ
మే తెగకుం జెందునో? యొ - కింత నెఱుంగన్. ౭౦

కం॥ 'భరతుండె' జేడు నీవొక
పరదేసివి - హాక్కదెట్లు - వచ్చె నిపుడు నన్
బొరిఁగొనఁగ దగమ మించుక
యెఱుఁగని మొఱకు సననేల? యొఱుక నెఱేఁగియున్. ౭౧

కం॥ నాకొడయుఁడవా! నేరముఁ
గైకొని ప్రాఁచిత మొనర్పఁ - గాఁ బెద్దవా! నీ
వీ కైవడిఁ ద్రుంపఁగ నగు
నే! కట్టిడి చెయిద మిట్టు - లెరియించె ననున్. ౭౨

కం॥ తన సొంత పనికి నొరులను
మనికితపడి త్రుంచు టెంత ? మరియాద ! దొసం
గెనయుఁ గద ! జగము పజ లీ
యనువునఁ జను దారి నడచి _ యడలిరి రామా ! ౨

గీ॥ ప్రాను చాటుంచు కొని చంప _ మగతనమ్మొ
యెదుర నిలబడి పోర నీ _ వేమి ? లెక్క _ !
యపుడ తెలియును మన యిర్వు _ రందు బలిమి
యింక మాటాడ లాబ మ _ దేమి కలదు ? ౨౮

శా॥ 'సీతన్' దొంగిలు 'రావణుం'
బారిఁగొనన్ _ జేచేత నీవిట్లు సం
గాతిన్ మేల్పడఁ జేయఁ బాటువడి నీ _
కర్జమ్ము నేఁ జేయ లే
నా ! తంటాల్వాడు 'వాలి' పేరు విన నీ _
యా చోట్లఁ బర్వెత్తి పెన్
బీతిన్ బూతము పట్టి తుట్ట తుది నన్ _
వేడఁగఁ బాటాడఁడే ! ౨౯

చం॥ పనిఁగొని 'రావణున్' మిగుల _
బల్మి మెయిన్ జెవిఁ బట్టి యీడ్చి తో
డ్కొని నిముసాన రానె ? మదిఁ _
గొంకక 'సీత'ను తెచ్చియిచ్చి నీ

పనుపున పోన! నేరని నె-
వమ్మడి చంపితి గాక! వచ్చు మే
ల్మిని జెయి సేతఁ గోల్పడిన -
మీఁద నలందుర లాబముండునే? ౨౬

ఆ॥వె॥ నీవు కాళ్ళఁ బట్టి - నేరమ్ముఁ జేసితి
నోము మంచు 'సీత' - నొప్పగించి
వేఁడికోలొనర్ప - వేగిరపడ 'రావ
ణునికి నాన నిడఁగ - లను గదయ్య! ౨౭

చం॥ గడుసుదనాన 'వాలి' కిను -
కన్ బలుకన్ విని 'రాముఁ' డోర్మి నీ
నడవడి లేని మాటలకు -
నవ్వాక యించుక వచ్చెఁ దమ్ముఁడే
ల్పడఁతిని నాఁచి మైసుగము -
పట్లఁ దవుల్కొని యున్న నిన్ను నే
వడువున దిద్దు పాటొనరు -
పఱ దగవున్ దరమమ్ము నాకగుఱ. ౨౮

కం॥ నాపని కొఱకై యీతని
గాపాడన్ నిన్నుఁ జంపఁ - గా వలసె-రుమన్
జేపట్టు దోసపుం బని
యీపగిదిన్ గట్టికుడిపె - నేమందువిఁకన్ ౨౯

కం॥ ఇటు లూరడించి పలికినఁ
తటుకున లో నుండి వచ్చి – 'తార' పరుసముల్
తటఁపటఁ బిరిగొన పెల్లా
రట పాటును మేటిలంగ – 'రాము'నిఁ గనియెన్ ౮౯

ఉ॥ అంగదుఁ డాదు మాట వెర –
వారసి చెప్పియు నమ్మకున్కి – నీ
యంగదఁ దెచ్చుకొంటి నిటు –
లారడి చెయ్వల మేలె! పానముల్
బ్రుంగిన లాబమేమి! మముఁ –
దోడ్కొని పోవక యొంటి డించి పో
వం గతమేమి? యిందఱము –
పంచలఁ బ్రక్కల నుండమా పబూ! ౯౦

కం॥ మునుమిడి పెక్కు రకమ్ముల
పనవి పనవి యేడ్చి యేడ్చి – వగచి వగచి సూ
డిన మది 'వాలిం' గని ర
మ్మని 'యంగదు' బిలిచి 'వాలి'-యండ నిలుపుచున్.

చం॥ కొడుకును రమ్ము పొమ్మనుచుఁ –
గూరిమిఁ బల్కవు చెప్పఁదగ్గ మే
ల్నుడువుల నాడవేమయిన –
నొవ్వఁదలంపవు ముందు ముందు నే

ర్పడు పను లెట్లుసేయవలె –
వానికి నప్పన సేయ విట్టి చా
వడరెను' దిక్కుఁ దోఁప దెటు –
లక్కట! యుక్కరి! 'రాము' చేఁతలన్.

కం॥ అని పలవించుచు 'రాము'నిఁ
గనుఁగొని నేఁదిట్టఁ గలను – గానీ, యిపుడా
లినిఁ గోల్పడితివి మఱిఁ గూ
డిన దానిన్ మఱలఁ గోల్పడెదవిఁకఁ జుమ్మా! ౧౭౮

ఆ॥వె॥ అవల 'వాలి' – తార – నంగదుఁ దమ్ముని
కప్పగించి రాము నరసి మురిసి
కొడుకితండ 'యంగదుఁడు' వీనిఁ గూరిమిఁ
జూడుమనుచు 'రాముఁ' – జూచిపలికి ౧౭౯

గీ॥ అంత నుసురులు విడనాడి – నట్టి 'వాలి'
కాల్పు మున్నగు పనులఁ జే – క్క నెఱవేర్చి –
రపుడ! సుగ్రీవునకు నెల్ల – రాణియమ్ము
దొరతనమ్మును గట్టి రం – దఱును మెచ్చ ౧౮౦

కం॥ మెఱసెను మెఱుములు నురుములు
మొరసెను వినువీది మబ్బు – మోపుగ వానల్
కురిసెను బైరులఁ బచ్చలు
దొరసెను బువినెల్లఁ బజలుఁ–బొంది రరుసమున్. ౧౮౧

సీ॥ ముసురుఁబట్టి వాన - బోరను నులివులఁ
గురియుచుంటఁ బజేల _ కును గడింది
తలఁపు బలుపులలమి _ తలకొని మరుఁడెత్తి
కొన్న విల్లు డించు _ కొనక యుండె ౭

కం॥ మైతాల్పు లెంత వారికి
సీతువు మదిఁ గలచి మూర్పుఁ - జేకూర్చు నటుల్
సీతను గోల్పడు రాముని
కాత్రజి జెతఁగోరు జతన _ మనుమ యొజెంగెన్. ౮

కం॥ 'హానుమంతుఁడు' 'సుగ్రీవుని'
గని 'సీత'ను వెదకు టెంతో ? కర్జమ్మని దా
నిసి జేయుట కట్టడ యని
వినిచిన 'సుగ్రీవుఁడంత _ వినుకలి కలిమిన్. ౯

కం॥ దవుదవ్వుఁ దలఁచి యెటుసే
యవలెనో ? నెట్టనఁ గూర్ప _ ననువగు వారిఁ
తవతవఁ గూరిచి నేర్పున
లివఁగొని 'సుగ్రీవుఁడాడె _ లెస్సగు బత్తిఁ. ౧౦

కం॥ సీతమ్మ _ వెదకు కొఱకయి
బ్రాఁతిగఁ బన్నుగడ లెన్నొ - పన్ని యవెల్లన్
ఏ తెఱకువ నెగ్గునొ ? చెడు
నో ? తెలియుట లరసి మివుల_నుడుకువ మెలఁగన్. ౧౧

కం॥ ఇది యిటు లుండఁగ 'రాముం'
డదవదగా మదిఁ దలంచె - నా 'సుగ్రీవుం
డదిరా! నను మఱచెను - బని
తుది యగు వఱకెఱుకఁదవులు - దుర మైత్రాల్వుల్.

కం॥ పని దీరిన వెనుక తలం
పును గలుగదు జెగము పజేల - పోకడ సాజం
బునగు, మఱి దిద్దుపాటును
గొనకున్న బనుల వెట్లు - కొనసాగుఁ దుదిన్. ౯౭

గీ॥ తలఁచి యిటు 'కిష్కింధకుఁ' - దమ్ము నంపు
టుఱవటంచని దరిఁ జేర్చి - యుగ్గడించె
నీవు మాటాడు మిట్లు 'సు - గ్రీవు తోడ
'సీత' వెదకు పనిన్ మఱ - చితి వటంచు ౯౮

కం॥ తమ్ముఁడ! 'సుగ్రీవుఁడు' మరు
నమ్ముల బారిఁ బడి చేయ - నగు పని మఱచెన్
నెమ్మది సుగమ్ముఁ గోరన
యమ్మానిసి నడవడిక ర - వంత దలఁచునే? ౯౯

చం॥ దరమము వీడి 'వాలి' యెడఁ -
దగ ములుకుల్ తెగనాటి చంపితిన్
పరిఁగొని క్రోఁతి జేనికయి -
పంతముఁ బట్టి యతండు దానినే

మఱచెను సొంతమా పనులు –
మాటికి మాటికి నెగ్గుదాఁక దీ
వరముగఁ బొలుఁగొందు రటు –
పై మఱపొందుదు రౌర! మానిసుల్.

శా॥ 'వాలిన్' జంపిన యంపకోల పొది నా –
వద్దన్ నిగారించి కెల
గేలన్ జేరఁగ వేచి యున్నదనుమీా –
క్రేళ్ళుబ్బి మాటాడుటల్
చాలింపన్ వలెనంచు బీర మొలుకన్ –
జాటించి రమ్మా ప్రయిక్
వాలాయమ్ముగ వచ్చి తీర్పు వివరిం –
పక మెచ్చి పంపించెదన్.

కం॥ అటుగాక! తటపటించుచు
మటుమాయలు పన్నెనేని – మఱి 'వాలి'ని జూ
చుటఁ పోలె నేచి వేచెదఁ
గిటుకెఱిఁగి మెలంగు మనుచుఁ – గ్రేటున ననుమీా

గీ॥ అనిన మాటలు విన్న 'లక్ష్మణుఁడు' పోయి
చేరి 'కిష్కింధ' సుగ్రీవుఁ – జేరఁజీరి
పలికె 'రాముఁడు' పలికిన – పలుకులట్ల
పుల్ల విఱుపు పలుకులను – బొనుఁగుపఱచె.

సీ॥ కొన్ని పరుసమ్ములాడి యా - కొన్ని సింగ
మట్లు సింగావళిన్ జేసి - నంత 'తార'
తారి మెత్తని పలుకులఁ దాళఁ జెప్పి
యచట జెరిగిన కష్టమ్ము - లన్నివిప్పి ౧౦౧

కం॥ కనుదెప్ప పాటుఁ దీరకఁ
గొనక సతమ్మరసి 'సీతఁ'-గొని తెచ్చుటకై
పనిఁబూని తేఁబవళ్ళును
మనుతేడా! పాటుఁ బడె ను - మా! కనుఁగొనుమా!

కం॥ చెల్లఁగ మెల్లఁగ నల్లిక
బిల్లిక పెల్లూఁడింపఁ బిఱుసని మది అం
పిల్లఁగ 'రాము' నితోఁ దా
వెళ్ళిన పని యైనతీరు - వివరించు నెడన్ ౧౦౩

కం॥ వెనువెంటన్ 'సుగ్రీవుఁడు
పనిఁగొను జోదులను బిలిచి - పలు దెసలను 'సీ
త'నరయు పని నానతి నిడ
'హనుమను' నేమించి పనుల-నరయిక మీఁదన్. ౧౦౪

సీ॥ 'మాల్యవంతము' జేరి నే-మకము మీర
'రాము' నడుగుల కెరగి తో-రమ్ము ప్రమ్ము
ప్రక్క నిలుచుండ 'రాముండు' వలికె నిట్లు
క్రేటుఁ గొని పోటు మాట 'సు-గ్రీవు'తోడ ౧౦౫

ఉ॥ ముప్పుఁ దొలంచి రాచేతిక –
ముం గయిసేసి యెవండుఁగాని ము
న్నెప్పుడు సేయలేని పని –
నేర్తెఱఁ గూర్చి సువమ్ము బేర్చున
న్నప్పుడె; నీమదిన్ విడిచి –
యచ్చొట ముచ్చొట అంతు సంతలో
గొప్పగఁ దాలుకోల్మనికిఁ గోల్పడి –
పాడిఁదొఱంగ నాయమే. ౧౦౬

కం॥ చేసిన మేల్ మఱచిన యే
ప్రాసి సబమ్మైన మొఱఁగు – సాగు మెకమ్ముల్
బాసటఁ బసిపట్టవు గద!
వాసిగ నీక నొరులఁ గూర్చి – పలుకఁగ వలెనా ౧౦౭

గీ॥ ఇంతలోఁ గన్నుఁ గప్పెనే – అంతు సుకము
దరమమును గుర్తెఱుంగు కె–త్తరము సుమ్ము
టంచు ‘రాముండు’ చుఱుకు పల్కాడినంత
సూది మొనఁ గ్రుచ్చుకొన్నట్లు–సూడి యెడఁద ౧౦౮

కం॥ మఱువను, జెప్పినమాటను
దిరుగను, నాయోపినంత – దెసల మసలి యె
త్తెఱఁగునను ‘సీత’ పోబడి
నరయుఁగఁ బఁపించినాఁడ – నండఱు బంట్లన్. ౧౦౯

కం॥ అని చాఁగిలి పడి మ్రొక్కిన
కనికరమున 'రాముఁ'డనియె – గట్టుమనికి రా
యనిఁ జూచి నేస్తమును మఱి
పును బొందితి వంచు మోము – పుల్లగిలంగన్. ౧౧౦

కం॥ పోనాడి నాఁడు మొదలుగ
నీనాఁటికి సేయు పని య – దెట్టిదొ? పలఁకుం
జేనంటె నెంత? క్రొత్తగ
మానక వినిపింపుమా! సు – మాళము విందున్. ౧౧౧

కం॥ అనవిని 'సుగ్రీవుఁడుఁ' దాఁ
బనిచితి మలద్రిమ్మరులను – బలుదెస లరయన్
వినిచితి నాయానతి నా
సను చూపిరి యాడుదాఁక – సామి! మఱతునే! ౧౧౨

కం॥ జగమునఁ గల మలద్రిమ్మరు
లెగబడి 'కిష్కింధ' జేరి – రేమన వచ్చున్
మగటిమి రూపెత్తు నటుల్
సిగఁదాలిచి జేని యాన – చెఱలాడి రిటుల్, ౧౧౩

గీ॥ 'వినతుఁడలతూర్పు' దక్కిన – మున 'హనుమ' యు
పడమర 'సుషేణుఁ' డుత్తర – కడఁ శతబలి,
గాఁగఁబడవాళ్ళఁ గూర్చి తె – క్కకును మిగిలి
వెల్లువల జేతపఱచి పం – పించె వెదుక ౧౧౪

గద్దెము – కం॥ వేవెలుఁగును రేవెలుఁగును,
నీవెలుఁగును వెలుఁగుఁ గూర్ప – నేర్పగు దానిన్
లోవెలుఁగని వాకొందురు
నీవెలుఁగున్ దుదిమొదల్ మ – నికిఁ గల పెద్దల్. ౧౧౫

రామ కత

(అయిదవపాలు సుందరకాండము)

కం॥ సత్తెమ్ము కన్న వేఱొక
యెత్తరమగు దరమమున్న - యెడ నది నీదా
సత్తని తక్కిన దంతయు
నుత్తది యని నమ్మి బ్రదుకు - టొప్పగు సామీ

కం॥ 'హనుమ'యు మలద్రిమ్మరులూను
జెని చేని పొడగనిరి - పెద్ద - చేట్టు 'మహేంద్రం'
బనుదానిఁ బూని నలుదెస
లను వెదకిరి 'సీత' కొఱకు - లావరు లగుచున్. ౨

గీ॥ 'రావణుఁడు' 'సీత' నుం గొని - పోవు మాట
మును 'జటాయువు' తనతోడ - ననుట వలన
'రాము'ఁడాదట ముద్దుటుం - గ్రమ్ముఁ గూర్మి
'హనుమ' చేతి కేదో చెప్పి - యంది యిచ్చె

కం॥ నలుదెసలఁ గ్రొమ్మద్రిమ్మరు
లలవునఁ జెలమూని తిరిగి - రడవులు గవులున్
మల లేర్లు నీటికుప్పలు
వెలలఁగ వీల్గానిచోట్ల - వెదకిరి మిపులన్. ౪

చం॥ అవియివి యందుఁ జేరుకొన -
నౌను! జగమ్మున గల్గు నెల్లచో
ట్ల వెదకి చొచ్చి చూచి యెద -
టం బొడఁ గానక పట్టుఁబట్టి క్రొం
బువులను దేనె కోసమయి -
పోయెడి తుమ్మెదలట్లు వేసటం
దవులక త్రిప్పలంబడిరి -
తప్పక 'సీత'ను గాంచు నాసమై ౫

కం॥ తక్కిన మూఁడు దెసల్ సను
నక్కోఁతులు నూరు నాడు నరసి యరసి యే
దిక్కున 'సీతం' గానక -
కక్కుఱితిన్ దిరిగి తిరిగి - కడు బడలి రహా! ౬

కం॥ దక్కినమును 'హనుమంతుఁడు
ద్రొక్కి సరాసరి చెలంగు - త్రోవలు డొంకల్
పక్కణములుఁ బల్లెలుఁ బలు
చెక్కియలం బాఱు నేర్లు - సంద్రమ్ములునున్. ౭

కం॥ సందులు గొందులు బావులుఁ
బొందామర కొలను లూరి - ముందట తోటల్
బందిగము లడ్డములుఁ జూ
పందిన యెడ 'సీతఁ' గాన - కసురుసురగుచున్. ౮

చం॥ కుడిదెస సంద్రముం గదిసి -
కొందఱు క్రోఁతుల మూఁక-తోడ మే,
వడిఁగల వారు చేరి తెగు -
వన్ దరిదాపుల దాటవచ్చు నం
చుడిగము విల్వ యిట్టిదని -
యొప్పుగఁ జెప్పుచు నొండొరుల్ గడున్
గడు బలిమిన్ గడించుచుఁ జె -
కా పికి దాలుఁగ హెచ్చరించుచున్. ౯

కం॥ బరవసము కొలఁదు లెఱుఁగమి
తఱుల మొగము మొకములన్ని-తడబాటున నొం
డొరుల పెను సందియమ్ములఁ
గొఱ తెలివిన్ బయట పెట్టు-కొను చుండిరటన్. ౧౦

గీ॥ ముదుకఁడగు 'జాంబవంతుఁడు' - మొదలగు మల
ద్రిమ్మరులు 'హనుమంతునిఁ' దెగఁ బొగడిరి
సంద్రము దాటు మొనగాఁడు - జాణకాఁడు
వీఁడొకండని పలుమారు - బిరుదులాడి. ౧౧

కం॥ కొండాడిన 'హనుమంతుఁడు'
గండు మగంటిమిని దాటఁ - గలనని మొదలో
నుండెడి సంతస ముబ్బఁగ
నిండారిన గెండకమ్ము - నివ్వటిలంగన్. ౧౨

కం॥ తక్కిన తఱుల మొకమ్ములఁ
దక్కిన లేకునికి నింకఁ - దానయినను గా
ద్రొక్కి నిలుచుటయె మేలని
పెక్కువ బరవసపు 'హనుమ' - వేగిర పడుచున్. ౧౩

ఉ॥ ముందల సంద్రముం గడవఁ -
బూని తలన్ బయికెత్తి తోఁక మి
న్నందఁగఁ గానువంచి కొస -
యావి బిగించి తలంపుఁ బెంచి మో
విం దెలిపఁడ్లు గీఁటి తెలివిన్
గనుచూపుల కోరగించి యొ
య్యం దొడఁ దట్టి హుమ్మనుచు -
నల్లిగిరేన్ గొస కాలి బిట్టునన్. ౧౪

కం॥ అరరే! యని, సరి! సరి! యని,
యరిది మెయిన్ జూచి క్రోఁతు - లన్ని యెలర్పన్
బిరుదు మగఁ 'డనుమ' యెటు సం
దరమున్ దరిఁ జేరుతలఁపు - దండడిలంగన్. ౧౫

గీ॥ అడ్డుఁ దగిలెను మైనాక - మనెడి గుట్ట
'హనుమ' కొక్కింత యూటట - యగుట కొఱకుఁ,
గాని యది రక్కసపుఁ జెయ్వు - లే నటంచుఁ
బరువడిన్ దాటి పో నెంచు - పరువ మందు. ౧౬

గీ॥ 'రాము' కర్జమ్ముఁ గూర్ప నే-ర్పరివి నీకు
మేలు సేయఁగ నుడుకువఁ - దాలు కొఱకు
వచ్చితిని కాలు మోపి నా - యిచ్చు విందు
పుచ్చుకొని పొమ్ము నీవార - ముగద! యనిన ౧

గీ॥ బంటుపని కుంటువడ దోసఁ - గంటు ననుచు
నెమ్మదిని నమ్మి యడుగాని - నేస్తమూని
యుబుసు పోకకుఁ దడవోర్చి - యున్నయట్లై
సెలవుఁగొని పయనించె న - చ్చెరువుఁ దోఁప. ౧౮

కం॥ తోలుదోలుత యున్న రూపును
గలిగియు మఱి పోను తేలి - కగ నలకనయై
వెలలి తుదిఁ గంటికగపడ
వలను పడని 'హనుమ' యెట్లు? పఱచెనో! యేమో?

కం॥ అలలెగసి యుప్పరము పయి
నలముఁగ నుర్వీ గమి విరిసి - యలఁతి యలఁతియై
వెలలఁగ నెడ నెడఁగడు విం
తలఁ గనుచున్ సంతసమ్మునఁ జెనుదేరన్. ౨౦

కం॥ 'సురస' యను పేర వేల్పుల
తరపున నసర యయి వచ్చి - తాఁకినఁ గడఁకన్
బరిగొని యాఁకలిఁ దీర్పుమ
పరువడి యని యాఁకపెట్టి - బలిమిన్ బులుమన్. ౨౧

గీ॥ ఒండొరులు నెమ్మొయిం బెంచి - యొకనిమించి
యింకొకరు పోల నలఁతి మె - యిం గుదించి
దాని మేనను జొరఁబాటి - దాటి పోయి
ఆఁకలిని దీరెనే ? యని - 'హనుమ' యడుగ ౨౨

కం॥ నీసత్తి నెఱుఁగ వేల్పులు
వేసముఁ గైసేని యిట్లు - వెలువఱచిరి సం
తోసం బాయెను నీపని
వీసము వెలిపోక నెగ్గి - విప్పారుఁ గదా ! ౨౩

కం॥ అని పలికి పాఁప పడఁతుక -
చేనె నావల వేగిరమున - సంబర మెదఁ బొం
గిన వాఁడయి కడలిని జే
య్యాన దాటెన్ బిక్క - బలిమి - యదిరా? యనఁగన్.

కం॥ 'లంక'యను నసర యెదురయి
కింకన్ 'హనుమంతుఁ' జూచి - క్రేటుంగొని నీ
వింక నెటకేగెదవు? నా
వంకన్ బడి చావు మనుచు-బమ్మరయె వ్రాసెన్. ౨౫

కం॥ అనినన్ గింకిరిపాటుం
గొని 'హనుమ' యటేలి నీకుఁ - గూడ యదే వ్రాఁ
త నిబద్ది యనుచుఁ దలఁపుమ,
యనుచును గుప్పించి క్రింది - కటు ద్రోపాడెన్. ౨౬

మ॥ వెనువెంటన్ బిడికింట త్రొమ్మదిమి నో -
ర్వెంటన్ బయల్దేర నె
త్తును బ్రేవుల్ గడికండలున్ జెమరి తో -
డ్తోఁ జంద్రనిప్పాల్ కనుం
గొనలన్ రాలఁగఁ జూచి దాని యుసురుల్ -
గోల్పోవ బంగారుగ
ట్టును సుత్తెం దెగఁగొట్టు నట్లడఁచి మ -
ట్టుం బెట్టి పో నంతటన్.

శా॥ లంకన్ జొచ్చి కడాని కట్టడము లు -
ల్లంబుబ్బ మెల్లచ్చులే
వంకం జూచినఁ బైడి వెండి రతనా -
ల్పట్టుల్ జగా మేడలం
దింకం జూడఁగలట్టి వెన్కె ? కలవా -
యీ తావులన్ గాంచే గో
ర్వంకంబోలె సలించి మించి తిరిగెన్ -
బల్సందియం బందుచున్.

గీ॥ ఊర నగరున సీతమ్మ - యునికిఁ గాన
రామి నంచల పంచేల - బూములెల్ల
వెదుకవలె నని తలపోసి - వెడలఁ బాఱెఁ
గాలుఁగాలిన పిల్లినిఁ - బోలె 'హనుమ'

ఉ॥ ఇంతకు వచ్చి, వచ్చినటులే
వెనుపాటున వెన్కఁ ద్రొక్కుటల్
సంతరిలంగ లాబమొ, ది –
సంతగుఁ గాదె! యలంతిపేరుఁ దా
నంతట వచ్చు నెమ్మది వ –
నారిల నేమి గొనమ్ము క్రోఁతితే
డెంత చిరాకు రోకుపడు –
నింకెటు 'రాముఁడు' సేగిఁ బొందునో 30

చం॥ మగఁటిమి జాటి సందరమ –
పూంతము దాటి యసమ్ములేదు పో
ల్పుగ నిటవచ్చు కారియముఁ –
బూనిక చేయక యేమిచేసిన
ట్లగపడు నేమిచేయుదును –
అక్కట! దేవర సాయముండమిన్
దిగులున గ్రుస్సి పోవలసెఁ –
దీర్చెడి యోర్చెడి వారు లేరిటన్. 3౧

కం॥ 'సీత'ను గనుఁగొనకేగిన
నాతటి నుసురూడ్చు 'రాముఁ' డదిగని తేడున్
బ్రాతియె? పానము విడచుట
నాతల, నాబ్రదుక దెల్ల – నడవిఁ బువ్వులగున్. 3౨

కం॥ అని యిటు లెంచుచుఁ దటపటఁ
జేనఁ బూవుందోట నడుమ - చేప్పగపున్ ముం
మన పోగను మ్రాన్మోదలున,
గనఁబడె 'సీతమ్మ' పులుల - కడ జింకవలెన్. 33

సీ॥ వానలేమిని వాడి వత్తైన గాలికిఁ -
దూగాడు నేలకి - తీగ బాగు
కసవేని నలఁతిఁ జి - క్కక వసివాడి
నిఁవ్వెఱదోచు లేజింక - పిల్లవోలె
గడుసరి వడగాడ్పుఁ - దోడఁరఁ జిందర
వందఱై వన్నె చెడు నంటి - మోవు తేవఁ
బగవానిచేఁ జిక్కి - బందిగమున ద్రోక్కఁ
బడు నట్టి మసుఁబోని - యొడయని నలె

గీ॥ విన్ననై గోముజాఱి వెల్వెల్లఁ బాఱి
యందముడివోయి డెంద మెం - తైన డింది
వన్నెచెడి దిక్కులేక లే - బరము సోఁకి
వెఱపునన్ 'సీత' యందుండి - వేఁగుచుండె 34

కం॥ నిగురుం గప్పిన నిప్పటు
మొగులున దేవెలుఁగు పగిది - బురదను రతనం
బుఁగలట్టులు మంచును పడి
సొగసెడలిన తమ్మివోలెఁ - జూపట్టుటచే 35

గీ॥ పట్టురానంత వగపుఁజే - పట్టి రాచె
పట్టి కిట్టులు సెట్టులుఁ - దొట్టెఁగద ! య
టంచుఁ దానా 'యసోగము' - నందు నెక్కి
బిట్టు వగచుచు నుండె అంపిల్లుమదిని ౩౬

కం॥ ఎత్తటి సేరికి నెచ్చట
నెత్తెఱుఁగున జేరుగ వలెనో ! యెవరెఱుఁగుదురీ
సత్త్లోక దేవర యెఱుఁగును
నిత్తటి 'సీతఁ' బడు నిడుమ - నెఱుఁగం దరమే ! ౩౭

కం॥ తానిటు లుండఁగ నసవిలు
కాని కలువ పూలకోరి - గాడి మదిన్ ని
ల్వానమి బలు వలపు విస
మ్వానుట 'రావణుఁడు' వచ్చె - నా రామునకున్. ౩౮

సీ॥ నిక్క - చేన్దోయితో - టెక్కులాడి యొకర్తు
యడుగులో వెలిపట్టు - గొడుగుఁ బట్టె !
గాజుల యులివులు - గలుగల్లు మనిమ్రోయ
సొగసరి యొకతె వీ - చోపు లిడఁగ
మదికింపు నింపు పె - ల్లిదమైన బరతమ్ము
చెలువ యొకర్తుక - చేయుచుండ
కమ్మ తెమ్మెరలు సోఁ - కఁగ నొక్క వగలాడి
వట్టివేర్వీవనఁ బట్టి విసరఁ

గీ॥ దమ్ములపు౯ జిల్కి లోక తె వా - దరికిఁ జేర్చ
నుల్ల మిగురొత్తఁ బన్నీరుఁ - జల్లనొక తె
చెలులు ముందు బరాబరుల్ - సేయనంత
వలపు దొరతన మెచ్చ, 'రా - వణుఁడు' వచ్చె ౩౯

కం॥ అనరాని మాటలును జూ
డని చూపులుఁ దలఁపరాని - టకటొంకులు మా
యని మచ్చఁ గూర్చు చేఁతలు
మునుకొని 'రావణుఁడు'-సీత బ్రోలఁ బొనర్చెన్. ౪౦

గీ॥ 'రాము' నిల్లాలికీ తల - వ్రాఁతయేమి?
మోఁఇకుని చేత సడిఁబడి - తీరవలసెఁ
దొల్లి చేసిన దోసంపుఁ - దొడుసు గడుసు
తప్పి చేనదెట్టి వారుఁ బొం - దవలెఁ దుదకు ౪౧

కం॥ తనలోఁ దాఁ దలపోయుచు
'హనుమ' యసోగంపు గుబురు - నందా యసరన్
గనుఁగొని మిన్నక నొకకొ
మ్మను మెయి వ్రాలిచి కడింది - మది వరికొనఁగన్,

గీ॥ అంత 'సీతమ్మ' తలవ్రాల్చి - యపుడుఁ గఱచి
కన్నుఁ గవ నీరు కాలువల్ - గట్టఁ బనవి
మట్టసమ్ముగఁ గూర్చుండి - మదిని 'రాము'
నెంచుచున్ 'రావణు'ని తోడ - నిట్టులనియె! ౪౩

శా॥ ఓరీ! రావణ! యేల ప్రేలెదవు మై -
యున్నంత నిత్తెమ్మె వే
సారుల్ పుట్టుచు గిట్టుచుండు నిదియే -
చాలా తిరమ్మెంచుఁ బో
ల్వారున్ సంతసమంచు మోఁకులు డా -
యం జూతురీ మైసుగం
బౌరా! నిత్తెమే? సత్తెమే! యెఱుఁగుమా -
వంతైన విన్నాణివై ౪౪

కం॥ నోరుఁ గలదంచు వాగెద
వూంక జగమేమి తలఁచు - నో! యెఱుఁగమిచే
బేంజాఁడ వంచు నెంచును
వారక నీ తెలివి మన్ను - పాలయినదొకో? ౪౫

కం॥ 'రాముఁ'డన గడ్డిపోచఁగ
నీమది నెంచెదవె! యసర! - నిక్కమ్ముగ, జే
జే మొదటి దేవరగ మది
నేమకమున నెంచి కొలువ - నెగడు జగమ్ముల్. ౪౬

గీ॥ కాయ గసురులు దినువాఁడుఁ - గానఁదిరుగు
వాఁడు నొక మానిసియటంచు - వలదు తలఁప
ముజ్జగమ్ములఁ బుట్టించి - బొజ్జఁ బెంచు
నట్టి యీసరుఁడని నమ్మ - టంత మేలు ౪౭

కం॥ నాసీడ నన్ను విడువని
పోణిమి నే'రాము' పీడి — పోదు నె యిదియుం
గానని మోఱక! యిఁక నిపు
డేనియు నెఱుఁగంగఁ దగును-మిా! యెటులైనన్. ౮౮

గీ॥ అకట! ననుఁబోలె నిఁక నెంద — ఆంధ్ర కెసరు
పెట్టితివా! వారి గోడు నిన్ — గట్టి కుడుపు
నిదియ నీపుట్టువునకుఁ బె — ల్లిదపుఁ దండి
నీరు గాలి మఱ్ఱొందాఁ గ — న్పింప దింత ౮౯

గీ॥ అలతి వలపును గెలువలే — కన్నిజేగము
లేను గెలిచితి నని బింక — మూనదేల ?
తెలివిఁ గల పెద్దవారల — వలనఁ దెలిసి
బ్రదుకు మిఁకనైన మఱి-బాగు — పడెద వనియు ౯౦

కం॥ గరుటామంతుఁడు నాగులఁ
బారిగొని కేలుపులబోన — మును గొనునటు న
న్నరవడిఁ గొను 'రాముఁడు' నిఁక
బరిమార్చున్ నిక్క— మెఱుఁగ-వలె నికనైనన్. ౯౧

చం॥ వలపను కన్నుఁగుట్టి పరు —
వంబను గ్రుడ్డితనానఁ జూపుకో
పులుఁ జెడ నీజెగంబెఱుక —
పోవిడి చెన్నటులై మెలంగ నీ

కలమిన మేలదేమి ? యస -
మా ! విడుఁబున్నెము సున్నయౌౌమదిక్
గలుచేతనమ్ము నెత్తిపయి -
గంతులు పెట్టును బుట్టువే చెడుక్. ౫౨

ఉ॥ నీవాక గడ్డిపోచవని -
నెమ్మది నమ్మెద నొడ్ల చేడెలక్
గావర మొత్తి యెత్తుకొని -
గండడఁగం గలవాఁడ వెంతయున్
వావిరి పేరు ప్రెంపు సెడి -
పందవలెన్ బ్రదుకీడ్వ లాబమే
రావణ ! యింకనేక వదల -
రా ! యిటువంటి చెనంటి చెయ్యులన్. ౫౩

కం॥ నీవాక పిడికెఁడు బూడిద
యై వేఁడినఁగాని విన్ను - నరయుదునే ? నేఁ
జావయినఁ గోరుదును గా
నీ ! వెడఁగా ! యద్దుగు మట్టి-యేన్ జిక్కనొకో ? ౫౪

కం॥ పలుగాకి కూఁతలని యీ
కలగుండుక్ గట్టి కుదుపఁ - గా మేలే ! మేల్
దలఁపుము ! చెడు చెయ్దమ్ములు
నిలుపుము ! పున్నెమ్ముఁ బ్రమ్ము - నిజమిది యసరా !

గీ॥ బ్రదుకఁ దలఁచితివేని నీ - పాడుపనులఁ
గట్టిపెట్టి సరాసరి - పట్టుకొనుము
'రాము' నడుగుల నన్నిడి - యోము మనుము
కనికరము నీరువామి - నిక్కంపు సామి ! ౫౬

కం॥ అని తిరుగు పాటొనర్చుచు
నిను స్థాపించెదను గాని - నేఁడో! తేపో ?
యనిఁ దాటిపండ్లు రాల్చిన
యనువునఁ బది తలలు డుల్చు - నననేల నిఁకన్. ౫౭

కం॥ అనుటయ తడవుగ రోసముఁ
బెనఁగొనఁ జికటారిఁ దీసి - బిరబిరఁ జేని నిన్
దునిమెద నన నీ లోపల
మనవిని వినుఁడనుచు 'ధాన్య - మాలిని' వేఁడెన్. ౫౮

కం॥ నీ సొగసు నీచొకాటము
నీసోయగ మందమెంచి - నీఱంతు సుగం
బాసించి యెందఱో! గల
రీసకితోఁ బోరదేల ? - యిఁక విడువుమయా ! ౫౯

కం॥ ఆమాటల మది నుబ్బుటఁ
దామఱలెన్ బొలసుదిండి - తక్కిన యసరల్
ప్రాముకొని చుట్టు నుండఁగ
బూమెలు పల్కాడి రలఁతి - బోదన లొలయన్. ౬౦

ఉ॥ అంతట 'సీత' 'రాముఁ' గొని -
యాడుచు నింతకు రాడె యివ్వొతం
బంత నెఱింగి పెన్వొతల -
నందియె టేనియు సంద్రమీఁది పె
న్వొంతల పాలుసై యిటకు -
వచ్చి యసన్ దెగటార్చి 'రావణుఁ'
పొంతము తోడ నన్నుఁ గొని -
పోడె యయోధ్య కటంచు నెంచుచున్. ౬౧

గీ॥ ఇంతలో నొక్క - వింత వి - న్పించెఁ 'త్రిజట'
నాఁటి రేయిని గలను గా - నంగఁ బడియెఁ,
గళుకుఁ దమ్ముల నేలిన - కనుల వాఁడుఁ
గలువ పువ్వు తోరనముల చూ - పులుఁ గలాఁడు. ౬౨

గీ॥ కనికరపు జెల్లు తొలకరి - గలుగువాఁడు
చెందురునిఁ బోలు మోము ప - సందువాఁడు
వానకారు మొయిల్ బోని - మేని వాఁడు
పొడవు చేతుల వాఁడు రా - ముఁడనువాఁడు ౬౩

కం॥ కానఁబడి మంది దండడి
తో నీర్వామిఁ గడదాటి - తొందర లంకన్
బోనడఁచి చాలుకుత్తుక
వానిఁ దునుమాడి - 'సీత' వడిఁ గొనిపోయెన్. ౬౪

గీ॥ అమ్మ! సీతమ్మ! నీమగం - డదుగో! వచ్చి
లంక నీటార్చి 'రావణు' - బింకమడఁచి
నిన్నుఁ గొనిపోవు, నీమాట - నిక్కమన్న
మ్రానిపై నున్న 'హనుమ' నెమ్మదిగ దిగియె, ౬౫

గీ॥ 'సీత' కును మ్రొక్కి రక్కస - చేఁత లివ్వి
యంచు వంచెనమై వచ్చె - నంచు నెంచి
నమ్మకుండిన 'హనుము' సీతమ్మతోడ
నానవాల్ సెప్పెదను విను - మంచుఁ బలికె ౬౬

సీ॥ అమ్మ! రాముఁడు జింక - కై పోవ 'లక్ష్మణా!
యన నటనుండి ప - ద్యానను నాకు
టిలుఁజొచ్చి యటలేమి - నలజడి నడవులఁ
దెం దేఁప లటనటఁ - దిరిగి తిరిగి
ఋశ్యమూకముఁ జేరి - యీావట విడిచిన
కొంగున గట్టు సొ - మ్మంగడించి
నలువలంకులను క్రో - తుల వెల్లువలఁ బంపి,
నాచేత ముద్దుటుం - గ్రమ్మ నిచ్చె

గీ॥ నిదిగో! యని వంగి చేతికం - దించి నంత
మాయదారుల మాట నమ్మకము లేక,
ఔదలను వంచి 'హనుము'తో - ననియె నిట్టు
లొకటి యడిగెద బదులిమ్మ - యున్న పగిది ౬౭

కం॥ నా 'రాముఁ' డెట్టిఁడో! యే
తీరునుగలవాఁడో! సౌరు – తెఱఁగెట్టిదియో?
పేరిన గానమ్ము లెట్టివో!
యారయ 'లక్ష్మణు'ని సొబగు–లవి యెట్టివియో? ౧౮

కం॥ అనియడిగిన 'సీతకు' న
ల్లనివాఁడున్ బొడుగు చేతు–లాడున్ సొగసుం
దనముం గలవాఁడున్ గనుదో
యిని దమ్ముల విరియు వాఁడి– కేమని పొగడన్. ౧౯

సీ॥ నీలి మబ్బుల డాలు – గోలుపుచ్చెఁగ జాలు
నిగ నిగ మెఱయు మై జిగిఁ గలాఁడుఁ
గనికరపుం జాలు – కఱవుఁ దీరిచి యేలు
తొావల నేలెడి కన్ను–దోయి వాఁడుఁ
బున్నమ చెందురుఁ – బురుణించు నెమ్మోము
చిఱు నవ్వు వెన్నెలల్ – జిలుకు వాఁడు
నండఁ జేరిన వారి యక్కఱఁ దీర్చి సం
తసముఁ గూర్చఁగ విల్లుఁ దాల్చు వాఁడు.

గీ॥ రక్కసుల నుక్కడంపఁ బేర్గన్న వాఁడు
బీదసాదల నేలి ఱం – పిల్లవాఁడు
చూచినంత నె! ముగితి కా – ణాచికాండు
వేల్పులును మ్రొక్కఁదగిన పేర్వెలుఁగు వాఁడు. ౨౦

కం॥ బంగారు మిసిమి డిగదీ
యం గల మైచాయవాఁడు నన్నుయుడిగ మే,
పొంగారు మదిఁ గలాఁడున్
జెంగట 'లక్ష్మణుఁడు' రాము - నిం గనువాఁడున్. ౭౧

చం॥ 'అనుమను' నమ్మి 'రాము' నడి -
యాలము గు ర్తెఱిఁగింప విన్కి- మై
కనుకని యుంగ్రముం గని చూ -
కాటపుఁ దీపి తలంపు లెన్నియో
మునుకొని నెమ్మదిం బఱవ -
మోడుపుఁ గేలమరించి మ్రొక్కి- దా
నిని బదిలించి ముద్దుఁ గొని -
నిక్క-పుఁ బ్రేముడి నిట్లు వాకొనెన్ ౭౨

ఆ॥ వె॥ పెండ్లి నాఁడు కలిపి - విడిపోయి యీనాఁడు
మఱలఁ గలిపి బయలు - మెఱసి తరరె!
యెటుల నప్పుఁ దీర్తు - నియ్యదె! నాముద్ద
టంచుఁ తీసి కనుల - కద్దు కొనియె ౭౩

గీ॥ అవల 'హనుమ'ను జూచి నీ - యంతవాఁడు
లేడు నీ బాకిఁ దీర్పఁగా - లేను, నేను
'రాముఁ'డెప్పుడు వచ్చి పో - రామిఁ దీర్చు
నంచుఁ బలుమారు నడుగు 'సీ-తమ్మ'తోడ ౭౪

కం॥ అమ్మా! నీసెలవును గొని
క్రమ్మఱుమను 'రాముఁ' జేరఁగా నీసుద్దిన్
బిమ్మటమనవిఁ జేసెదఁ
బ్రుమ్మిన పెనుబత్తిఁ దనర - 'రాము'ని తోడన్. ౭౫

ఉ॥ తీవర పాటుతో బయలు -
దేరి నినుం గొనివచ్చు ప్రముచ్చునున్
గావర మూఁచముట్టుగ న -
ణంచి నినున్ గొని పోఁగలండు సు
గ్రీవుఁడు గట్టి పట్టు దలఁ -
గీల్కొనె సందియ మింత లేదు నా
కేవిత మానవాలొకటి -
యిమ్మనఁ బ్రమ్మిన సంతసమ్మునన్. ౭౬

కం॥ తలమానిక మొసఁగుచు నా
తల రాముని యడుగు దమ్ముఁ దవులుకొనన్ మ్రొ
క్కులు సెల్లించితి ననుమీ
వలఁ జెఱఁబడు పక్కిఁ జూడవలదా! యనుమా! ౭౭

గీ॥ 'లక్ష్మణు'నిఁ బలుమారు త - లంచి తెలియ
కాడినందుకుఁ బ్రాఁచితి - మందె నను
దానిఁ దలఁపక కాపాడఁ - దగు నటంచు
మఱి మఱియుఁ బల్కుమన్న ల - క్ష్మణుని తోడ ౭౮

మ॥ అనినన్ 'సీతకు' వంగి కేల్మోడుపు లె-
న్నైనన్ బురాయించి దీ
వనలందిమ్మని వేఁడి వీడుకొని పో-
వన్ ద్రోవలో హాసుతో
టను బన్నం బొనరింప రక్కసులు వెం-
టన్ వచ్చినన్ 'జంబుమా
లిని బోరన్ దునుమాడి 'యక్షయు'ని బ-
ల్మిం ద్రుంచి మొండాడినన్. ౭౯

ఉ॥ అంత 'బ్రహ్మాస్త్రం' డడ్డి యిటు-
లారడి చెయ్యల నాటతోట యం
దంతటఁ బాడుచేసితివి-
యద్దిర ! నిన్నెవఁడంపెఁ జేఁతలి
ట్లింతయుఁ జేయ నెవ్వఁడవొ !
యెట్లిటువచ్చితొ ? యేరిబంటవో !
యింత నెఱుంగఁ గోర్కెఁ గల-
దిద్ది నిబద్ది గఁజెప్పుమా ? బదుల్ ౮౦

గీ॥ 'హనుమ' యందురు పేరు 'రాము'నికి లెంక
గాలిచూలిని 'సీత' నక్కఱ కొలంది
వెదుక వచ్చితి నీకఁ జద-గొదలఁ బొదలు
లంకకును జేసికిద్ది వాలకమె. యనిన ౮౧

గీ॥ వీనిఁ మనతేని కడ నిలఁ - బెట్టు మనుచుఁ
బలికినఁ బ్రహస్తునకు బదుల్ _ పలుకకప్పుడ
తోడుకొని పోయి 'రనుమను' _ దొర, కనుఁగొని
చింత నిప్పు కనుల్ దెఱ _ చి యిటులనియె _ ౮౨

గీ॥ కోఁతిగా! యెవ్వఁడంపె నీ_కు దొర యెవఁడు?
యేమి పని కయి వచ్చితి; వేమి నెగ్గ?
నిన్నిపుడ చంప నీకు ది - క్కున్నదటర!
యొడలు కాపాడు కొనుమని _ యుఱిమి చూడ ౮౩

కం॥ నావిని గాలి కొమారుఁడు,
రావణ! నా పేరు _ 'హనుమ' రాముని బంటన్
నీ వివర మెఱుఁగ వచ్చితిఁ
గావలమును వీడి యింక _ గద్దియ దిగరా! ౮౪

సీ॥ మూఁడూళ్ళ నొకసారి _ మున్మరముత్రిగఁ గాల్చు
వినువాఁక మోపరి _ విల్లుఁద్రుంచెఁ
దోకనిఁ జట్టి య _ ట్టాఁకఁ బెట్టిన 'వాలి'
నొక కోలతో వేసి _ యుక్కడంచె
ముయ్యేడు ఱేడులఁ - బుట మార్చు 'పరశురా
ము'ని గరువమ్మెల్లఁ _ బోఁగడంచె
'ఖరుఁడు' 'దూషణుఁడు' నీ_కయి పోరఁ బదునాల్గు
వేవురఁ జటికలోఁ బీచమడఁచె

గీ॥ పిన్నతనమునఁ దబిసుల - జిన్నమోమెఁ
దండ్రి యానతి నడవుల - దారిఁ బట్టె
నీవ కాదెల జగము లే-నియును నిలువ
నోటమిని లేని 'రాము'ని - దీటుఁ గలరె! ౮౫

గీ॥ నట్టడవి నొంటిదగు రాచ - పట్టి 'సీత'
దొడ్డ సన్యాసి వేసాన - దొంగలించి
తెచ్చితివి మగతనమ్ములం - తియును లేక
దొంగ చాటు తనమ్మెంత - దోసమనిన! ౮౬

చం॥ కనకన నిప్పురవ్వ లొలు -
కన్ కనుదోయిని బాలుఁ జూచి మం
కును టకటొంకు బొంకరిని -
క్రోఁతికిఁ దోకకు నూనె గుడ్డలన్
బెనిచి రగిల్చి పంపుఁడిఁక -
వేల్పులు గెల్పులుఁ బ్రోతురేమొ? యీ
తనిఁ గనుఁగొండటంచును, బ -
దాబదగా ముదలించి నంతటన్. ౮౭

చం॥ 'హనుమ'ని తోక యన్నటుల -
హన్మనితోకకు బట్ట చుట్టి ని
ప్పును రగిలించి నూనె యిడి -
ముక్కిడి రక్కసు లంత వీదులన్

గన్గొను దారి యియ్యదని -
కాలిన తోక నడింటి చూరులో
గొనకొని త్రిప్పి కప్పుచు ర -
గుల్కొనఁ జేసెను సందు గొందులున్. ౮౮

చం॥ అది! యిది! యంచుఁ బల్క నగు -
నా! తగునా! నగరుల్ బదిం
బదిగను నూరు నంతయును -
బగ్గము పాడొనరించి యెందు బె
ట్టిదమగు బూది కుప్పలుఁ బె -
ఠీల్మని తాల్వగులంగ నివ్వటిన్
గదురఁగ నెందుఁ గన్గొనినఁ -
గాల్పుల యేడ్పులుఁ గూడినంతటన్ ౮౯

చం॥ వెనుకకు వచ్చి యక్కడలి -
విన్నపముం బొనరించి 'రాము' పా
జ్జను దయివార మ్రొక్కి తను -
సల్పిన కారియమున్ దలంచి టీ
వ్వునఁ జెనుదెంచె నుర్విడిని -
బోవు దుమారము తీరు యుప్పర
మ్మునన 'హనుమంతుఁ' డాతనికి -
మోడ్పుకయిర్ జేతఁ గూర్చి రందఱున్. ౯౦

గీ॥ 'జాంబవంతుఁడు' మొదలగు – సకులు క్రోఁతు
లెల్ల 'మధువన' మును జేరి – కొల్లఁగొట్టి
తనివిఁ దీరంగఁ బండ్లెల్లఁ – దిని యుదుటున
నల్లనల్లనఁ 'గిష్కింధ' – కరిగి రంత ౬౧

కం॥ అందఱు నొకచో గుంపుగ
సందర ముప్పొంగు మాడ్కి – జేతపడి డెందం
బందున సంతస మిబ్బడిఁ
బొందుచు నా 'రాముఁ' జూడఁ–బోయిరి బత్తిన్. ౬౨

గద్దెము – ఆ॥ వె॥ అలఁతి వెలితి లేక – యంతట నీవయి
వెలుఁగులకును వెలుఁగుఁ – గలుగఁ జేసి
ముగితి కొఱకు బూత – ముల బొమ్మలాడింతు
వాటకాని సాటి – పూటకాఁపు. ౬౩

రామకత

ఆఱవపాలు

(యుద్ధకాండము) 1-వ భాగము.

క॥ నీవున్నావని లేవని
యేవో ? సందియము లెన్నియోఁ గలిగి జగం
బావిలపాటున గోల్పడె
దేవర ! నీయునికదెట్లు ! దెలియఁగ వలెనో ? ౧

క॥ 'సీతఁ'గల దచోట 'లంకను'
బూతమ్ముల నడుమ వేల్పు - బోటి వలెఁ సం
గాతపుఁ దలమూనిక మిది
గో ! తెచ్చితి నాస నావి - కొఱకొఱ నుండెన్. ౨

క॥ తిండిని నీరును నిద్దుర
నొండెఱుఁగక 'రామ'యనుచు - నును రోముకొనెన్
మొండి బ్రదుకీడ్చి యసరల
గండారులఁ బులుల లేడి - కైవడి నలఁగెఁ. 3

క॥ ఇఁక కొన్ని గడెలు నిన్నుఁ జూ
డక యునికిన్ బానముండు - టయ ! యరిది కటా !
ఒక కొన్ని నిముసములు ద
ప్పక పోవక మసల నేమి ? - పాటిలునో కదా ! ౪

కం॥ అనఁ దలమానికముం గై
కొని కనఁబడె నెన్నినాళ్ళ - కో! చెలి, నేఁజే
సిన దోసమేమి ? కంటికిఁ
గనఁబడ విన్నాళ్ళు నేఁడుఁ గనఁ బడితెటులో ౫

కం॥ పెను తలఁపు వెంటఁ దలఁపె
చ్చిన ముచ్చిరు రాముఁజూచి - చెడు తఱి పోయెన్,
గనుక నిఁక వగవఁ దగదని
మనవిని బొనరించి రచటి - మంతిరులెల్లన్. ౬

కం॥ 'హనుమంతుఁ' డెల్ల కతలను
వినిచిన 'రాముం' డెలర్చి - వెంబడి వగపుం
గొనఁ బిమ్మట 'సుగ్రీవుఁడు'
కనుఁగొని యూరార్పఁ జాలి - కడ కిట్లనియెన్. ౭

కం॥ 'హనుమంతుఁ' డెంత వాఁడని
కొనియాడుదు నితఁడు సేయు - గొప్పగు మేల్ సె
ప్పనగునె ? సంద్రము దాటిన
మొనగాఁడితఁ డొకఁడుఁ దప్ప - బువినిం గలఁడే ? ౮

గీ॥ ఇతఁడు నమ్మిన బంటు నా - కెంతయేని
నయిన దయినది యిఁక లంక - కరిగి 'సీతఁ'
దెచ్చుకొను టొప్పటంచుఁ దా_తీవరించి
జంపు తన మేలటంచు హెచ్చరిక సేయ. ౯

మ॥ అనినన్ 'రాము'ని తీవరంపు నుడి బి-
ట్టాలించి 'సుగ్రీవుఁ డి
ట్లనియెన్ దేవర యాన మేరకిపుడే-
యైనన్ సరే లంకమీఁ
దను దండెత్తఁ గలాఁడఁ గాలరుల మం-
దల్ మందలున్ జేర్చి నె
క్కొని నేడెబ్బది రెండు వెల్లువల గ-
గ్గోలెత్త లంకన్ బజేల్. ౧౦

కం॥ మఱునాఁటి వేఁకువను మం
తిరులన్ బడవాళ్ళఁ బిలిచి - తెగబడి తేపే
దురమునకు వెడల నానతిఁ
బఱపుండని పలికితేడు - పయనం బయినన్. ౧౧

కం॥ మంతిరుల నసర తేడిటు
మంతనములు సేయ పొంకె - మాటాడెను దా
సొంతపనుల్ నెగ్గుట కది
యంతయు 'రాము'ని గుఱించి యఱమఱికకునై ౧౨

కం॥ కని విని తలఁపని పని నే
డొనగూడెఁ గనుఁడు క్రోతి - యొక్కఁడు నీర్వా
మిని దాటి 'లంకఁ' జొచ్చుట
యును, గాకసరలను బలిమి - నూటాడించెన్. ౧౩

గీ॥ తెంక యొక్కండె కాల్చె నీ - 'లంక' నెల్ల
'ఖరుఁడు' మున్నగు నుక్కర - క్కసులుసురులు
వదలి రేఁక నెన్ని కీడులో - వఱలె మీరు
దీని తుది మొదలెల్ల గుర్తింపవలయు ౧౪

గీ॥ క్రొత్త యెత్తుగడన్ దల - కొని మెలంగ
గెలుపు సిడమెత్తి దెసలాచి - నిలుప వలయుఁ
గానఁ దలపోసి మనుగడఁ - గడచేను వెర
వును గడింపుఁ డటంచు 'రా - వణుఁడు' పలుక ౧౫

కం॥ ఎనిమిది వలఁతుల జేడులు
నినుఁ గొలువఁగ 'నింద్రజిత్తు' నీకొడుకగుటన్
పెను సందియమా? మఱియిటు
వెను బఱవఁగ నగునె? యెదురు-బీరముఁ గలదా?

కం॥ మానిసు లిరువురు క్రోఁతుల
తో నేతెంచినఁ గలంగి - తొందర పడనే
లా! నిబ్బరపున్మదిఁ దో
డ్తో నుసురులుఁ బాయఁ జేయు-దుము గదబలిమిన్.

కం॥ ఇటు పెక్కు తెఱంగుల న
చ్చటి ప్రెగ్గడ లెల్లఁ బలుకు - సంబర మింపై
పొటమరిలన్ 'రావణుఁ' డ
ప్పటపున్ బరవసము దిటవు-బలకాయించెన్. ౧౮

గీ॥ రచ్చనుండు 'విభీషణుం' డిచ్చకమ్ము
పెచ్చరిల్లుటఁ గని యిటు - ప్రెగ్గడులకుఁ
బలుక దరమమె! తెలిసి దబ్బఱలు వలుకఁ
గట్టి కుడుపదె! యెవరినేన్ - గలుచే దనము ౧౯

కం॥ తప్పులు మనయెడఁ గలిగియు
నొప్పుగ జెగడించుటిద్ది - యును నాయమె! నీ
తప్పొప్పు కొనియు నోమఁగఁ
దప్పక వేఁడు కొనుటెంతో - దరమం బన్నా! ౨౦

కం॥ అని పలికిన 'రావణుఁ' డ
గ్గిని నేయిం బోయు చాయఁ - గింకిరి పాటుం
గొని 'కుంభకర్ణు' బిలిపిం
చిన వాఁడును నాయమరసి - చెప్పిన మీఁదన్ ౨౧

ఆ।వె॥ చేదు కాయలాయెఁ - జెప్పిన మాటలు
'రావణు'నకుఁ బనికి - రానివాయె,
నని యెఱింగి తమ్ముఁ డౌదల నూఁపె నీ
యిచ్చ సేయు మనుచు - హెచ్చరించె. ౨౨

చం॥ అపుడు 'విభీషణుండు' సని
యన్న మొగమ్మయి నాయమెంతో! నే
రుపు మెయిఁ బల్కినన్ వినవు -
రొచ్చు మదిం దలఁగింపఁ బోవు గో

రవుఁ జెయిదమ్మలుఙ్ విడవు -
'రాముఁడు' దేవరయంచుఁ బల్కి నీ
వెపుడయినన్ మదిన్ దలఁప -
పెద్దతనమ్మది సుమ్మ 'రావణా' ౨౩

ఉ॥ పెక్కు తెఱంగులిట్లు మది -
బీటలు వాఱు తలంపు లన్నకున్
మ్రొక్కుచుఁ దెల్పినన్ వినక -
మోఱకుఁడంతట గద్దె దూఁకి న
ల్దిక్కుల నార్చుచున్ గుదియఁ -
ద్రిప్పుచుఁ గెవ్వన, నవ్విభీషణున్
ద్రొక్కుచు ఱొమ్ముపైఁ గినుక -
తోఁ బుసకొట్టుచుఁ గాలఁ దన్నినన్, ౨౪

గీ॥ అటఁ 'బ్రహస్తు'నిఁ బిలిచి వీ-డన్న నెదిరి
పరుసములు నాడెఁ గాననా - వలికి నెట్టుఁ
డంచు నానతి యిడీన వాఁ-డట్లొనర్చెఁ
గొలువును 'విభీషణుఁడు' వీడి - వెలికి వెలగె, ౨౫

గీ॥ తల్లి 'కైకసి'కీ మాట - లెల్లఁ జెప్ప
నామె 'విశ్వవసుండు' ము - న్నానతి నిడె
నన్ని రాబోవు కతలెల్ల - నాడె ననిన
దల్లి యానఁ గొడుకు 'రాము' - దరిని జేరె, ౨౬

మ॥ మదిలోనన్ దలపోసె 'రాము'
దరియన్ మన్నించునో? లేక బె
ట్టిదుఁడౌ 'రావణుఁ' దమ్ముఁడంచు గినుకన్ -
డీల్పాటుఁ గావించునో
యెది యెట్లైనను 'రాముఁ' డీసరుఁడె తా -
నిర్లించునే? ప్రేముడిన్
గదురన్ రమ్మని చేరఁ జీరి యెదలోఁ -
గాపాడఁడే! చూడఁడే! ౨౭

గీ॥ శ్రోతులార! యనుంగు సం - గాతులార!
నన్నుఁ జేకొనుఁడయ్య! మా - యన్న చేతఁ
ద్రోపువడి నేను 'రాముఁ' జే - రుగడ కొఱకు
గాచినాఁడను దెస లేక - వేచినాఁడ ౨౮

కం॥ పేరు 'విభీషణుఁడ'ను జెలి
కారమ్మున వచ్చినాఁడఁ - గాని యొకింతేన్
నేరను బగఁ బలుకుండ్రిక
మీ 'రాముని' తోడ మేలి - మిన్ గయిసేయన్. ౨౯

గీ॥ అనిన వెనువెంటఁ గొందఱి - య్యాదియు దొంగ
వేసమని దోసమెంతో! క - వ్వింపఁ గొంద
రొడయనికి విన్నవింత మె - య్యెడల మంచి
దంచు 'రాము'నితోఁ - జెప్పి - నంత గొంత 30

కం॥ వినినది తడవుగఁ దటుకునఁ
జేనుఁడు 'విభీషణు'ని తోడఁ - జేను దెండని ప
ల్కిన 'రాము' నాన నొక తి
మ్మన బోయిఁ 'విభీషణు' సు-మాళింపు లెదన్. 3౧

గీ॥ 'రాము' నానతి యూయెను - రమ్మటంచు
సుగముతో రాకఁ గోరి ప-ల్కఁగ 'విభీష
ణుండు' మెల్లఁగఁ జేరి క-న్నులుఁజెమర్ప
నేలఁ జాఁగిలఁబడి చెంగ - నాలు చేసి. 3౨

కం॥ బత్తిమెయి 'రాము' నడుగుల
నొత్తుచుఁ గను లద్దుకొనుచు - నొసపరి నుడి బి
ట్టెత్తరమున బలికిన గని
యొత్తిలి 'రాముండు' వలికె-నూఱట పలుకుల్. 33

కం॥ చేరగడ యంచుఁ గోరిన
వారినిఁ బ్రోచుటయు రాచ - పాడి సుమా! నీ
వారీ యందఱుఁ బెఱ లిట
లేరని మది వెఱపుఁదక్కి - లెస్సగ మనుమీం! 3౪

కం॥ అని దీవెన ప్రాల్వోసిన
పెను సంబర మంది యా 'వి-భీషణుఁ' డెంతోఁ
జేనవుగ 'రాముని కడనుం
డెను మంతిరి వోలె నెంత - నేస్తమమరెనో? 3౫

కం॥ ఇది యిటులుండఁగ 'సుగ్రీ -
వు' దరికి 'రావణుఁ'డు బంపెఁ - బొంపిరివో నె
మ్మదిది 'రాయబారి' 'శుకునిన్'
జడ గొంద మది గుదురు పాటుఁ జెందని కతనన్. ౩౬

గీ॥ 'వాలి' కొమరుండు "నంగదు" - పాలికరిగి
'శుకుఁడు' 'రావణుఁ' డిట్లు పలుకుమటంచు
మోడ్పుఁ గేలమరించి మున్ముందు నిలిచి
పలికెఁ గర్జమ్ము తీరు చొప్పడు తెఱంగు ౩౭

ఉ॥ వాలికి నాకు నేస్తమొక -
పట్టున గిట్టుటఁ బట్టి నీవు నా
పాలి సఖుండ వింకఁ బగ -
వారగు మానిసు లేడ? చెల్మికిన్
జాలరు, 'రాము'నిన్ విడిచి -
చేయ్యన నన్ గనుమట్లుఁ గానిచోఁ
వీలగు నొక్క- 'లంకఁ' జొర -
వెన్నుఁడు బమ్మయు నీసరుండు నేన్. ౩౮

ఉ॥ ఇట్టులు జెప్పి పంపె నవి -
యొట్టెదురగ 'శుకుఁ'డాడఁ గ్రోఁతు లి
ట్టట్టని పట్టి కొట్టి వెఱపందఁగఁ
జేసిన 'రాయబారి' ని

ట్టట్లొనరించు టేమి ? పరువంబని
'రాముని' మొఱ్ఱ వెట్టినఁగ
బట్టుగ 'రాము' నాన విడు-
వంబడుఁ గ్రోతుల జేసి కిట్లనున్. ౩౯

కం॥ 'రావణుఁ' డంపఁగ 'సుగ్రీ
వా! వచ్చితి నంచు రాయ - బారము విని 'సు-
గ్రీవుఁడు' బదులిట్లనె ? మీ
'రావణు'తో నను మటంచు - రాజీ - మాటల్ ౪౦

మ॥ తొలుతన్ 'సీతను' దెచ్చి 'రాము' నడుగున్-
దోయిన్ జోహార్లిచ్చి య
గ్గలపుం బొందిక నప్పగించు నెడ లం-
కన్ దాటి మీ జేనితోఁ
గలనన్ గండు మగంటిమిన్ నెఱపి చే-
కొన్ బోర రానేల ? నీ
వెలమిన్ బల్కుమ నాదు మాట లని యొం-
తే 'రాముఁ' డోముండు దుదిన్ ౪౧

కం॥ అని చెప్పినంత - సుగ్రీ -
వుని మాటలఁ బట్టి 'శుకుఁడు' - బుఱ్ఱునఁ జేని 'రా-
వణు'తో నున్నది యున్న
ట్లనియెన్ జేడలుకఁ దొలఁక-నటమట పడియెన్. ౪౨

కం॥ ఇది యిటు లుండఁగ 'రాముఁడు'
మది దప్పి తలంపొకండు - మల్లామడివై
తుదిఁ దీర్మానించుకొనెన్
బదపడి తాఁ జేయఁ బూను - పని నెగ్గింపన్ ౪౩

ఆ॥వె॥ దప్పి దగ్గఱనక - తరలించుకొని తెచ్చి
సంద్రమందు వేయు - చంద్రు గాని
కోట్ల కొలఁది క్రోఁతి గుంపు పనుల్ తుది
బూది సేయు జన్న - ముగను మాట ౪౪

కం॥ కడకేమి తెచ్చి వేసిన
బడిబడి దిగమ్రింగ సాగె - బలు చేఁపలు బ
ల్విడి 'రావణు' కట్టడి న
ట్టెడ నెగ్గనదెట్టు లటమ - టింపాయెఁ దుదిన్ ౪౫

మ॥ ఎదియో! గొప్ప కడంకఁ దీర్చు కొఱకెం - తే
దబ్బ సెజ్జ బరుం
డఁ దలంపుం గొని నిట్టుపాసమున ను -
డ్డాడించియున్ సంద్రమ
య్యదనం దించుక మిన్న కున్న మదియం -
దల్కన్ బురాయింప బె
ల్లిదపుఁ రోసము పోసరింప నిటుప -
ల్కెన్ 'రాముఁ' డుంకింపుచున్. ౪౬

ఉ॥ విల్లిదిగో! యలుంగులవె -
వేగిరమే యిటు తెమ్ము, సంద్రపుం
ద్రుళ్ళడఁగింతు నెంతకును -
దోఁకపుఁ దాలిమిఁ బూనినంత నం
పిల్లి పరాయి వానివలె -
వెంబరవిత్తుగఁ జూడసాగె నా
బల్లిద మెట్టిదో? యెఱుక -
పడ్డపుడేని నిజ మ్మెఱింగెదుర్. ౪౭

గీ॥ మెత్తగా నున్నఁ బందయు - మొత్తఁబూను
నన్న సామెత బలె నోర్మి - నడఁగి యుండ
లెక్కచేయఁడు విల్లు నే! - డెక్కు వెట్టి
పొగరడంచెద నేటు లేక - బెగడిపాఱ. ౪౮

మ॥ అనినన్ వెంటనె విల్లు నమ్ము లివిగో -
యన్నా! యటంచీయఁ దో
డనె, యల్లెన్ సవరించి యగ్గి చిలుకల్ -
తక్కించు మ్రోయించి వే
సిన నల్దిక్కుల నిప్పు రవ్వ లురియున్ -
జేజే హసాదంచు మే
లోకని నల్లైట్టైదురన్ నిలంబడియు
మ్రొక్కుల్ గూర్చి సంద్రంబనెన్. ౪౯

మ॥ కడలిం గల్గిన నెల్ల బూతములు నీ -
కాకొండెఁ గంగారునన్
జెడియెన్ బాఁప జేగమ్ము దాని కిరవై -
చెన్నొందు తామేలు డీ
ల్పడి తార్మారయి క్రిందు మీఁదు తిరిగెన్ -
బ్రాఁపింత లేకున్కి బి
ట్టుడికెన్ నీరు, సెగల్ పొగల్ మిగుల
నెంతోఁ జిచ్చు దేల్పాటునన్. ౫౦

శా॥ నీపైఁ గట్టిద నట్టిడన్ నిలుపుమె -
న్నో వేసినన్ మోసి నీ
మూపుం బెట్టిన యట్టు తేలికగ 'రా -
ముం'డన్నఁ బ్రాయేఋనుఱ్
మీఁపల్కుం దొలిపల్కు తీరు విని నె -
మ్మిం గర్జముం గూర్తు నన్
గాపాడంగదె! తొంటి నేర ముడుపం -
గారాదె! యోనా దొరా! ౫౧

గీ॥ అట్టిడను 'విశ్వకర్మ'కు - సనుఁగు కొడుకు
'నలుని' చేతను గట్టింప - వలయు - నెగ్గు
నంచుఁ గలుముల జవరాలి - యబ్బ పలికె
బత్తి చిగురెత్తు డెందంపు - టెత్తరమున - ౫౨

కం॥ నాపయిఁ గట్టిన వంతెన
యేపయిఁ లంకకును బోవ - నేర్పఱతును మీ
కేపాటి కీడు మూడదు
పోపొమ్మని సెలవొసంగఁ - బోదు నటన్నన్. ౫౩

ఉ॥ నావిని యయ్యకోల్వ డసి -
నన్ 'రతనమ్ములపంట' 'రాముఁడున్'
దీవెన లిచ్చి పంపెను బదింబదిగా
మల ద్రిమ్మరీంద్ర - సు
గ్రీవుఁడు హెచ్చరించి యని -
కిన్ గదలించిన నీటి కుప్పకున్
గ్రేవ నొకింత నిల్చి గిడి -
గిళ్ళుఁ బొనర్చి తలంచి దేవరన్. ౫౪

శా॥ జాలున్ అప్పలుఁ జెట్టు గుట్టలును సం -
ద్రంబందు నువ్వొత్తు కెం
గేలన్ మొత్తము నెత్తి మొత్తి ననుగా -
నీ! పెద్ద తెప్పల్వలెన్
దేలాడన్ గదలాడ సాగె నటుపైఁ -
దెం దేఁపలై క్రోఁతుల
వ్వాలిన్ జంపిన జోడు నానఁ గొని పో -
వం బూని నారయ్యెడన్. ౫౫

కం॥ తలఁపునఁ దోఁచిన యువి చే
తుల కందిన యువియుఁ గనుల - తోఁ గనునవియున్
వలఁగొని కొని ప్రాయేణునఁ
జిలాపలన్ విసరి రెల్ల - చెట్టుంబట్టుల్ - ౫౬

కం॥ తెం దెప్పలుగా విసరిన
సందరమున జెట్టు పుట్ట - చెట్టు లవెల్లన్
గెందమ్ముల కొలనుం బలె
నందముగాఁ జూపఱులకు - నగపడె మిగులన్. ౫౭

కం॥ తలగాము వదలు చేందురు
వలెఁ గసటును బాయు - చాగి - వలెఁ గడలిని గ్రోఁ
తుల వెల్లువ దాటించెను
బళిరా! 'సుగ్రీవుఁ' నాన - బల్లిదము ? కదా! ౫౮

కం॥ చెట్టుం ద్రిమ్మరులను గని
పెట్టుటకై 'రావణుండు' వేగులఁ బంపెన్
పట్టుగ 'శుక - సారణు' లా
గుట్టుం దెలిసికొనఁ జేరఁ - గూరిరి కడలిన్. ౫౯

కం॥ అటమట వేసముఁ గొని తట
పట మలద్రిమ్మరులఁ జేరి - వారల కిటుక
ప్పుట మెఱుఁగు తఱి 'విభీషణుఁ'
డటుఁగని 'రాము' కడకనిపె - నచ్చెరు వెచ్చెన్. ౬౦

కం॥ 'రావణుఁ' డంపిన వేగుల
మావితమున బట్టి తెచ్చి - రే నేరములన్
గావింప మనుచు వేఁడినఁ
బ్రావ మదిన్ 'రాముఁ'డోమి పంపెను వారిన్ ౬౧

కం॥ పగవాఁడొకచోఁ జిక్కిన
తెగ నఱుకక విడచుటెంత - తేగము 'రాముం'
డగచాట్లఁ బొందియునుదను
తెగటార్చెడి వారిఁ బ్రోచి - తీరెను బళిరా ౬౨

కం॥ విడిచినదే చాలని ప
ర్విడి రూపిరిఁబీల్చుటకును - వెఱపడి 'లంకఁ'
జెడి బ్రదికితిమని చేరిరి
యొడయని కడ నిల్లు పల్కి - రువ్వెత్తు మదిఁ, ౬౩

గీ॥ సామి! మేమేమి చెప్పఁగా - లేము 'రాము'
బరవసమ్మీన నెగఁబెట్టు - పసిఁడిగట్టు
కనికరంపు బిడారు చా_గపుఁగొటారు
తాలిమికిఁ దావు మంచి గొ-నాల ప్రోవు- ౬౪

కం॥ సత సంద్రమ్ముల నొకటిగ
జతపడి ముబ్బడి నొనర్చ - సరియగు మదికిన్
గుతిలపడు దండుఁగనఁ బో
రితమున నవ్వాని గెల్తు - రే! వేలుపులేన్ ౬౫

కం॥ లెక్కింప వీలుపడదా
పెక్కువ యెకిరింత గుంపు-పెంపుం దెంపుల్
నిక్క మెటుబల్కుదుము, దల
తిక్కయి మది(దప్పి లెక్క(దేల్చుట కగునా? ౬౬

కం॥ అని పలికిన విని 'రావణు(
డనె' వేగులతోడ మీర-లా పగతుని నె
క్కొని కొండాడుదు రి(క(బోం
డని తిట్టి 'మహోదరున్' న-య్యమ్మున బిలిచెన్ ౬౭

కం॥ జెరిగిన వేగుల కతలుం
బరికింప(గ(బగఱ(బొగడు-వారైరి యి(కన్
సరియైన కోటికానిని
సరగున గొని తెమ్ము నీప-సన్ గను(గొందుల్. ౬౮

కం॥ అన 'శార్దూలుం' డను వే
గును దోడ్కొని వచ్చె(గొలువు-కూటము(జేరన్
గను(గొని రావణు(డిట్లని
యెను' క్రో(తుల దండదెంతో - యెఱి(గి మఱలుమ

కం॥ తొర(బోయి యిచట నున్నటు
సరగున రమ్మంచు(బలికి - జేతనపడెన్ దా
మరు కోల్తల కగ్గంబయి
కర(గిన 'రావణు(డు' 'సీత'-కై పయనించెన్. ౭౦

గీ॥ ఏలుబడి మంత్రనమ్ము లెన్నొ నెఱుంగుఁ
గాని వలకాని గుఱిఁదప్పి కడవలేదు
'రావణుని' కెన్ని నేర్పు లేర్పడిన నేమి?
బూదిలో సేయు పన్నీరు పోల్కిఁ గాదె! ౭౧

ఉ॥ క్రోఁతుల మూఁకతో నెదిరి-
కోల్పొనరించుట 'రాముఁ' డెంచియో
క్రోఁతులచేనిఁ ద్రుంచి మఱి-
కొమ్మనెఱకమ్ముల నొంప 'లక్ష్మణుం
డా' తలఁబాఱె సంద్రమున-
కావలఁ జేరఁగఁ బోయి మున్గెనో?
సీత! యిఁకేటి 'రాముఁ'డిఁకఁ-
జేకొనుమా యను కాఱు కూఁతలన్. ౭౨

మ॥ విలునమ్ముల్ వలకేల 'రాము' సిరమున్-
వేఱొక్కటన్ మాయ చేఁ
తలఁ గప్పించి యశోకమందుఁ గల 'సీ-
తన్' జూడ నేతెంచె మొ
క్కలుఁడా రక్కసుఁడద్ది 'సీత' గని చీ
కాకొందె దబ్బాటునన్
దలఁకన్, నేఁడని 'రాము'నిం గెలిచితిన్-
గన్గొండి దే మొండెమున్, ౭౩

కం॥ అని వెఱపుఁ బఱపు రవళిని
బెను రక్కసుఁ డఱవ - 'సీత' - వెఱఁగొంది కనుం
గొనల జడివానఁ గురియఁగఁ
బొనుపడి యేడుపులును బెడ - బొబ్బలు వెట్టెన్. ౭౪

శా॥ ఓసామీ! కడతేరినావె!
ననునీమాటార్పకెళ్లేగితో
కౌసల్యత యెటుల్ వగం బొగులునో?
కైకమ్మ యుప్పొంగులే
కాసున్ జేయని పానమేటికిదె!
నిన్ - గాంచంగ నేవత్తుఁ బే
రాసంచున్ మను బ్రుంగు 'రాము'తల డా
యం జేరి బిట్టేడ్చుచున్ ౭౫

కం॥ తల మోదుకొనుచు వేసలి
చిలాపలగఁ గనుల నీరు - చేరల దిగ దూఁ
కలి యలఁదురి వందురి బి
ట్టలసి సొలసి వ్రస్సి క్రుస్సి-యలజడి పడినన్. ౭౬

కం॥ విల్లమ్ముల్లుఁ దల మొండెము
లెల్ల కనంబడక పోవు - కెఱిఁగి వెఱపు ఱం
పిల్లిన బిమ్మిటి 'సీత'కు
నల్లన నెఱిఁగించె 'సరమ' యట బూటకముల్. ౭౭

కం॥ ఇది రక్కసమాయలు న
మ్మఁ దగదు 'సీతమ్మ!' యేల - మది చెడి వగలన్
బొందలాడ వలవదని నె
మ్మది నచ్చిన తీరుఁ జెప్పి - మచ్చికఁ గూర్చెన్. ౭౮

చం॥ కడలికిఁ బిల్లకాల్వయగు నె
కా - యెకి నంతరు లెంతయుండు 'రా
ముఁ డసర యిర్వురొట్టులగుఁబో!
యివి మాయలటంచుఁ బల్కి - బి
ట్టుడుకుచు 'సీత' యా'సరమ' -
కొక్కెడ రక్కెస మాయలన్ని యే
ర్పడఁ గని రమ్మటన్న నది -
గ్రక్కున బోయి యెఱింగి చెప్పినన్ ౭౯

కం॥ మదిఁ గుడురుపాటుఁ గొని యే
చిదగొదఁ గాసంత లేక - చెదరిన గుండెన్
బదనిచ్చి 'రామ' మంతర
ముదిలకొనన్ మాటు ప్రోయు-చుండెను జెవులన్.

కం॥ జడివాన కురిసి వెలిసిన
వడువున గన్నీరు నిలిచె - వడఁకు మెయిన్ గ
న్పడెఁ గుదిరిక, నెమ్మదిఁ గో
ల్పడి సుడివడి యడలుచుండె - వాడుక మేరన్. ౮౧

కం॥ వేగుల తోడఁ 'బ్రహస్తుఁడు'
రాగానే దాటు కాన - రావణుఁడిడెఁ దో
డ్తోఁ గదలి పుర మొనర్పఁగ -
జాగు నొనర్ప వలదంచు - సడి సన్న నిడెన్ ౮౨

కం॥ అట్టి యెడ 'మాల్యవంతుఁడు'
గట్టి తలంపూని యితవుఁ - గై సేయు మదిన్
బట్టుదలిం గొని 'రావణు'
నెట్టెదురన్ జేరి మ్రొక్కి - యిట్లాడె; దొరా! ౮౩

కం॥ తన సత్తి యెదిరి బలుపును
గనుఁగొని జేగడింప మేలుఁ - గలుగును గాదే
నొనగూడదు గెలుపిది తెలి
సిన యొళవరి దెసల నసముఁ - జేకొనుటసదే! ౮౪

కం॥ నీసొమ్ములు నీకెటు ల
ట్లే సుమి! పెఱవారి వారి-యిమ్మగు సొమ్ముల్
వీసమ్మైని గడింపమి
దోసమ్మగు నిందు నందుఁ దోఁపవు సుగముల్. ౮౫

సీ॥ ఎల్ల విద్దెల నేరిచి - మెల్ల నేమ
కముల నడవడి సొరిదిమై - కలిగె నేని
వాని కెందు నలంతి లో - టేని రాదు
యిదియు గుర్తింప వలెఁ జుమ్మ! యేలుబడిని ౮౬

కం॥ దరమము సెడె నీవలనన్
దరమం బెట్టులైనఁ బెంపఁ - దగు నా 'రాముం'
డరయఁగఁ బుట్టుట యిందుల
కొఱకే; యిఁకనైన వాని - గుర్తెఱుఁగఁ దగున్. ౮౭

కం॥ అని తానేర్చిన నాయము
లను బూసం గ్రుచ్చినట్టు - లం బలికిన 'రా
వణుఁడు' విని వినని యనువున
బనిగొని కూర్చుండె 'మాల్య-వంతుఁడు వెడలెన్. ౮౮

గీ॥ ఆ 'విభీషణు' ప్రెగ్గడ - లందెబందె
లగుచు 'రాము'ని కడకేగి - మిగులఁ బొగడి
'రావణుఁడు' మోహరించి దు - రమ్మొనర్ప
వచ్చునని హెచ్చరించి ర-వ్వలకుఁ జెనిరి ౮౯

కం॥ చేవమెయి 'రావణుఁడు' 'సు -
గ్రీవుని లోఁగుట్టెఱింగి - క్రేఁటుంగొని కన్
జేవురుఁ గొలఁకులఁ గినుకన్
గ్రేవలఁ బ్రాపింప వచ్చెఁ - గ్రేడించు మదిన్. ౯౦

కం॥ హోరాహోరిగ నెసలికఁ
బోరిరి తమ బలుపు నిలుపుఁ బొంకము బింకం
బేరాళము నేరిమితన
మారయ బెబ్బులులవోలె - నార్భాటమునన్. ౯౧

ఆ॥ వె॥ అలసి సొలసి సొమ్మ - సిలి యిమ్ముఁదప్పి కం
దువ యడంగి క్రుంగి - త్రుంగి బ్రుంగి
మొదటినాఁటి బవర-మున వీఁడుఁ జేరిరి
వేర మెత్తు మది హుషారు తోడ — ౨

గీ॥ 'అంగదు'ని జేరఁజీరి నె-య్యమున 'రాముఁ'
డాడె 'రావణు'తో నిట్టు - లాడు మనుచు
రచ్చఁ జేచ్చుటో! యిఁక బుద్ధి - వచ్చెననుచు
'సీత' నిచ్చుటో! యే యొండు - సేయవలయు — ౩

కం॥ అన వినువీడకిఁ జేని చే
ప్పున 'రావణు' కొలువుకూట - మున వ్రాలి తటా
లున నొక పలుకాడెను 'రా
వణ' నేవచ్చితిని 'రాయ - బారము' సలుపన్. — ౪

మ॥ నలు సంద్రంబులతోఁ జుట్టి నిను వె
న్నాటున్ గగుర్పాటుమై
వెలలం ద్రిప్పిన జోదు వాలి కొడుకన్ -
బేరంగదుండంద్రు నీ
కొలువుం జొచ్చితి రచ్చ కిచ్చేపడుటో -
కొండాడి మా'రాము' హ
జ్జల 'సీత'మ్మను దెచ్చి పెట్టి మనవిన్ -
సైరింపఁగా వేఁడెదో? — ౫

కం॥ ఏ యొకటి చెప్పు మిప్పుడ
నాయము గుర్తించి చేసి - నన్ దేవర ! మేల్
సేయును సీతో 'రాముం'
డీయనువున జెప్పుమంచు - నిటు ముద లిడియెన్. ౯౬

మ॥ కడఁకన్ బోరిత మాడి చచ్చుటో !
యటుల్ - కాదేని నాతప్పు లి
ప్పుడ సైరింపుము బుద్ధి వచ్చెనని నా -
ముందుంచి సీతన్ గడున్
గిడిగిళ్ళన్ బొనరించుటో ? యొకటి కో -
రిక్కన్ దీర్చు కొమ్మంచు బ
ల్విడి మాటాడుట లేక పల్కుమని చె -
ప్పెన్ 'రాముఁ' డో 'రావణా!' ౯౭

కం॥ ఆమాటన వాని పయిన్
మోమోటము మాని కన్ను బుస్సని కినుకన్
మోమంత కన్నులయి, యా
కామాటపు రక్కసుఁడు బ_గ బగ రవాళిన్ ౯౮

గీ॥ పండ్లుఁ బటఁపటఁ గొఱికి యు_ప్పరము వగుల
నఱచి యఁఱచేతు లొండొండ _నప్పళించి
పైకి దూఁకి గబాలున పంతగించి
కోఁతిగా ! నింత కెంత వా_కొంటి వోర ! ౯౯

చం॥ ఒకటికి రెండు సార్లు తని -
కొప్పమిఁ దెల్పుచు రాయబారి సేఁ
తకు నొక లోటు రాకుని క-
దాటున 'రాము'ని డగ్గఱించి వా
రికిఁ గల పోలుపొందు వివ-
రించె నెకాయొకి గుంపుఁగట్టి పో
రికిఁ జేతఁగూర్చ్చు రక్కసులు -
తెచ్చిన కింకిరి పాటు వాటిలన్. ౧౦౦

చం॥ కలిబిలి దూఁకి బాకులును -
కత్తులు కోలలు దోటె లీటెలన్
బలు నలుగుల్ కటారులును -
బల్లెములున్ జికటారులున్ గుదెల్
వలసిన వెల్లఁ దీసికొని,
వచ్చిరి రచ్చకు హెచ్చు జోదులా
యలవు చెలమ్ము ముబ్బడిగ -
నమ్ముల ద్రిమ్మరు లుమ్మలించుచున్. ౧౦౧

కం॥ ఓరంత ప్రొద్దొకింతయు
తీరుబడియు లేక పోరి తెగ తెంపు మదిన్
నూరులు వేల్ కాలరులున్
పాఱిరి జేముప్రోలి విందు - బంతిన్ గుడువన్. ౧౦౨

గీ॥ వొమ్మి బవరమ్ము జెరపి తో - డ్తోడఁ నింద్ర-
జిత్తు, మాయలకాఁడయి చేసెఁబోటు
తెట్టగిలి గుట్టగుట్టలై - మట్టుఁ బెట్టఁ
బడిన క్రోఁతులఁగని లక్ష్మ - ణుఁడుఁ గినిసిన ౧౦౩

గీ॥ ఓరిమిం జెప్పి రెల్లరా - పోరునందఁ
బాఁప టలుఁగుల బందాల - బన్నవడిరి
మైమఱపుఁ జూచి యుసురులు ప్రమందె ననుచు
'నింద్రజిత్తు' తనంతట - నింటికేగి, ౧౦౪

ఉ॥ పాఁప టలుంగు వేసి పగ -
వారిని జంపి తటంచు 'నింద్రజి-
త్తా'పయిఁ దండ్రితో ననిన -
యప్పుడెలర్చి బిరాన వెంక నో
కర్క-పున బంపి యా 'త్రిజట' యొద్దకు వే
బిలిపించి చెప్పె పే
రోపిక లేక 'సీతఁ' గొని -
యోటమిఁ జాటిన వారిఁ జూపుమా ౧౦౫

కం॥ అడియాస 'రాము' పై నిడి
నెడమడుగు నెడంద డిండి - యెడయికఁ గొని ప్రే
ముడి ననుఁ గొను 'సీత'ను వెం
బడిఁ గొని 'రాముఁ' జూపు-మా! 'త్రిజట' యనఁగ,

కం॥ ఈ నెవమున 'రాము'ని నెటు
లైనను జూడ నగు నంచు—నా—'రావణు' బి
ట్టానతి మేరకు 'సీత'ను
బూనికఁ గొనిపోయెఁ 'ద్రిజట' పొలుపారు మదిన్. ౧౦౭

చం॥ 'త్రిజట'యు 'సీతఁ' జేరి—యనిఁ—
    దెల్పిన 'రాము'నిఁ జూడుమంచు న
క్క—జముగఁ బల్కి— తీసికొని—
    గ్రక్కున బోయి కనుం గొనంగ నే
గజిబిజియై యలందురి వ—
    కావకలైన మదిన్ వనారిలెన్
నిజెముగఁ దెల్ప లేదని యె—
    నెమ్మది నెంచె వెలుంగులీనుటన్. ౧౦౮

గీ॥ అనద లెక్కిన వినుబండి - చేనదు ముందు
సొమ్మసిలి నేల వ్రాలిరి - దిమ్మతిరిగి
గాన నూపిరి యాడు చు—న్నయది యనుచు
నెమ్మదిని గూర్చె 'సీత'కు—నమ్మకమ్ము ౧౦౯

సీ॥ ఉరవడి వినువీధి—పఱతెంచు కెంజడల్—
    వదలి చూపలఁ జెదరు చుండ
పటికంపు దండ ల—ప్పటపు మెఱుంగులఁ
    వెన్నెలఁ గలిగి క—న్విందొనర్ప

నలకన కావిబొం_తల వెల్గు వలఁ కులఁ
సంజె కెం_జాయ దిసంతుఁ గొట్ట
వలకేలఁ 'గచ్ఛపి' పసిఁడి జిగా తేజఁ
మల(దిమ్మరులకు నె_మ్మది నెలర్ప

గీ॥ హరి! హరి! యను రవళి సందరపు టలల
సందడిని మందె మేలము _ దండడింప
'రాముఁ' గనుఁగొను పేరాస _ (పేముడింపఁ
దీరుబడిఁ జేసి కొని వచ్చె _ 'నారదుండు'_ ౧౮౩

కం॥ గారవమునఁ దగు పూజల
'నారదుఁ' గొనియాడి కొలిచి_నన్ గని యుక్తిన్
బేరుకొనిఁ దొల్లి నీకెస
లారిన 'గరుటాల వాని _ దగు సాయమునన్. ౧౧౧

మత్తకోకిల॥ పాఁప బందన లూడుఁ గావున _
వైళమే తలపోసినన్
(దోపడున్ సిలుఁగుల్ హుటాహుటిఁ_
దోన మార్తురఁ బోరిలో
దూఁపటిల్లఁగ సేయ వీలని _
తొందరించిన 'రాముఁ' డా
పాఁప మేఁపరి రాకఁ గోరిన _
వచ్చిమున్ నెఱవేర్చెనన్ ౧౧౨

కం॥ ప్రొద్దు పొడతెంచు నెడ నివ
మెద్దెసకో పోవు శేవ - నీబంధనముల్
తద్ద విడి పోయి యిరువుర
ముద్దుమొగమ్ములను నవ్వు-మొలకలు మొలిచెన్ ౧౧౩

కం॥ గాలికగు దూదిపింజల
పోలికఁ దెలిమోము పక్కి - పొడవు గఱులపెన్
గాలికిఁ జెట్టుకుఁ బుట్టకుఁ
దూలిరి నాగులకు దిక్కుఁ - దోఁపక తోత్రో ౧౧౪

కం॥ వేగుల వలనన్ విని యా
జోగులెటుల తేరిరిద్ది - చోద్దెంబని యెం
తే గరువ ముడిగి మై మై
మూగిరి మఱలన్ దురమ్ముఁ - బొనరించుటకై ౧౧౫

కం॥ ఉప్పరిగ నెక్కి రక్కసు
లప్పరువపు టసదుఁ జూచి-యబ్బురపడి వి
రెప్పగిదఁ జెత్తురని తలఁ
పొప్పమిఁ బలుమారు పలుకు-లొనరుపడఁగన్. ౧౧౬

సీ॥ పెక్కు ప్రముక్కడి రక్కసు - లుక్కుదక్కి
మడిసిరి 'యకంపనుండుఁ' ధూ - మ్రాక్షుఁ డవల
'నంగదు'ని చే 'మహాకాయుఁ' దంగదఁ బడె
'నీలుఁడు' ప్రహస్తునిం జంపి - నెగ్గెఁ బోర ౧౧౭

కం॥ పేరు(గల వార దెప్పుడో ?
పేరూరును జెప్పకుండ _ విడిచి రుసురులన్
నేరిచి బ్రదుకుట మేలని
పేరుకొన(గ నాలిమాట _ పెడ చెవి(బెట్టెన్. ౧౧౭

చం॥ వల(కుల తేండ్ల(బోనడ(చి _
వాసికి నెక్కిన నేను క్రో(తిమూ(
కలు(గల 'రాము' వే(డుకొన(_
గా మది(బుట్టదు వేల్పు తేదు నా
బలిమి గడించునో కొ్క ! తల _
వ్రా(త యదెట్లటులో నిజేమ్మ ! నే
కలన నొకింత పీడుదు నె !
క్రచ్చెఱ 'రాముని(' జంపి తీరుదున్. ౧౧౮

కం॥ వెఱవకు 'మండోదరి' యని
వెఱవేర్పడి పలికె మఱలి _ వెనుకకు(బంపన్
బురికొలిపె నామె యీగడు
సరి మాటను దాటలేక _ చే నె(దనదారిన్. ౧౨౦

కం॥ ఎక్కటి కయ్యా మొనర్ప(గ
రక్కసు తేడనికి వెడలె _ 'రాము'ని బంటౌ
యుక్కు మొనగాని 'హనుమను'
గ్రిక్కిఱిసి పెనంగొనంగ(_ గ్రేటున(బిలిచెన్. ౧౨౧

గీ॥ తోఁక జాడించి పొడవు చే_తులు విదిర్చి
మూతి బిగియించి వెడఁద ఱొ_మ్ము విదిలించి
అప్పళించుచుఁ జేతు ల_య్యారె! రమ్మ
టంచు 'రావణు' పైఁబడి_కొంచెపఱచె! ౧౨౨

గీ॥ వీఁడుగద! యింతచేసె నన్ వేఁడిపలుకు
వాఁడి పిడికిట పోటుల - ప్రక్కలింపఁ
గాళ్ళ వ్రేళ్ళను గోళ్ళను - కంప తోడుగు.
వడువు బెనఁగొని అక్క నా - పాలసు నట! ౧౨౩

గీ॥ ఇంతలో 'లక్ష్మణుండుఁ దా - నెదిరి యెడఁదఁ
బ్రిదిలి ప్రిదిలి రోసంపుఁ - గుదురు కదలి
గోరమగు పోరుఁగావించి - కుతిల పడఁగఁ
జేసి 'రావణుఁ' డచ్చోటు - వాసి చేనిన ౧౨౪

ఆ॥వె॥ 'రాముఁ' డెదిరి మొదట - 'రావణు'తో నని
సేయు టుడిగి యిట్లు - సెప్పఁ దొడఁగె
రావణా! జగమ్ము - లే, వచ్చి యడ్డిన
జావుఁదప్ప బ్రదుక లేవు నిజము ౧౨౫

కం॥ ఈరసమున నారసమును
బేరెము వాఱంగ నేసి - పెలుచం బయిపై
పేరలుగులు విడిచిన నవి
దూరి యెదన్ 'రావణుండు' దొట్రిల పడియెన్ ౧౨౬

ఉ॥ అన్నిటి కన్ని మాఱిడఁగ -
నంతఁ జివుక్కున లేచి యెంచె నేఁ
డన్నల! యెన్నియో? పెనఁగు -
లాట లొనర్చితి నెందఱెందఱో
సున్నితపున్ సరమ్ము లెద -
నూడిరి గాని యిదేమొ? 'రాము'చే
కొన్న-లకోరి వాఁడిమి కొ -
కొండెన గాదెటు పోల్చి చూచినన్. ౧౨౭

గీ॥ సేగిఁ బొందితి విలుసేరి - సేదఁదీరి
రమ్ము బవరమ్మున కటంచు 'రాము'ఁ డనిన
వినుకలిన్ 'రావణుఁడు' పోయె - వీటికపుడ
'కుంభకర్ణు'ని నిదుర మేల్కొలుప నెంచి ౧౨౮

గీ॥ రక్కసులఁ గొంత మంది నుక్కరుల మిగులఁ
బంచి నిద్దుర లేప నాసించి నంత
'కుంభకర్ణుఁడు' లేవఁ గ-క్కుటితిఁ దెలిపి
'సీతఁ' దెచ్చిన యది మొదల్ - సెప్పినంత- ౧౨౯

గీ॥ కొమ్మ ద్రిమ్మరులను జేతఁ-గూడి వచ్చె
'రాముఁ' డసికెంక పిల్లాక - 'రావణుండు'
నిన్ను మేల్కొల్పి తోడుకొని తొరతొరగ
రమ్మటంచాన సుమి యని - రక్కసులన! ౧౩౦

ఉ॥ వెంటనె! 'కుంభకర్ణు' డిది –
విఁగడపుం బని యం చెఱింగి లో
నంటిన నివ్వెఱన్ దలఁపు –
లన్నకుఁ జెప్పఁ గడంగి పోయి వా
ల్గంటిని 'సీతఁ' నెందు కొఱ
కై యిటుఁ దెచ్చితి తప్పటంచు ము
క్కంటికి జోడు 'రాముఁ'డని
కచ్చితపుం బలుకాడి నంతటన్ ౧౩౧

కం॥ చెడి పోవు వార లెన్నఁడుఁ
బెడ బుద్ధులుఁ గాక! మంచి – విందురె? దివ్వెన్
గాడి గబ్బు మూరుకొన వీ
ల్వడ నటు బ్రదుకాస లేని – వానికి పోలెన్. ౧౩౨

మ॥ ఎటులేన్ దమ్ముని 'కుంభకర్ణు' నితవెం –
తేఁ దోసిరాజోట మి
క్కుటమౌ బేటముఁ జాటి లోఁగొని యనిన్ –
గోల్కొంటకై లేపి పం
పుట కాసించినఁ రావణుం డటుల త –
ప్పుందారిఁ ద్రొక్కించి య
క్కటికం బించుక లేక 'రాము' నెదురన్ –
గయ్యానికిం బంపినన్ ౧౩౩

ఆ॥వె॥ కుండ చెవుల వాఁడు – గొప్ప బొజ్జఁ గలాఁడు
మంపు నిదుర కాఁడు – మత్తి కాఁడు
నేస్తు బలిమి వాఁడు – నేతెంచెఁ బోటున
కుదుటు కలిమి చెలిమిఁ – బొదలు చుండ ! ౧౩౪

మ॥ మదిలో 'రాము'ని యందు బత్తి మెఱయన్ –
మల్లాటఁ బోటొగ్గి క
ట్టెదురన్ డీకొని మోహరించె నపుడెం –
తేఁ జూచి 'రాముం' డహో
గుండె తాల్పుంబలె వచ్చు వాని కెదురై –
క్రొవ్వాఁడి తూపుల్ పదిం
బదిగా నేసిన నీడఁ బోక తుమురై –
వ్రయ్యన్ బదుల్ వేసినన్. ౧౩౫

ఉ॥ ఆఁకలిఁ గొన్న సింగమటు –
లామెస రేగి తటానఁ బైపయిం
దూఁకినఁ జిత్త జెల్లువలెఁ
దూపులు వేసిన హుంకరించి య
ట్టాఁక నెదిర్చి నిల్చిన బి –
రాన లకోరి నొకండుఁ దీసి పె
న్వ్రేఁక సదల్చి వేసిన ఖ –
ణిల్లని దిక్కులుఁ బిక్కటిల్లఁగన్. ౧౩౬

కం॥ వానికి బదులట్టిపి యెం
తో నిబ్బర మబ్బి వేయు - చుండిన యెడఁ దో
ర్డో నూరు తునియలై పడ
బోణీగా విడిచెఁ గ్రొత్త - ములుకు బిరాన౯. ౧౩౭

కం॥ ఓహరి సాహరిగా హో
రా హోరి పెనంగి కడకు - రామునిచే హే
మాహేమి 'కుంభకర్ణుం'
డాహా! యుసురెడలి బవర - మందే పడియెన్. ౧౩౮

కం॥ 'దేవాంతకుఁడు' 'నరాంతకుఁ'
డా వెనుక౯ వచ్చి రటమ - హాపార్శ్వుం
డా వెంబడి 'నతికాయుఁడు'
ప్రోవయి పొలదిండ్లు పెద్ద - ముట్టడిఁ జేయన్. ౧౩౯

గీ॥ 'హనుమ'చే ముగ్గు ఱింక'ల - క్ష్మణుని చేతఁ
జచ్చె 'నతికాయుఁ' డవల ల - క్ష్మణుని మీఁది
కింద్రజి త్తేగుదెంచె దీ - టెన్నరాని
మాయవేసాల రెండవ - మాటు ననికి ౧౪౦

గీ॥ కోర్కు - లొడఁగూడ బమ్మ చే - కొన్న బలిమి
కతన గరువమ్ము పొంది ర - క్కసుల జోదు
'లక్ష్మణు'ని యందు నలవు చే - లమ్ముఁ జూపి
సొమ్మ పడఁజేసె జెంట క - య్యమ్ము నంద. ౧౪౧

కం॥ నాఁటి దురమ్మున గడవఁగఁ
బోటరులుం జాల రంత-పోటు మగటిమిన్
మేటిల్లె 'నింద్రజిత్తున'
కాటక్కరి చెయ్వి లోరుల-కగ్గంబగునా! ౧౪౨

కం॥ మల్లదిమ్మరులం దొక్కఁడు
వెలికిన్ గలికమున కైన - వెదుకఁ గనఁబడం
డలపున సొలపున గొలుపున
పలపలనై తలఁపు వెంటఁ-బరువెత్తి రటన్. ౧౪౩

గీ॥ చేయఁ దగు పని యిప్పుడెట్లు-సేయ నగున
టంచుఁ బెద్దలు మంతన-మాడి నిచ్చ
యించి రొక 'హనుమంతుఁడే' - యీపని నెఱ
వేర్పఁ గలఁడని యేర్పాటు-తీర్పుఁ జేసి- ౧౪౪

కం॥ 'హనుమంతుని' గొనియాడఁగ
వినిఱి వ్వన నెగిరి మొగులు విరిపొద దాటం
గను మందుతీవెకొండం
గని యడిగిన నద్ది యుడ్డు - గా మోటుకొనెన్. ౧౪౫

ఆ॥వె॥ 'కరణు'లున్న గట్టుఁ - గదలించు కొనివచ్చి
పఱుగువాఱి తెల్ల - వారు సరికి
'హనుము' తెచ్చి యిచ్చె - నంద తేకతమున
సంతసించి యుబ్బి - గంతు లిడఁగ- ౧౪౬

ఆ॥ వె॥ గాలిమూలి తెచ్చు - గట్టుపై గాలికిఁ
జొక్కు- గిక్కు- దక్కి- నిక్కి- తక్కు-
పనులు సేయఁ గడఁగి_రనువున 'లక్ష్మణుఁ'
మేన మేలుఁగూరి, మిండఁడయ్యె - ౧౪౭

ఉ॥ ఆపయిఁ బై పయిన్ దగిలి -
రక్కరమై పొలదిండ్లు పోరఁ దెం
దేపలు చెట్టుపట్టుల న-
దేపనిగాఁ బొలియింపఁ గ్రోఁతు లొ
క్కొక్కపున జుట్టుఁబట్టి తల -
లూపుచుఁ గాలను చేత మొత్తుచున్
గోపున దూఁకి పోరి సెల -
గో! సెలగో! యని బొబ్బ లెట్టుచున్. ౧౪౮

కం॥ వచ్చిన వారి మిగుల్పక
పచ్చడి మెదుకులుగఁ బంచ - బంగాళముగా
బచ్చెముపాడుగ నసిలో
విచ్చెలవిడి గెడపి రపుడ_విరివిగఁ బగఱన్. ౧౪౯

కం॥ బలియురు 'కుంభ - నికుంభులు'
పొలిసిరి 'సుగ్రీవు' చేత - బుజేముల సత్తుం
గల 'హనుమ' చేతఁదక్కిన
పొలదిండులు రాముచేతఁబొడ వడఁగి రహో! ౧౫౦

మ॥ జగముల్ క్రుంగు తఱిన్ జముం డెటుల కన్ -
సారింప వీల్గాక బి
ట్టగు తేజంగొని 'యింద్రజిత్తు' యనిసే
యన్ వచ్చెఁ దిమ్మన్న లే
వగ నిల్వోపక పాఱిపోక వెఱఁగూ -
ర్పన్ దొట్టి పెన్ సోఁకుమూఁ
క గుమిన్ దాఁకి బుజమ్ము తీట దులుపం -
గాఁ గోరి యుద్ధాడుచున్. ౧౪౧

ఉ॥ అంతట 'లక్ష్మణుం -
డెదిరి యాదరబాదర విల్లునెత్తి శే
రింతలతో లకోరిఁ గొని -
ఱిచ్చవడన్ మది నాటినన్ బరా
కింతయు లేక తోఁడనె స-
యింపఁగ రాక కలంగి బ్రుంగి నూ
రింతలు వాఁడి ముల్కు లెల
యించి తటాలున డగ్గఱించినన్, ౧౪౨

కం॥ మలపట్టు 'లింద్రజిత్తును'
గలనన్ గరవాఁడి తూఁపు - గములేసిన ని
చ్చలమున నెదురొడ్డి చూ
పలఁ దల శొక దారిఁ బట్టి - పర్విరి పెలుచేన్. ౧౪౩

కం॥ దారిబడి వెడలు వడువున
బోరితమున నెదుర జోదుఁబోడ గన నటుల
వ్వారిగఁ గ్రోఁతులఁ జంపెను
దూరుం దుండెములుగాఁగఁ-దోడ్తో నసరల్ ౧౫౪

కం॥ అత్తఱి నెక్కటి కయ్యపు
టొత్తిడి నొండొరులు పోరి-రువ్వెత్తున వా
రొత్తరపు బలిమి నంపఱ
చిత్తడి మునిఁగిన తెఱలగు-చీకాకయినన్. ౧౫౫

గీ॥ 'లక్ష్మణుం' - డింద్రజిత్తు'ను - లావు కలిమి
పోటు సరిదీటుగాఁ జాట-నోటు పడిన
వాఁడొకండును లేమ నా-బవర మెల్ల
వల్ల కాఁడాయె-నెత్తురు-బఱదలాయె ౧౫౬

కం॥ ఆ 'యింద్రజిత్తు' పెక్కగు
నాయిదముల తోడఁ గూడి - యరదమ్ము పయిన్
ఆయిత్తంబయి దురమును
జేయ బయల్వెఱసెఁ బగఱఁ - జెండాడంగన్. ౧౫౭

కం॥ అది మూఁడవ నాఁటి దుర
మ్మదిరో! యని పగతులెల్ల - ర్రబంపఁడగా
ముదిజొన్న కోయు నటు పగ
నుదిల కొనన్ బగఱ నెల్ల-నూటాడించెన్. ౧౫౮

కం॥ వెఱఁ గొలుపు 'నింద్రజిత్తుని'
బరవసమును జూచి గుండె-బ్రద్దలగుడు ని
బ్బర మబ్బక కొండలకును
బరువు లిడిరి యేమిచెప్ప - వలె! దిమ్మన్నల్ ౧౫౯

ఆ॥వె॥ త్రోవ వెంట గెల్వు - తోఁ గూడి పయ్యెర
కుట్టుపోలె నట్టు - గొట్టులేక
పట్టినదియు నుదిరి పసిఁడియై చేముట్టి
నట్టిదెల్ల ముత్తె - మై తనర్చె ౧౬౦

ఉ॥ మాయల 'యింద్రజిత్తు', మఱుమాయలఁ
జేయుచు 'సీతఁ' బోలు రూ
పే యమరించి పట్టుకొని -
యేడ్తెఱ 'రాము' నెడాట మందు హా!
హా! యని కాలు కూఁతలిడి -
యందఱు నివ్వెఱఁ జూచుచుండఁ గో
క్కో! యని గొంతుఁగోసె నటఁ -
గ్రోఁతులు హాయని పిచ్చలింపఁగన్. ౧౬౧

మ॥ 'హనుమంతుం'డది చూచి బెగ్గడిలి హా!
హా! యంచు వాపోయి, రా
మునికిం జెప్పిన పెన్వగం బొగిలి యో-
ర్పున్ వీడి బిట్టేడ్చె, ల

తృణుఁ' డున్ దోఁడనె 'సీత'కుం గలుగు క్రా-
కన్ విన్కి- సైరింప లే
కను దోర్లాడెను 'రాము' నద్దుకవ సో
కన్ మేను బెన్ వంతలన్ ౧౬౨

కం॥ అట్టితఱిన్ 'రాముం' డిటు
లిట్టులపున్ మదిఁ దలంచె - నెవ్వఁడు నెవ్వన్
దట్టాడు వాఁడు వేసవి
పట్టుల నేరులటు క్రుస్సి - వ్రస్సి యడంగున్. ౧౬౩

కం॥ పలుబడి పోయి యడవుల
పాలయి ప్రోయాలు పెఱుకు_వసపడియుసురుల్
గోలువడఁ జూచి మిన్నక
గోలవలెన్ బ్రదుక వలసెఁ-గొన కేమందున్ ౧౬౪

కం॥ అని పెక్కు తెఱంగులఁ గుం
దును బొంద 'విభీషణుండుఁ_దోడ్తో' 'రాముం'
గని 'మాయ - సీతఁ' దెగటా
ర్చె నటంచు నిజమ్ముఁ దెలిసి_చెచ్చెరఁ బలికెన్. ౧౬౫

కం॥ ముప్పొక్కటి రానున్నది
చెప్పునను 'నికుంభిల' యను - జన్నము సేయన్
జొప్పడెను 'మేఘనాదుఁడు'
తప్పక యద్దాని మాన్పఁ - దగు నెట్లయినన్. ౧౬౬

కం॥ అది నెఱవేరిన వానికి
మొదలార్పన్ నీక గాదు – ముమ్మొనవేల్పుం
దుదిదాఁక నోర్వఁ డిమ్మెయిఁ
గదల వలయు వ్రేల్మి నెట్లొ – కడ తేర్పంగన్. ౧౬౭

మ॥ అనినన్ దోడన, 'లక్ష్మణుండు' చనెఁ గ–
య్యం బన్నఁ గాల్దువ్వి యి
వ్వన నీలుల్ గవయుల్ సుషేణు హనుమల్–
బోరాడ సాయమ్ముఁ దో
డ్కొని జన్నం బొనరించు తావునకుఁ దో –
డ్తోఁ బోటుఁ బాటింప ర
మ్మని పిల్వన్ విని మేఘనాదుఁ డెటుసే –
యన్ లేక పోరాడినన్. ౧౬౮

గీ॥ కంటి కగపడు వారి ము–క్కలుగ నఱకి
దారి కడ్డిన వారి బి–ద్దమ్మొనర్చి
బిట్టెదిర్చిన వారిఱం – పిల్లఁ దునిమి
దురములో నింద్రజిత్తుమా – ర్తుర నడంచె ౧౬౯

గీ॥ 'లక్ష్మణుఁడు – మేఘనాదుఁడు – లావు కలిమి
బలిమి పోరాడి పోరాడి – యెలమి దక్కి
కొమ్మ ద్రిమ్మరు లెల్లయుఁ – గోలువడఁగఁ
జేసి తుది 'లక్ష్మణుని చేతఁ – జిక్కువడియె, ౧౭౦

కం॥ పిడుగుల జడివానం బలె
నెడపక విడివడక తొడుగు - లినుమడి విడువన్
గెడగూడె గెల్వ 'లక్ష్మణుఁ'
డడరెన్ మఱి 'యింద్రజిత్తు' నడఁగెన్ ముడిగెన్. ౧౭౧

ఆ॥వె॥ పగఱ గుండెగాల - మగు 'మేఘనాదు' చా
వునకు 'రావణుండు' - మూలముట్టు
వనట 'జిలికి గుండె - పగిలి చచ్చిన యంత
పాటుఁబడియెఁ బెద్ద - లోటు వడియె. ౧౭౨

చం॥ కొడుకిటు చచ్చినంతట
ది - గుల్వాడి యక్కసుఁ బట్టలేక ప
ర్వడి మును 'సీతఁ' జంపినది
పెల్లగు బొంకగుఁ గాని నేఁడిదే
మడియఁగఁ జేసెదంచు మది -
మాలిమి మేలిమి మాలి తూలుచున్
విడివడు తూపు వోలెఁ గను -
వేమరునన్ బయలావులించుచున్. ౧౭3

మ॥ వలకేలన్ బిడిబాకుఁ గైకొని యడే -
పర్వెత్తు విడ్డూరపున్
బాలదిండిం గని 'సీత' నేలకొరగెన్ -
మున్ముందు నీవిట్లైని

చ్చెలు నేలన్ బొరలాడు దంచు తలఁపున్-
సారింప రోసమ్ముగ్ర రూ
పాలయఁక్ గట్టెదురం గనంబడియె నెం-
తో ! గోరపుం జేతలన్. ౧౭౪

కం॥ ఇటుఁదలఁచె 'సీత' యిచ్చోట
నటమట పడి కడవ రాని - యంగదఁ బడిగ్రు
గ్గుట కంటె నితనిచేఁ జే
చ్చుట యెంతయొ ? మేలటంచు-సుడి బడి తలఁచెన్.

కం॥ ఇఁక రాఁగల పుట్టువునం
దగు పోటు మగఁడు 'రాముఁ - డని నెమ్మదిలోఁ
దగు విసువాసమ్మున బి
ట్టుగ సొమ్మం దగిలి యిటున - టుల్ కదలక యే ౧౭౬

మ॥ పడియుండం గని చుట్టు రక్కసలు పెన్-
వంతన్ బురాయింప నే
కడిమిన్ పీడ్వడి 'రావణుండె' యెదురం-
గా సత్తి లేమిన్ గదుం
గదు నొవ్వందుటచే 'సుపార్శ్వుఁ' డెదురన్ -
గన్గొంట వెన్వెంటనే
యడిగెన్ 'రావణు' తోడ, జోదు లిటుసే -
యన్ న్యాయమే నావుఁడున్ ౧౭౭

చం॥ కొడు కనిఁ జెచ్చెనంచు నిటు -
గోలను జెంపఁగఁ దెంపుఁ బూను పై
య్యెడలను జూడఁ గ్రొమ్మగటి -
మేఁ గలదేని దురమ్మొనర్చి నీ
కొడుకును జెంపువానిఁ దలఁ -
గోయుము సేయుము బీరపుం బనుల్
వెడగయి యిట్టి సేఁతఁ దలపెట్టిన
నిన్ను జగమ్ము మెచ్చునే? ౧౭౮

చం॥ బరవస ముండెనేనిఁ బగ -
వాని పయిం జెయిచేసి కొమ్ము నే
ర్తెఱఁ బగఁదీర్చు కొమ్మటుల -
తేకువ పోకడఁ బెట్టి యూఱకే
పిఱికి తనాన నాండ్రఁ దల -
బీకన కాయలు సేయ నాయమే
బిరుదు మగల్ సయింప రిది -
వీడుటఁ పాడి యటంచుఁ బల్కెనన్. ౧౭౯

ఆ॥వె॥ తెలిని తెప్పఱిల్లి - తెఱపిలో మఱపేది
యింటిదారిఁ బట్టి - కంటగించు
నెడఁదఁ దొంటి పౌజు - నిట్లని బాసాడె
బెట్టిదంపు టాన - పట్టుఁబట్టి ౧౮౦

ఉ॥ పోయిన దెల్లఁబోయె నిఁకఁ -
బోటరి మేటుల తొంటి దండు వా
రీయెడ దొడ్డసత్తిఁ గను -
పించి చెలమ్మను మించి క్రోఁతులన్
బాయని 'రామ-లక్ష్మణుల'
బల్మి మెయిన్ దెగటార్చి రండు మీ
మీ యుఱవున్ గడించు కొని -
మేలిమి తాలిమిఁ జూపి పోరుఁడీ ౧౮౧

ఆ।వె॥ అసర తేని యాన - యయినంతటఁ దమంత
మూల లష్కరెల్ల - బుజేము లొక్క-
మాఁడు నగుచుఁ జేనిరి - పోటున కెగబడి
దొమ్మి పోర వారు - క్రుమ్ములాడ ! ౧౮౨

కం॥ ఇరువాగు లిట్లు తెడపక
పిరుదివియక మగతనమ్ము - పెంపెనసీ సరా
సరి ముందున కుఱుకుచు వీ
సర వోవక నడుముఁ గట్టి- జెగడ మొనర్పన్. ౧౮౩

ఉ॥ 'రాము'ని యంపకోల సెక -
రాఁజుకొనన్ మును 'లంక' నద్దెసల్
ప్రామి మిడుంగురుల్ సెదర -
బల్విడి వోలె సెగల్ పొగల్ రగు

లోఁ— మునుముట్ట నంతిపురి-
    గోలలు పచ్వాలు వెట్ట జోదుల
ప్డే మెయి దిక్కుఁ దోఁప కెదు-
    రెక్కిరి వాగుల మీనులంబలెన్. ౧౮౪

గీ॥ క్రోఁతి తేండ్ల చేతి - గ్రుద్దులాటకు లోఁగి
మూల సోఁకు మూఁక - ముచ్చ్యముడిగె
కడకు బ్రదుకువారుఁ - గాళ్ళకు బుద్ధిని
సెప్పినారు దారిఁ - దప్పినారు. ౧౮౫

గద్దెము - కం॥ తిగ కంటి వేసమున. నీ
    జెగ ముబ్బునడంచు పనికిఁ - జాలిన నునికిన్
    దగఁ జేయ వెన్నుఁ డున్నాఁ
    డిఁగ నీయానతియె నెగ్గు - నెన్నండుఁ బబూఁ. ౧౮౬

రామకథ

ఆ అవపాలు

(యుద్ధకాండము) 2-వ భాగము.

కం॥ బూతముల కెల్లఁ దల్లివి
యై తప్పిన కనికరమ్మె - నలఘియె - పొగడన్
నీతీరుఁ బోల్ప నీవగుఁ
గాత! మఱొండేది? ముజ్జె - గమ్ముల వెదుకన్ - ౧

కం॥ లంకం గలిగిన 'రావణు'
లెంకలు నంతిపురి సకులు - లెస్సగ 'రామున్'
బొంకము బింకము నెఱిఁగిరి
యింకన్ జేయునది లేక-యెఱుదిరి మదులన్. ౨

సీ॥ మలలే కదలివచ్చు - మాడ్కి నేన్గుల తోడఁ
దిమురార్పఁ దగు నర - దముల తోడ
నడకొండలను బోలు విడి కాలరుల తోడ
పయ్యెర కెన వారు - వముల తోడ
మాయురే! యనిపించు - నాయి దమ్ముల తోడ
నిమ్మైన పసిఁడి కై - క్కొమ్ము తోడ
గాలికి తెపతెపఁ గదలు జెండా తోడఁ
దఱుచగు బలు వాయి - దముల తోడ

గీ॥ రతనములఁ జెక్కు బంగారు - రవణములను
గలిగి మాఱట జెముడనఁగా వెలుంగు
పెక్కు రాణువ సిబ్బంది - పిక్కటిల్ల
రట్టు కలగుండు పడ వచ్చె - రావణుండు. 3

సీ॥ బమ్మ గ్రుడ్డులు నొక్క - పరి ముద్దగాఁ దేర్చి
దిగ్రమింగు గుదెతాల్పు - నగడు పఱచి
ముజ్జగమ్ముల మూల - ముట్టుగాఁ బడఁగొట్టు
తిగ కంటి వేల్పును - దెగడఁ జాలి
పానుల యుసురు లుప్పస మాకళింపంగఁ
సత్తిఁ జేకొను మిత్తిఁ - జేవుకఁ జేసి
'దక్షుని' జన్నమం - తయు బన్న మొనరించు
'వీరభద్రుని' బల్మి - వింగడించి

గీ॥ జగము నంగిట ముల్లయి - సాదువులకు
గుండెగాలమ్ముఁ బోలి క్రొం - గ్రొత్త వెఱపుఁ
గొలుపు మెయిఁ బూని తలపించు - బలుపుఁ గలిగి
రాణువను గూడి చేనుదెంచె - 'రావణుండు' ౪

కం॥ రెండవమా ఱనిఁ జేయఁగ
గండర గండఁడు జగాము - గంటిమి వచ్చెన్
రెండవ పెతరులసామి యు
తండన 'రావణుఁడు' 'రాము' - దరియం జొచ్చెన్. ౫

గీ॥ ఒండొరుల కఱకు చూపు లొండొండఁ దాఁకి
వాలు టంపఱ కంటెఁ గ్రొ-వ్వాఁడిఁ గూర్చి
చూపులా! తూపులా! యేవి! యెపుమీఁరి
ముందు ముందున నెమ్మన - సందడించె ౬

కం॥ వేసిన యలుఁగులు పొదిలోఁ
దీసిన ములుకులు మదింపుఁ దెంపుం బెంపున్
వీసర వోవక 'రావణు'
దూసి చేసెన్ వాన ముసురు దోఁచిన తేవన్ ౭

ఆ।వె॥ గాలివాన తీరు-కంటికిఁ దోఁపక
తీరుబాటు లేక - తెలుపిఁ గనక.
విడుచు కోలలకును - వెడలు లకోరుల
కలఁతి సందుఁబోక - కలను నిండె ౮

కం॥ రక్కస గుంపులు 'రాముని'
దిక్కై చేఁతలును దక్కి - దిక్కు- మొగములన్
జిక్కి నిలుచుండి చూచుట
అక్కులు దెగుపక్కు లట్లు - అచ్చి పడి రటన్ ౯

గీ॥ 'రామ' రావణు లిరువురా-రటము తోడ
కయ్యమొనరించి రెవ్వరుఁ-గాని మిగులు
లేక, యయ్యెడఁ గ్రోఁతుల-మూఁకజేసి
తో "విరూపాక్షుఁ" డెదిరించి- చావుఁగొనియె- ౧౦

గీ॥ అవల 'సున్మత్తు' జేసునింటి_కంపె బలియుఁ
డంగదుం డుద్దవిడి రేఁగి_యా_సుపార్శ్వుఁ
దిరిగిరానట్టి చోటికో_త్తరపు సత్తిఁ
జూపి పంపెను పగవారుఁ - జోద్దెమంద ౧౧

కం॥ కని విని యెఱుఁగని తలఁపున
కనువు పడని పోటూనర్ప_నబ్రంపడి మిం
టను వేల్పు లరసి యచ్చెరు
వునఁ గన్గవ మూయ లేక - పోయిరి మిగులన్ ౧౨

ఉ॥ 'రాము'నిఁ జిచ్చు టంపఱకు -
రక్కస మూఁకలు గచ్చులిచ్చుగాఁ
దీమస మేది, పాఱి రొక -
దిక్కని చెప్ప వసమ్మె గొట్రలై
వేమరు 'రావణుం' డెదిరి -
బీరము మీరి పదేసి తూపులా
'రాము'ని మేనిపైఁ బఱప -
'రాముఁ' డటుల్ పదునైదు వేసినన్. ౧౩

ఉ॥ కింకిరి పాటు నాటి మది -
కిన్ గొదలేని చేలమ్ముఁ గ్రమ్మి యి
ట్రింకులు నింకఁ గ్రోతి పదు -
పెల్ల దురమ్ముఁ దరమ్ముఁ గాక పె

న్వంకలు వాగులన్ బడిరి –
　　నద్రైసలంటుచు గట్టు ద్రిమ్మరుల్
సంకెలఁ దాలుకొన్నటు ప –
　　సన్ డిగజాఱిరి వీడి రోరిమిన్. ౧౪

ఉ॥ అంతట 'రావణుండు' పెర –
　　వారసి 'లక్ష్మణు' పైన నిండులా
వంతయుఁ జూపి 'సత్తి' నిడె –
　　నయ్యది క్రోఁతులమూఁక సోకి యిం
తింతలు సేసి దూసికొని –
　　యేడ్తెఱఁ లక్ష్మణు, ఱొమ్మ నాటినన్
మంతున కెక్కు పోటరి ! య –
　　మాంతము బిమ్మిటి నేల వ్రాలినన్. ౧౫

కం॥ అదిగని 'రాముం' డీసున
బదరి యలుంగు పయి నలుగుఁ – బఱపిన జిచ్చున్
జెదలదర వెంట నంటిన
బెదరి చెనెక్క 'రావణుండు' వెఱపుం గొలుపన్. ౧౬

గీ॥ నలువలంకుల నెప్పుడె – వ్వలను గనిన
'రాము' రూపును దేజుఁ గూ – ర్పుఁబడు నంప
గముల పోటులుఁ దప్ప నొ – క్కటియుఁ గాని
కంటికిం గానఁడయ్యె ర – క్కసున కపుడ ౧౭

క॥ ఎన్నో బవరమ్ములఁ జే
రెన్నికఁ గలనేను చూడ – నీమగటిమి నీ
క్రొన్నారసంపు వాఁడిమి
నన్నల! యెట్లోర్చు వాఁడ – నని వెను దిరిగెన్. ౧౮

క॥ 'రావణు' సకి – 'మండోదరి'
యా వెత గుర్తించి యేమి – యైనం బలుకం
గా వెర వారసి పోయెను
బ్రావగదా! సకియ ప్రెగడ – వలె మగని పనిన్. ౧౯

సీ॥ అట్టి తఱి మెల్ల మెల్లన – నండ దండఁ
జేరి 'మండోదరి' యితమ్ముఁ – జెప్పఁ బూని
డాఁగి దండము బెట్టి హె – చ్చరికఁ దొట్టి
మగఁడు 'రావణున'కు దర – మములు వలికె ౨౦

క॥ బేలవయి గోలవలె నివు
డాలము విడి తలఁపు లుడిగి 'యటు నిటు బోదం
బోలె మెలంగితి విట మగ
నాలిని గొని తెచ్చు నాఁటి – కది తలఁ పవాకో? ౨౧

చం॥ పెఱ సకులన్ గనన్ గసటు –
పెంచుననక్ గొని తెచ్చు దోసముం
బఱఁగిన నీకదెవ్వ రెటు –
బల్కిన నూఁకొను సైన లేని యొ

త్తరమగు మోహకంపు టెడఁదర్
విడఁజాలవు తోఁటి పుట్టువం
దొరసిన కర్జపుం బలఁకు –
లూరక పోవునె! పొందుఁ బాయునే? ౨౨

కం॥ జగమున నిను గెలువఁగ లే
క, గరాసులు నైరి వేల్పు – గము లట్టిఁడ వీ
వగ దిగులుఁ దగిలి రుసి బలె
వగ చెడి యిట్లుంట నగరె? పగతులు సామీ ౨౩

కం॥ 'రాముం' డీసరుఁడే యని
వేమారుం బలుక లేదె! వెఱపుఁ గొనక యా
సామి సకిఁ దెచ్చితివి, యి
మ్మా! మఱల నటంచుఁ బల్కనా! పలుతడవుల్. ౨౪

సీ॥ కాని పని యంచుఁ జెప్పిన – వాని నెల్ల
గాలఁదాఁచితి వవియిప్డు – కట్టికుడిపె
ద్రోసఁగు తెక తేర వదలునా! తోడుసుఁ 'గూర్చుఁ'
గాని తఱి నిత వేని యు – క్కళలు రాదు – ౨౫

కం॥ పలుమరు నీకడ దరమ
మ్ములు చెవిటికిఁ జెప్పినట్లు – బొందొడ గూర్పం
బలికియు వినమిని లాభము
పొలయక వితయయ్యెఁ గర్జములుఁ బొనుగు పడెన్.

ఆ॥ వె॥ పగఱఁ జంపు టొండెఁ_బగఱ చేఁ జచ్చుట
యొండె గాక ! బీరముడిగి మూల
ముడిగి యనద వోలె - నడఁగారు టిది యెల్లఁ
దొల్లి యసము గోట - గిల్లు టగును ౨౭

చం॥ అని యిటు పెక్కు వక్కణము -
లాడిన మాటిడ లేక మోముఁద్రి
ప్పి, నగరి లోని కేగి గెలు -
పే, తల పోసి తిరమ్ము డెందమం
దెనసిన సిగ్గు దట్టమయి, -
యెట్లయినన్ దనలావు కల్మి గె
ల్పును గొని రాక మాననని -
పొంపెసలారు తలంపు పెంపునన్ ౨౮

ఆ॥ వె॥ వానకారు మొయిలు_లో నొక్క తటి నిక్క
మెఱుపు వోలె రోస - మురవడించి
యున్న బలిమి కంటె - నువ్వెత్తు పగఁ గొని
'రాము' నెదుర వచ్చె - 'రావణుండు' ౨౯

కం॥ 'రావణు'ని వింట వదలం
గా వెడలిన 'సత్తి' వలనఁ - గలనం బడియెన్
లావు చెడి 'లక్ష్మణుండ'ర
చావుం గని 'రాముఁ' డవల-జేడిసి యిటు లనెన్ ౩౦

కం॥ అడవుల నిడుములఁ బడయుట
బడలుదునా? యాలి వీడి - వగ చెదనా? త
మ్ముఁడు సొమ్మసిలఁ గనుంగొని
సుడియుదునా? దిక్కు లేక - స్రుక్కుట దక్కన్. 3౧

ఆ॥వె॥ ప్రొద్దు వంగడంపుఁ బుట్టువు నేఁడిట్టు
చేవఁ దఱిఁగి కలనఁ- జిక్కుఁ బడియె
యిప్పుడేది? వెరవా! యెయ్యది తెరువెట్లు?
సేయువాఁడ మేలు-సేయు నెవఁడు? 3౨

కం॥ అని వనరి దవ్వు తలఁపుం
గొని క్రోఁతుల తేనిఁ జూచి-కొసకొక యుక్తిన్
విన వలతు ననిన 'రాముని'
కని ముదుసలి-జాంబవంతుఁ-డనువగు పలుకుల్. 33

కం॥ కలఁడుఁ గదా! 'హనుమంతుఁడు'
బలియుం డవ్వాని వలనఁ బని నెఱవేరున్
వెలలింపు మచేట 'కరణులుఁ'
గల మలకును బోయి వానిఁ గైగొని తేరన్. 3౪

కం॥ నావిని 'రాముఁడు' 'హనుమను'
రావించి కడంకఁ దెలిపి-రమ్మా! తొరగా
దేవలయుఁ 'గరణులను' బో
మ్మా వేవినదాఁక మసలు-టది కూడ దనన్. 3౫

మ॥ అడుగుల్ దోయి కుదించి నేల యును దూ-
యన్ మోపి కుప్పించి తా
మెడనిక్కించి మొగమ్మునెత్తి నిడుపై -
మెండైనిగారించిపెన్
సుడులంద్రిప్పెడి తోకయూకసముక -
చ్చల్ హెచ్చెఁబర్వెత్తెన
క్కడ వారందఱు సంబరంపు టెడఁదన్
గన్వొందుమై చూడఁగన్ ౩౬

కం॥ అనుమంతుఁ డెగురు నప్పుడ
కనఁబడె మఱు నిముస మందుఁ గంటికి నలుస
ట్టునయినఁ దోఁపక వినువీ
దిని జూడ నెఱుంగ నగునె? - తెలివరి కయినన్. ౩౭

కం॥ తన వంగడంపుఁ దేజటఁ
బానుపడ రక్కసుఁడు పోరె-పో! యని వగపుం
గొని ప్రొద్దుఁ గ్రుంకె నిరులును
బనుపడె వినువీది-నలుపు వన్నె వెలార్చెన్ ౩౮

ఆ॥వె॥ దవ్వు పోక వలన - దప్పిక పెల్లయి
యట్టు లిట్టుఁ జూడ - నచేట 'మాయ
దారి కాలనేమి; తబ మొనర్చుచునుండు
టరసి దూఁపునాపు నాసఁ బోవ ౩౯

కం॥ 'రావణు' పనుపున బన్నముఁ
గావింపం బూను కోన-కాఁపరిఁ గని సా
మీ ! వేఁడికోలొకటి వినఁ
గా వలతున్ దూఁపటిల్లి-కళవళ పడితిన్. ౪౦

చం॥ అనవిని 'కాలనేమి' బళి-
రా ! యిది రాముని కర్జమాట, నే
నును జెలికాఁడ నౌదును, గ-
నుంగొను మల్లదె మడ్గు దానిలో
ననువుగ నీరువట్టుడిపి-
యీవల రండన 'హన్మ' వేగిర
మ్మునదిగి నీరుఁ ద్రావు తఱి -
ముందఱ కాల్మొసలట్టె పట్టినన్ ౪౧

కం॥ వంచేన యని తెలిసి మొయిన్
గుంచించియుఁ గడుపు దూరు - కొని మఱి బలకా
యించి బయల్మెఱసిన నను
రుంచక పోఁ ద్రోయ మొసలి-యువిదగ మారెన్. ౪౨

గీ॥ 'ధాన్యమాలిని' యను వేల్పుఁ దలిరుఁ బోఁణి
మున్ను 'శాండిల్యు' తిట్టుచే బన్న పడుటఁ
దెలిపి యీ 'కాలనేమి' మా-యల బికారి
త్రుంచి నీ పని నెగ్గింప-నెంచు మనిన - ౪౩

కం॥ ‘మారీచు’నికి ననుంగుఁ గొ
మారుండగు ‘కాలనేమి’ – కడకుం జన వా-
డారసిఁ యుసురిడు మందిటఁ
గూరును నీవాజ్ఞే కాన్క – నొసఁగి కొనుమనన్. ౪౪

కం॥ పిడిగుద్దులతోఁ గానుక
నిడెద నటం చాడి జేముని – యింటికి విందుల
గుడువం బంచి వడిన్ బ
ర్విడె ‘ద్రోణముఁ గన్గొనంగ – వేగుం బోలెన్. ౪౫

కం॥ చేని చేని యుమ్మలఁ గని బ
త్తిని వలగొని వేఁడి కోలుఁ – దెలిపి పయనమై
తన వచ్చుదారిఁ బడు చెడు
గును విడివిడిగాఁ దలంపుఁ – గొని పలుమారుల్. ౪౬

కం॥ జరిగిన కత యంతయుఁ దా
నెఱిఁగించిన మిన్నకున్న – నిటు గాదనుచున్
బెఱికి యఱచేత నిడి చేను
సరికిన్ గాఁపరులు నెదిరి – జగడము సేయన్ ౪౭

ఆ॥ వె॥ వేల్పు పాటగాండ్రు – వెంటాడి ‘హనుమంతు’
నడుగు సాగనీయ – కడ్డుఁ దవిలి
గోరమైన పోర – దోరింప జేతపడ
వారినెల్ల నడచి – దారిఁ బట్టె ౪౮

సీ॥ 'మాల్యవంతుండు' 'రావణు' - మాటఁ బట్టి
'హనుమ' నడి సంద్రమందు ముందడ్డగింప
బరవసమ్మున నెక్కటి బవరమందు
'హనుమ' చేఁ జచ్చె - నింక నెట్లబ్బ? యనుచు ౪౯

కం॥ వేగిన పని చెడు నని కడు
వేగిరపడ మందుకొండ - వెలుతురుఁ దోఁచెన్
వేగుం బోక తెఱంగున
బాగరి 'రాముండు' ఱిచ్చె - పడి యడలు పడెన్ ౫౦

కం॥ చెంతం గల కాలరులా
వింత నిజే మ్మొఱఁగి కొంత - వినిపింప మదిన్
సంతసపడె 'రాముఁడు' - హను-
మంతుఁడుఁ గొనివచ్చె మందు-మల నపుడపుడే! ౫౧

ఆ॥వె॥ గాలి సోఁకి నంతఁ - గదలాడె 'లక్ష్మణుం'
డదిర! తేజుఁ గూరి - నిదుర నుండి
లేచు మాడ్కి వచ్చె - లెంకల యుసురులు
మఱలి వచ్చె బలిమి - గుఱుతు హెచ్చె- ౫౨

సీ॥ 'స్థూలజంఘుఁడు' 'హనుమ'పై - సూదుఁ గూడి
పోదుఁ గొట్టునటుల్ దుర - మ్మున గలంప
తారుమాఱయ్యెఁ బగఱవి - తాకుఁ జెంది
తుదకు 'హనుమంతు చే దెబ్బ - దోరి పడియె ౫౩

కం॥ తడి జొన్న లారఁ బోసిన
వడువున రిక్కలొడఁగూడె - బయలున రేరా
యడు వొడమెఁ, గోళ్ళుఁగూసెను
బడిబడి తెల్లగను దెల్లవారెఁ మిూరన్ ౫౪

గీ॥ అపుడ రక్కసయొజ్జ డాయంగఁ బిలిచి
'రావణుఁడు' మంతన మొనర్చె - 'రాము' గెలుచు
యుక్తి యొక్కటి చెప్పుమం - చొత్తి యొత్తి
'సుక్కురుఁడు' వ్రేల్మి సేయఁ దావక్కణించె ౫౫.

కం॥ నలువలఁకుల రక్కసులను
బలువిడి కాఁపుంచి సడ్డ - పడి యక్కఱ న
ర్మిలి నేలయఁడుగు జన్నము.
సలిపెను జిదగొదలు మదిని - సదమదమునకై ౫౬

కం॥ నేల దిగఁదలను జేసిన
వ్రేలిమి పొగలంత కంత - వినువీదిని బి
ట్టోలిం గ్రమ్మ 'విభీషణుఁ'
డాలోఁ గని 'రాము' చెంతఁ జేరి యిటులనెన్. ౫౭

ఆ॥వె॥ అన్ని యాసలుఁడిగి - యడియాస సుక్కురు
నాన నేలపాడు - నంద వ్రేల్మి
నూని చేయుపూన్కి - నునాన్చఁడు మాయన్న
బన్నపఱుప నిదియ - పట్టు మనకు ౫౮

ఆ॥ వె॥ గోటఁ బోవు దాని - గొడ్డలిచేఁ ద్రుంచ
నేల? వైళమేగి - యెట్టులైన
నది బజీతుఁ జేసి - నంతట్ల నెనలేని
మేలుఁ గలుగు నీడుఁ జాల తొలఁగు ౫౯

కం॥ ఆమాటలు విని నంతట
'రాముం' డఱుమటికెఁ గ్రోఁతి-రాణువఁ బంపన్
బ్రామినుకు లట్టి యానకు
నా మల్లదిమ్మరులు జెన్న - మటమట పఱుపన్ ౬౦

కం॥ చేనె నంగదుఁ డాదాటున
కును బడవాలగుట మెందు - కొని పౌఁజునకున్
మునుమున్న బఱపె జెన్న
మ్మును బన్నము సేయ గోర - పుం బోటాగ్గన్ ౬౧

కం॥ పట్టుదలఁ బూని వ్రేల్మిడి
నెట్టయినన్ నెగ్గు నట్టు - లిట్టలపు మదిన్
గట్టుప కాసయి చేసెడి
పట్టున "నంగదుని" దాడి-బలకాయించెన్ ౬౨

కం॥ కొందఱు మీసలఁ బెఱికిరి
కొందఱు నోదలను వంచి-గ్రుద్దిరి మఱియుం
గొందఱు గడ్డములూఁపిరి
కొందఱు ముందునకు నెట్టి - కొట్టిరి మిగులన్ ౬౩

సీ॥ గాలితాఁకని దివ్వెయు _ పోలె నిపము
గట్టువలె జోగి డెందమ్ము - పట్టుమాడ్కిఁ
గట్టుకదలక వ్రేల్మిడి _ పట్టువిడక
చేయుచున్నట్టి 'రావణు' చేఁత లరసి ౬౪

కం॥ ఇటు గాదని 'యంగదుఁ' డ
చ్చోట విడి యంతిపురిఁ జొచ్చి - చయ్యన దెచ్చెన్
కట! కట! 'మండోదరి' నా
దట జేన్న మొనర్చు మగని _ దగ్గఱ కంతన్. ౬౫

ఆ॥వె॥ వడలి వనరి వగచి వాపోయి వందురి
వసముఁ దప్పి విసివి 'వ్రాలి' వనట
వెక్కి వెక్కి యేడ్చె - నెక్కిళ్ళుఁ బుట్టె 'నం
గదుని' చేతి బొమ్మ _ గా మెలంగె ౬౬

కం॥ అడుగులకు మడుగులొత్తెడి
పడఁతుక_'రావణుని' వ్రాలఁ-బడి మెలుఁగున్ రా
ల్వడ నేడ్చె నెంతఁ జెప్పిన
విడువవు నీయుడుముపట్టు_వింగడపు మదిన్ ౬౭

ఉ॥ 'సీత'ను దెచ్చుచున్న నాడెఁ_
జెచ్చెన గట్టుటంచు లంకనున్
బాఁతగలించుటంచు మన _
వంగడముం జెడఁగూల్చుటంచు ని

న్నైతటి 'రాముఁడే' యటము -
టించు నటంచెద దట్టి చెప్పనే?
పూఁత మెఱుంగు చేఁతలకు -
బోరగిలన్ గడకట్టులోఁ గదా ౬౮

కం॥ 'రాముఁ' డొక మేనితాల్పని
నీమది నెంచితివి యిద్ది - నేరము సుమి! యీ
భూమిని మునిగితిం గూర్పఁగ
సామిగదా! వారి కొరులు - సరి రాఁగలరా? ౬౯

కం॥ పుడమిని దొడరిన చెడుగులుఁ
దుడుపఁగఁ బదివేసములను దొడరి కనటుఁ బోఁ
గడిగి నిడు పున్నె మడరం
గడు దరమము నిలిపి నట్టి - కర్జము లోర్చెఁ ౭౦

కం॥ జగముల గెలిచిన నిన్నే
తెగటార్పఁగ వచ్చినాఁడు - దెప్పరముగ నీ
యగ చాల్గుఁ బోవు 'సీత'ను
దగనిమ్మా! చెప్పుకొనుము! - తప్పేయనుచున్. ౭౧

కం॥ అంతటి వాఁడొకఁడు జేగం
బంతయు దివెఁబట్టి వెదక - నగపడునే? యీ
మంతన మెఱుఁగక చేసితి
వెంతయుఁ దప్పిదము లుడుగు-మీ! యికనైనన్ ౭౨

కం॥ కడకొక్క మాటఁ జెప్పెద
నడుగులఁ బడి కొడుకుఁజేసి – తని మన్నింపం
గడఁగుఁడని 'సీత' నిడి నీ
యెడఁదలఁపుం దెలుప నాతఁడే! మన్నించున్ ౭౩

కం॥ కనికరపు సంద్రమగు 'రా
ముని పుట్టు వెలుంగువారు – ముగితిం గనరే?
మును రుసులాతని యడుగులఁ
గొని ముగితిం జూఱఁగొనరె! కొల లుడిపోవన్ ౭౪

కం॥ తఱి దాపురించు వారికి
దరమపు సేఁతలును మదికిఁ – దట్టవు నితవుం
బురి కొలుప వినరు – పుట్టుక
బెరసిన గొనము లుడివోవ – వెర వెటులుండున్ ౭౫

కం॥ నీయునికి మనికి సిరిఁ గన
మాయురె! యెవ్వారికిట్టి – మనుగడఁ గలదే?
యీయెడ నినుఁ గనఁ బొనము
లేయెడఁగోఁ బోయెఁ జేయు – టేమున్నదిఁకన్. ౭౬

కం॥ నీకాలినయ్యె, నీపని
చేకొనులాబమ్ము నిన్నుఁ జెందును గానీ
నాకెట్టు లడరు నెవరెవ
రేకర్జ మొనర్ప వారి – నేనుయుట లసదా? ౭౭

ఉ॥ వేలుపు లెల్ల నీయెదుర -
వెట్టి పనిం బొనరింప రాణినై
వ్రేలిమి సాదమున్ గుడిచి -
విన్ననువొప్ప వెలింగి యీంవి ప్రమా
న్మ్యాలు కడింది తావులు గుబుల్కొన
వేనలి నుంచు నేను నీ
యాలరి క్రోతి యీడ్వ నిటు -
లక్కట! వచ్చితి సాము సచ్చితిన్ ౭౮

కం॥ అని చెప్పిన మండోదరిఁ,
గనుఁగొనలన్ జంద్రునిప్పు - కలు రవరవ మం
డిన వెఱచి పఱచె 'రావణుఁ'
డనఁ దెలిసిన మోఱకుఁడుఁ గదా! తలపోయన్ ౭౯

కం॥ 'మండోదరి' చేనఁ గ్రోఁతుల,
దండు చెకాపికిని మూఁగి - దళవాయి యితం
బండఁగొని యెదుర నిలఁబడి
గండు మగంటిమిని జూపఁ - గా రావణుడున్ ౮౦

సీ॥ పట్టుదల నేటఁగలిపి క్రొ - వ్వాఁడి వేఁడి
గుద్దులకుఁ దట్టుకొనలేక - కొసకు చేయు
జెన్నమును విడి యది కొన - సాగ కునికి
వగచి రోసమ్ము పోసరిం పఁగను లేచి ౮౧

సీ॥ తొమ్మిది రతనముల్ - తొంగి చూచిన తేప
సిరమున బొమిడిక - తుఱఁగలింప
వ్రేల్మిడి గుండాన - వెలుఁగు నిప్పుల మాడ్కి-
నెఱుపు డాల్క-నుగ్రుడ్డు - లురవడింప
బమ్మ గ్రుడ్డొక దెబ్బ - బ్రద్దలుఁ గావించు
సత్తి నార్భాటమ్ము - చౌకళింప
పది మొగమ్ముల పండ్లు - పటపటఁ గొఱకుచో
దెసల వాయిదముల - తీరుఁ బెంప

గీ॥ నొక్క- పరి నేడుసంద్రముల్ - గ్రుక్క-ఁగొనఁగ
జేతనుపడు పొఱుటసర నాఁ - జెక్క-వచ్చె
బూమి వడకఁగ బూతముల్ - పొనుఁగు పడఁగ
రక్కె-స కొలంపుఁ దలగుండు - 'రావణుండు ౮౨

కం॥ తలగాము ప్రొద్దు నడ్డిన
బలుపున సప్పమ్ము గరుడి - బొరింబడు న
ట్టులు నేస్గు సింగ మెదురున
టులు 'రావణుఁ డొత్తె రాముఁ-డును నిలఁబడియెన్

కం॥ అరదమ్ము లేనుఁగులు వా
పురములుఁ గాలరులఁ గూడి పొంగిన సంద్రం
బురడించివచ్చె 'రావణుఁ'
డురవడి పరువడిని బరువు - నుదిల కొనంగన్. ౮౪

మ॥ జగముల్ గ్రుక్కఁ గొనంగ నేచు నటులా-
సల్ ముందుఁ బర్వెత్త స
త్తి గడెత్తున్ మల ద్రిమ్మరుల్ దురమునన్
దీంద్రంబు వేంద్రంబునన్
దెగటార్పన్ మది నెంచి ముందుఱికెఁ, గా-
నీ కాని తోయమ్ము నం
దగచాట్లం జెలిచీమలన్ బుడమి తా
ల్పల్లాడునట్లై పడిన్. ౮౫

క॥ తన్నెఱుఁగ కెదిరి నెఱుఁగక
మన్నందిను పాము వోలె - మది విడి కన్నున్
మిన్నరయక గరువమ్మున
గొన్నటు దనుదాను బొగడి - కోల్ గావించెన్ ౮౬

చం॥ వలఁకుల తేండ్ల నెల్ల సిగఁ-
బట్టి వెలార్చితి వెట్టి చాకిరిన్
సలుపఁగఁ జేసితిన్ జెముని చేట్టలు
వాపితి వేల్పు తేనికన్
బులిమిడి నన్నుమించేఁగల -
పోటరి నేఁటి జగమ్ము నందె క
న్నులఁ గనరాడు నీవిఁక న-
నున్ దురమం దెదిరింప నోపుదే ౮౭

శా॥ ఈసున్ రోసము మీసరమ్మగుట న-
ప్డేనారి సారించి పై
పై సందీయని చిచ్చుటంపజుల నో-
ర్వం గ్రువ్వఁగాఁ బల్కె రా
కాసీ! పోటు మగండవైన నెదురం-
గా రమ్ము నీపై మదిన్
గోసున్ బాసట గాసిఁ గూర్చెదను గై-
క్కోల్ దుంత రాతౌనన్ ౮౮

చం॥ గొనకొని రాముఁడిట్లనియెఁ-
గోడిగపుం బొగడింపు లున్న వా
రనువుగఁ జెప్ప రెప్పుడుఁ ద-
మంత మగంటిమిఁ జూపి చెప్పఁ బా
ల్గొనుటది సాజ మియ్యెడఁ ద-
గుల్కొని పల్కుటఁ జూడ నేతిబీ
రను నెయి యున్నటుల్ దెలిసె -
రామా! మానుమ జొల్లు మాటలన్ ౮౯

కం॥ మగఁ డండలేని యొంటరి
మగువను దొంగిలితి వెంత - మగటిమిఁ గలవాఁ
డగుదువో! యెఱుఁగక, ఛీ ప్రే
లఁగ సిగ్గును లేదె! నీదు - లావొక లెక్కా! ౯౦

కం॥ నీలోఁ బగతుఱ నాఱ్వుర
నోలిన్ గెలువంగ లేక - యొకు గెలుతు నటం
చాలమున నిలుచు నీబం
డాలము నేనెఱుఁగనే? బడాయి, గరాసూ! ౯౧

కం॥ దరమమ్ము లేని బరవస
మురలిన జగమునకు మేల్మి-యొదవునె? నీలో
దరమము బరవస మఱగొఱ
వఱలని నీదొక్క పుట్టు - వా! పరికింపఁ ౯౨

కం॥ లావున్ జేవయుఁ గలదని
కావరమున నొరుల కల్మి - కై నోఁచిన నీ
ప్రావఁ బెడ నివ్వ డనిలోఁ
గావించెద మార్పుఁ దీర్పుఁ-గడు నేర్పు మెయిన్ ౯౩

కం॥ సిగ్గింత లేక దోసపు
టగ్గింబడి యొడలుమండి - యటమటపడి పై
నెగ్గులు సెగ్గులు పెగ్గెలు
బిగ్గఱగాఁ బలుకు టొక్క - బీరమె, చెప్పుమా! ౯౪

ఉ॥ నేనొక పోటు జోదునని -
నిక్కెదు నీసరి వారు పోరిలోఁ
బానము బూడ్వ నప్పుడెటఁ -
బండితివో! యెఱుఁగన్ గొమారుఁడొం

డేనియు దక్క — కేగినపు —
డెక్కడ నుంటివో! యిప్డె నిద్దురన్
మానితివో! బడాయి నిఁక —
మానుమ! పూనుమ పోరొనర్పగన్ ౯౫

గీ॥ ఒడలు మండి బదుల్ వల్క — నోడి కనులఁ
జింత నిప్పులు రాల ని — సీ! యటంచు
సీదరించి కనారిలి — చిందు వందు
నైన డెందాన—'రావణు'—డంగలార్చి ౯౬

గీ॥ కనఁబడిన వారినెల్లఁ జీ — కాకుపఱచి
చిక్కువారిని నలిబిలి — చేసి పాఱి
పోవు వారిని వెంటాడి — పొంగడంచి
బవరమును దోచి బగ్గము — పాడుఁ జేసె ౯౭

ఉ॥ ఆఁకలిఁ గొన్న సింగమటు —
లాదర బాదర వ్రంత వెల్వడన్
దూఁకి మొకాల పైనఁబడి —
తొందర దందడిఁ జిందు వందుగాఁ
బోకడఁ బెట్టు కట్టడిని —
బోరిత మూని యెదుర్చు క్రోఁతులన్
నూకలు పిండినిన్ దునియ —
నున్ దుమురున్ దువఁ జేసి తూర్పిడెన్ ౯౮

ఉ॥ మూఁడవ నాఁటి పోటగుట –
ముమ్మరపుం బగఁ బూని ఱొమ్ముపైఁ
గాడఁగ నేయ వాఁడిఁగల –
కైదువుఁ గైకొని త్రుంచి వెంటనే
వేఁడి వెలుంగు లుబ్బఁ గనువేదురుఁ
గూర్చు నలుంగు వేసెఁ గ్రొ
వ్వాఁడి మగంటిమిన్ దొరయఁ –
బల్మరు–'రాముఁడు'–'రావణుఁ' గడున్ ౯౯

ఉ॥ సోడగలింప నొంపఁ దలఁ –
జొచ్చి చేనన్ బరిగోల వేసినన్
వాఁడి మెఱుంగుఁ గోల నది –
వ్రయ్యలు సేసిన 'రాము' డంతటన్
మూఁడు లకోరు లొక్కమొగి –
ముమ్మొన వాల్సరిపోల నేసినన్
వాఁడెఱుకన్ బదుల్ వదలె –
వాఁడి సరమ్ము లొకం డొకండునై ౧౦౦

ఉ॥ చిచ్చుమియన్ లకోరి గొని –
చెచ్చెర వేసిన 'రావణుండు' ము
చ్చిచ్చును గ్రక్క తూపుఁ గడుఁ
జిందర వందరఁ జేయఁ గిన్కపై

పెచ్చు మదిన్ బెనంగి సెల -
వేసిన నయ్యది వ్రక్కలించి నే
ర్పచ్చు వడంగ 'రావణుఁడు' -
నంపగుముల్ పదునేడు వాడుచున్ ౧౦౧

చం॥ పొద విడివడ్డ సింగమటు -
పొంచి కుఱంగటఁ దారి పై పయిన్
వదలిన తూపు లేపు మెయి -
వచ్చినఁ గచ్చెఱ వచ్చి 'రాముఁడ'
య్యదనున వాడి యల్గు లొల -
యన్ విరజిమ్మిన నవ్వి తేరినిన్
జిదగొదఁ జేయ వాఁడుఁ గది -
సెన్ మఱి యొండరదమ్ముఁ జేరఁగన్ ౧౦౨

శా॥ చూపున్ దూపు నొకం డొకం డురవడిం -
చున్ మించు రాకాసిపై
నేపుంజూపి యదల్చుఁ బ్రేల్చు మెయి వాఁ -
డేటార్చి బిట్టొర్చి ముం
గోపున్ వాఁడి సరమ్ము లేయ నడుమన్
గూలార్చె 'రాముండు' బి
ట్టోపం జాలని చిచ్చుటల్గు గమి చే -
నూటార్చె నా రావణున్ ౧౦౩

కం॥ హోరాహోరిగ నిరువురు-
తీరుబడి యొకింత లేక - తెగబడి యంపా
చారమ్ము వడుపుఁ నెక్క-టి
పోరన్ వినువీధి వేలు - పులుఁ గనిరెలమిన్ ౧౦౪

కం॥ ఓరంత ప్రొద్దు విడువక
పోరాడఁగ నుప్పరమ్మె - పొలి కలనయ్యెన్
బేరెమ్ము వాఱు వెడఁద - ల
కోరులు బిట్టావరించి - కోకొల్లలుగాన్ ౧౦౫

కం॥ బూమిపయిఁ నిలుచుండియె,
రాముఁడుఁ గంచరము నెక్కి - రావణు! డెదురం
గా మంచిది కాదని తో
డ్తో! మిగులఁ వగచి కడకుఁ - దొరపు టెడఁదన్ ౧౦౬

కం॥ వేలుపు టేలిక యయ్యెడ
జాలిన్ సాయమ్ము సేయ - జేతనమ్ము మెయిన్
మేలున్ గూర్పఁ దలంచుఁడు
మాలిమి మేలిమిని దలఁచె - 'మాతలి' నంతన్ ౧౦౭

కం॥ తూరుపు దెస దొర - 'మాతలి'
రా రమ్మని పిలిచి వేగి - రమ్మున మనకై
పోరాడె దరమ మోముఁగ
నారాముని కిమ్ముఁ దేరు-నటఁ గొని పొమ్మా! ౧౦౮

సీ॥ పదునాఱు పసిఁడి కం - బాల్ నాలుగంచులఁ
దామర కెంపులఁ - దళుకులీనఁ
బంచల ముగుద రా-యంచల మిడి నుదుల్
పొందించి వీనుల - విందు గూర్పఁ
దొమ్మిది రతనాల - తోఁ జెక్కడపుఁ బనుల్
చూపఱులకు వేఁగు-దోఁప జేయ
తమ్మి గద్దియ కుద్ది - యిమ్మగు నడికట్టు
పలుగు ఆ గద్దియ పొలుపుమీర

గీ॥ మెఱుపు టెక్కెవల పిల్లిక - న్ను రతనమ్ము
నొగలు పగలింటి దొర దొర - యఁ గల వెలుఁగు
నలుపలంపుల జిలుఁగులు - వెలుఁగు చుండ
నరద మొక్కఁడు 'మాతలి'-యటకుఁ దెచ్చె ౧౦౯

కం॥ ఓసామి! దరము మోమఁగ
గాసిం బడు మీకు మేల్మిఁ-గావించుటకై
మాసురతాణి, యె పనిచెను
మీసరమగు తేరుఁ బోణి-మివి గయికొనుఁడీ ౧౧౦

కం॥ అని యొసఁగిన 'రాముండో'
య్యన వేలుపుతేని తేరు-నందుండియె తా
నని సేయ మొదలిడెన్ మది
యని వారలు తెప్ప వేయ-కటఁగ నిరహాహా! ౧౧౧

క॥ 'లోపాముద్ర'కు మగఁడయి
యేపారు 'నగస్త్యుఁ' డవేటి - కేతెంచి మదిన్
బ్రాపైన తలపుఁ 'రాము'ని
కాపోవఁగఁ జెప్పి నంత - నతఁ డాలించెన్ ౧౧౨

క॥ జగములు నీచేఁ బొడమును
జగములు నీవలననడరు - జగములకెల్లన్
ముగితి నిడునీవు నేవే
ఱుగ నుడువం గలనె! యీస-రుఁడ వీవగుటన్ ౧౧౩

గీ॥ ఐనఁ బల్కెద మంతన-మైన దొకటి
యదియు గుర్తింప గెలుపు నీ-కగ్గమగును.
నీకొలము సామి, చెయువుల-సాకిరిని ద
లంపు మవ్వాని మేలుఁ ద-లంపఁ దలమె? ౧౧౪

క॥ తమ్మిదొరఁ గొలువఁ గోర్కులు
గ్రమ్మర నెగ్గునని పలుకఁ-గా వినుకలిచే
నెమ్మది బత్తిని గొలిచెను
తమ్మిల విందును మఱింత-తనివారు మదిన్ ౧౧౫

గీ॥ 'అగ్నివర్ణుండు' 'రాము'తో - ననిఁ బొనర్ప
వచ్చె నట దుంత యెకిమీఁడె - వచ్చె ననఁగ
వాని యురవడిఁ జెప్ప వీ-ల్గాని దయ్యె
వాని డంబాలు వినుటకే కాని వావి ౧౧౬

మ॥ దెసలేలం గల పాళెగాండ్రు కలనన్ –
దీటింత లేకున్కి దీ
మస మొప్పన్ నగరందు చాకిరిని నే
మం బొప్పఁ జేయుంతు న
క్కసుఁ గొన్నన్ మరుగొంగ బన్న పఱుతున్ –
గన్నెత్తి కన్గొన్నచో
బసుమం బౌమరు నీవు నీకొలువరల్ –
పల్కేల పెక్కాడఁగన్ ౩

కం॥ అని తీండ్రంబగు రోస
మ్మున 'రాముని' పైన నూరు – ములుకులు వేసెన్
మునుకొని నడుమనె వానిం
దునుమాడి యలంతి వాని – తోఁ దలపడినన్ ౧౧౮

గీ॥ ఒండొరులు వెను దివియక – మందుటగ్గి
వోలెఁ గినుక రవల్ రేఁగి – బులియు దివియుఁ
గ్రమ్ముదే రంగ 'రాముండు – కత్తి దూసి
వాని తలఁ బట్టి యీడ్చి బి–రాన నఱకె ౧౧౯

కం॥ డంబాల కోరు 'రాముని'
యంబుల సెక ముచ్చెముడిఁగి – యటు నిటు లనిసే
యం బొలుపోక చెచ్చెను
డంబము సత్తెమ్ము కడ నుడాయింప చౌకో! ౧౨౦

కం॥ అంతట 'రావణుఁ' డెదిరిని
బంతమ్మున గెలువఁ బూను - బరవసమున నా
క్కింత దరిఁ జేరి 'రాముని'
వింత లకోరిం దవిల్చి - వేసిన దోడ్తో ౧౨౧

మ॥ పది నూరంచుల వాలుఁ బోలు సరమొ
ప్పన్ వింటఁ జేకూర్చి నె
మ్మదిఁ దూంట్లుం బొనరించి యావలకుఁబో_
ప్రమూనాప్పటు మై 'రావణుం'
డెదురన్ గుండె గబీల్మనటం చెదర నెం
తేఁ దట్టుకోఁ గల్గి తెం
పొదవన్ వందలు వేలు కోలలును వే_
యున్ డాయు రోసమ్మునన్ ౧౨౨

సీ॥ పాఁప జే తూపులుఁ - బఱపిన వెనువెంటఁ
గరుడి కోలుల చేతఁ - గట్లువిప్పు
నీటి యల్గులను ము_న్నీ రేర్పరింప వా
ర్వాపుటగ్గిచే దాని - బన్నపఱచు
మంచు దారి_లకోరి - మించి మబ్బుంగూడ్ప
గాలి యమ్ముల దానిఁ - గడకునెట్టు
కసటు పిసాసి నా - రసమేయఁ దోడ్తోడ
బూచుల జేని చేఁ - బొంగడంచు

గీ॥ ఇరువు రిటు చేతికొదవి దగ్గఱఁ గలట్టి
నారసము లీరసముఁ బూని_పేరు మిగులు
నట్టి వెన్నియొ? వేసి క_య్యమ్ముఁ జేసి
రయిన నొక్కరు జేకొట్ట - నమవు పడమి ౧_౨౩

కం॥ పెక్కు రకమ్ముల యమ్ములు
దక్కన రావణుని మీఁదఁ_దడవ తడవ పెం
కెక్క'గ మార్చి విదిర్చిన
నక్కలల సెకల కార్చు_కార్పులు వెట్టెన్ ౧_౨౪

కం॥ మున్నెన్నఁడు కని_విని తలఁ
ప న్నెగ్గని పోరు జెరిగెఁ బదఁపడి యిటుపై
నెన్నండుఁ జూడఁ జాలని
యెన్నందగు కయ్య మయ్యె_నీ నాఁడవావో! ౧_౨౫

కం॥ అట్టియెడ 'రావణు'డుఁ దన
కట్టెదురఁ మెలఁగు 'రాముఁ'_గని రామా! నే
నెట్టిఁడనో? యెఱుఁగవే? నీ
యెట్టెదురఁ జేయు దురము_నెగదిగఁ జూడన్ ౧_౨౬

ఉ॥ నీవొక మేని తాల్పవని -
నెమ్మది నమ్మి దురమ్మొనర్పఁగా
'రావణు' నన్నెదిర్చితివి రామఁ -
ననుఁ గనినంత నీమెయిఁ

జేవ యదెట్టులో చెదరి -
 చిందర వందరఁ బొంది నెమ్మదిన్
తావులుఁ దప్పి యూపిరి
 హుటాహుటిఁబోవు నిజమ్ము సుమ్మిఁకన్ ౧౨౭

చం॥ తునిమితి గట్టుదాయఁ బడఁ -
 ద్రోసితి నగ్గిని దుంతకాతునన్
బానుపడఁ జేసితిన్ బయర -
 మూలకుఁ దోలితి వల్లెతాల్పుఁ ద్రు
ళ్ళణఁచితి సోఁకుఱేనిఁ దెగ -
 టార్చితి నీసరు గెల్చితిన్ గుబే
రుని బాగరార్చితింక నెవ - రున్
 ననుగెల్తురు నిల్చి పల్కుమా! ౧౨౮

గీ॥ అనిన 'రావణు' డంబమ్ము - లాలకించి
తన దోసంగు నెఱుంగని-తరటు మొఱటు
గానితో వాదు లాడుట - గాని వావి
యంచు నవ్వుతాలు నొక్క- మా - టాడెనిట్లు ౧౨౯

కం॥ నాయెదుర నిలిచి పోరఁగ
నీయబ్బ వసమ్ము గాదు - నీవొక లెక్కా - ?
నీయిరువు పొరువు లేమయి
రో! యెఱిఁగియు నుఱక పలుక-నేలాబమ్మో? ౧౩౦

గీ॥ పాఱి పోయిన గాని నిన్ - బట్టి తెచ్చి
వ్రచ్చి నీ నెత్తు కండలు - గ్రద్దలకును
విందుఁ జేసెదఁ గాని నిక - విడువ నసర!
యనిన 'రాముని కిట్లు' రా-వణుఁడు పలికె ౧౩౧

ఉ॥ కొందఱ పోఁకు మూఁకలను
గ్రొవ్వడఁగించిన యంత నే? యెటో
సందర మీఁదినంత నె! ని - జెమ్మగు
మేటి మగండవై తివా!

పుందలఁ దప్పు క్రోఁతులను -
బూన్చి యెదిర్చిన గెల్పు కై వసం
బందునె? యెల్లఱన్ గెలిచి -
నట్టి ననున్ గెలువంగఁ జెల్లునే? ౧౩౨

కం॥ నే నెంత వాఁడఁ! జులకన
మానిసి వీవెంత? మీకు - మాకంతరువెం
తేనియుఁ గలదయ్యది యిపు
డైన నెఱుంగుమికి వగపు - నందితి రామా! ౧౩౩

కం॥ అని పెగ్గెలు పలికిన 'రా
వణుఁతో' వావాద దేల? - వలదని కనలుం
గొని మంటలురియు కోలలఁ
బెను జెడివాన బలె విడిచి - బీరముఁ జూపన్ ౧౩౪

కం॥ విడిచెడి తోడుగులుఁ బగతుర
నడఁచెడి యలుఁగులును వచ్చు - నవి పోవునవే
ర్పడక తికమకలునై పోలఁ
గుడువరులకు దిక్కు మ్రొక్కఁ - గోల్పోవ లసెన్ ౧౩౫

గీ॥ వెదురు బియ్యము కఱవులో - వెలికి వచ్చు
నోజఁ బరిగొని రక్కస - యుక్తివులును
'రాము' నెదిరించి పేర్చెప్ప - గా మిగులక
గసిక ప్రేటులఁ బంచబం - గాళ్లైరి. ౧౩౬

కం॥ గరువపుఁ బలుకులుఁ బలుకు న
సరపై శరములు నిగుడ్చి - జెడి గుఱిపింపన్
దారఁ 'గాలకేతుఁ డరదము
బఱిపిన నవ్వానిఁ జూచి - పలుకాడె నిటుల్ ౧౩౭

కం॥ అరదము వెనుకకు మఱలుప
నుఱవే? యను రావణునకు - నోగి గాడీవూ
న్వరి బదులిడె మున్నెన్నం
డరయఁగ లేదిట్టి కయ్య - మయ్యా! యనినన్. ౧౩౮

కం॥ ఔనౌను! నీవచెప్పిన
దే నిక్కంబైన నిట్టి - వెన్నియొ! గెలువం
బూనిన నాకిటు చేయుట
మానని చెడుపగును సుంత - మరియా దగునా? ౧౩౯

కం॥ పోర నొకరొకరు వేసిన
నారసములు నిరువురందు – నాటిన మేనన్
గారిన నెత్తురు వఱ్ఱయి
సారెకు మోదుగలుఁ బూయు–చందం బాయెన్ ౧౪౦

కం॥ పేరెత్తి పిలుచు వారుం
గారుగదా! అయినవారుఁ – గలనం దెందే
నేరయినన్ ‘రా’ యనుచో
నా‘రాము’నిఁ దలఁచి యుసర–యడలుం గుడుచున్ ౧౪౧

కం॥ విడువక మడమను ద్రిప్పక
యెడపడక కడింది గోసు–నేర్పడఁ దొడుగుల్
బడి బడి వేయఁగఁ బోటున
కొడఁబడి కడు నీరసమ్ము–నుద్దాడింపన్ ౧౪౨

కం॥ తఱిఁగిన తలలును మఱి మఱి
విరిగిన చేతులును మఱల–వెలువడ ‘రాముం’
డఱిమఱి ఱెచ్చువడెన్ వే
సరి చేయున దేమి లేమి–చేక్కన్ నిలిచెన్ ౧౪౩

కం॥ సరములచే సిరములుఁ దెగి
మఱల మఱల మొలిచి తొంటి–మాడ్కిం గని య
బ్బురవడె నేమియుఁ దోఁపక –
తిరముగ గుడిలోని బసవ–దేవర పోలెన్. ౧౪౪

కం॥ ఎక్కటి పోర న్నిలబడి
యొక్కఁ మొగిన్ వాలు తూపు-లుద్దవిడిన్ బె
ల్లక్కసు వెడలం గక్కుచు
బెక్కన దలపడిరి కడుఁ గ-డింది మగఁటిమిన్ ౧౮౫

మ॥ విలు నార్భాటపు మ్రోఁత మబ్బు
యులివుల్-వెంటాడు వాల్తూపు క్రొ
వ్వెలుఁగుల్ మించులు పైడి
సొమ్ము రవలుఁన్-విన్నాణపున్ వానఱా
లు, లలిన్ మేనఁ దొఱంగు నెత్తురులుఁ
బొల్చున్ జిత్తడిం బోలి య
క్కలనున్ వాన తఱిన్ వెలార్చు
నిరువం-కల్ సేయు పోరాయెడన్. ౧౮౬

కం॥ ఇరువుర చిచ్చఱ కోలలు
పొరిఁ బొరి సరి దాకి బయల-పోయి యలమినన్
వెరవేది పగలు రాతిరి
నెఱుఁగక బవరమునఁ దటపటించిరి జోదుల్ ౧౮౭

కం॥ ఓరంత ప్రొద్దు లంపా
దారమ్ముటు లిమ్ములేసి-యలపు సొలపునున్
గూరక వేసటఁబొందక
కోరిక తీవలుఁ జిగిర్చి-కొన లెడ సాగన్. ౧౮౮

కం॥ ఎదురెదు రరదము లురవడి
యెదిరి లకోరీల తుటుము_లేయునెడన్ నె
త్తురు దిండి తలలు చేతులు
నఱుకఁ బడియు తెప్ప పాటు_నం బొఁకముటచే. ౧౮౯

కం॥ తెగి పడిన తలలుఁ జేతులు
బిగువున నెగిరెగిరి యెదిరి పెనఁకువఁ బఱవన్
పగఁగొని నెలపై దుముకం
దగు మొండెపుగాము వోలెఁ_దలఁచుట కాయెన్ ౧౯౦

కం॥ పడు తలలు మొలుచు తలలకు
నెడమించుక లేమి నసర_యే_తబమున మున్
బడసెనని యబ్బ మెంతయు
నడరన్ 'రాముండు'ఁ బలుమ_రటుఁ గనుచుండెన్ ౧౯౧

మ॥ అలసెన్ మేనుఁ గడింది చే బలిమి
దూ_యంబొత్తె వింటన్ సర
మ్ములు బొందించు కొలంది నోర్పుడిగె
నె_ప్డున్ జూడ లేనట్టి యా
పొలసుం దిండి సిరమ్ములున్ నఱికి
న_ప్డున్ వెంటనే పుట్టుటల్
తలఁకుం గూర్చె నిఁకెట్లు వీని గెలుతున్ -
దయ్యమ్ము తోడ్పాటెటో? ౧౯౨

కం॥ అని దొడవ్వ్రాలఁ దలఁపుఁ
గొన సాగించియు దిగుల్ ద_గుల్కొ_ను 'రాముం'
గనుఁగొని 'విభీషణుం'డి
ట్లను దేవర! వీని గుట్టు_లరయుట లొప్పున్. ౬౫౩

గీ॥ బొడ్డుదమ్మిని వేలుపు_ బోన మున్న
యట్టి యైరేని కలదు చయ్యవను దాని
నగ్గి తూపున నీటార్చి_ నంతఁ దొరగ
నదియు చెడి 'రావణుఁడు' బొలి_యఁ గలఁడనిన ౬౫౪

కం॥ తన యన్న చావు నోర్చియుఁ
దన బంటు తనంపు సొబగుఁ_దప్పక మది నెం
చిన నేమక మున్న 'విభీ-
షణు' 'రాముఁడు' మెచ్చి సంత_సపు టెద నలరెన్

కం॥ ఆమాటలు మది నమ్మిన
'రాముఁడు' చిచ్చుమియు కోల_రా' దిగిచి పొడిన్
వేమారు తొడిగి విడిచిన
గాముంబలె నదియు బొడ్డ_గల్చి కలఁచినన్ ౬౫౬

మ॥ అదియుంగాక! పదారు నూర్ల
సెలలో_య్యన్ వేసినన్ దూసి గ్ర
క్క_దలం బొటి గరాగదీఁ
జొటఁబడేఁ_గ్రయ్యంబడెన్ బొడ్డునం

డుఁ దగన్ వేలుపు బోనపుం
గుదురు క్రిం-దున్ మీఁదునై యగ్గిచేఁ
జెదరం బాఱి కరంగె 'రావణుఁడు'
క్రుస్సెన్ఁ బ్రస్సెస త్రిం జెడెన్. ౧౯౬

॥ తలలును జేతులు పదపడి
తొలఁగుట మొలుచుటలు నూట-తొమ్మిది సారుల్
కలిగె నటు మీఁదఁ జిచ్చెఱి
యలుఁగున నవ్వేల్పు బోన - మడఁగుట కతనన్ ౧౯౭

ం॥ ఒకతల రెండుచేతులయి -
యొప్పెను నల్గురవోలె నేఁటికే
మొకో? ఋసులున్ జెగమ్ము
తోడు-సూడ్వఁగఁ బున్నెపు సెయ్వు లేమి
చేఁయక యిటుఁగల్గె నోక్కొ! యని -
యబ్రమునం దలపోసి రందఱున్
గకవిక పాటుఁ జెందిన జే - గా
మగ లచ్చెరువంది రెంతయున్ ౧౯౮

వం॥ గొడుగులఁ జించి టెక్కె-ములఁ -
గూలిచి వార్వపుగుంపుఁ జంపి యొ
క్కు-డు మెకముల్ వడిన్ గలఁచి -
క్రోలరదమ్ముల దుమ్ముచేసి పే

ర్పడు పౌలదిండ్లనుం జేమరి -
బగ్గముపాడుగఁ జేసె నన్మరా
యఁడుఁ గలనంత తానగుచు -
నన్ని దెసల్ చెరలాడి పోరినన్. ౧౬౦

గీ॥ గట్టుద్రిమ్మరు లెల్లరుఁ - బట్టుదలను
కఱచి వెన్నుల నఱచి తోఁక మెలిపఱచి
కన్నుగ్రుడ్డుల నుఱిచి రక్కసులఁ జెఱచి
దండు నంతయు విఱిచి రెంతయును బలిమి. ౧౬౧

ఉ॥ పొక్కిలి నున్న వేలుఁపుల -
బోనముఁ గూర్చిన మంతనమ్ము నొం
డొక్కఁ డెఱుంగఁ బోఁడిదియు -
నొక్క 'విభీషణుఁ'డే యెఱుంగునం
చక్కసుఁ బూని వీనిఁ దిము - రార్చెదఁ
గూర్చెద సత్తి నంచుఁ గెం
పెక్కిన కిన్క నేసె నది - యీడ్గిలఁ
జేసెనుఁ రాముఁడా సెలన్. ౧౬౨

చం॥ అది వితథ్యైనఁ గిన్క పును -
కంటె మగంటిమి మింట మంటలై
కదమును ద్రొక్కఁ గ్రిక్కఱియుఁ
గ్రక్కదలం గల యింగలింపు ట

ల్గదరఁగ నేసినన్ నడుమ -
నద్ది తునాతునకల్ బొనర్చి పై
రెద నగలించు మించు సర - మీడ్చి
పెకల్మని యేసె రాముఁడున్. ౧౬౩

ఉ॥ బోరనఁ గ్రొమ్మెఱుంగు లల - వోక
బయల్ సుడిఁ జుట్టినట్లు లో
ప్పారు లకోరి వేయు నెడ -
నప్పుడ 'రావణుఁ' డూచేముట్టు పో
కారిచి వెంటనే సురియఁ -
గైకొని పోరిన నొక్క దెబ్బ నూ
టారుగ తుంటలై పడిన -
యట్లగలించెను 'రాముఁ' డంతటన్ ౧౬౪

చం॥ ఈతని నాలసించిన మ -
లేమగునో? తలలెన్ని పుట్టునో?
యేతటి మైన వీని తల -
యీడ్చి బువిన్ బడఁగూల్చి తన్నిన
ట్లే తటిఁ జిచ్చుటమ్ము విడు - మీ!
యను 'మాతలి' మాట కంతటన్
బూఁత మెఱుంగు నవ్వోలయఁ -
బూనిక 'రాముఁడు' దా తలంపునన్ ౧౬౫

కం॥ మును 'విశ్వామిత్రు డొసం
గిన జేన్నము నాఁటి యలుఁగు - నిండిన పొదినుం
డిన దీసి దాని మంతర
మును ముమ్మారెంచి యెడఁదఁ బోరచి వేసెన్ ౧౬౬

చం॥ బువి దివి యెల్ల నిండి యటు -
బోవఁగఁ దావును లేక 'రావణున్'
తవతవఁ గూల్చి నంత నె హు -
టాహుటిఁ గ్రిందఁ బడెన్ సబమ్ము న
ష్టు, వెతలుఁ దీరె నంచు జెగ -
మున్ గడు సంతస మందె వేల్పులున్
మిపుల నెలర్చిరాయసర -
మిండని గండడఁగింప నెంతయున్ ౧౬౭

గీ॥ అన్న చావు విభీషణుఁ' - డరసి మిగుల
చెడ్డ పని చేత నీపాటి - చేటుఁ గూడె
నంచుఁ దలపోసి మదిరోసి - యలపుఁజెందె
చెడుగరుల మెచ్చేఁబోడుఁ ద - మ్ముడును గూడ ౧౬౮

కం॥ జరిగిన దంతయు 'రాముం'
డరసి వెరసి కొంత యోర్మి - నందుకొని సరా
సరి వచ్చిన పని ముగిసిన
తెఱఁగున దౌదవ్వు తలఁపుఁ - దెరదాటి చనెన్ ౧౬౯

కం॥ మైతాల్పు లెడఁదఁ గూడని
చేఁతకుఁ బాల్పడుట కతన - చెడుగయి జగమున్
బాతర లాడించి తుదిఁ
బ్రాఁతిగఁ గోల్పోవ వలసెఁ - బానము లకటా! ౧౨౦

కం॥ ఇంతటి వాఁడీ దోసపు
దొంతరయై జగము వెగటు - తో బ్రదుకు పగిఁ
వంతుఁగొని పేరు పెంపు నొ
కింతయు గొనకూడ్చెఁ బుట్టు-విది కసటుఁగదా! ౧౨౧

గీ॥ మిపులఁ దలపోసి తలపోసి - మిన్నకిట్టు
లేది యెటులగు నదియు న-ట్లేజరగుట
కెడఁద నబ్బురపడి చేయు - టేమి? యింక
ననుచు దగ్గఱనున్న లక్ష్మణునిఁ జూచి ౧౨౨

కం॥ చేతఁగల విల్లుఁ దమ్ముని
చేతికి నందించెఁ దాను - చేయుఁ గల పనిన్
ఈతటేఁ దీర్చితి వలదన
నాతఁడు సేకొనియె నన్న - యానతి మేరన్ ౧౨౩

కం॥ లంకను గలఁ 'మండోదరి'
యింకను జెవరాండ్రు పెక్కు - రెట్టులొ! యనిలో
జెంకు గలంకును గింకిరి
కొంకున జారఁబడిరి "కాకి - గోల"య్యె నటన్ ౧౨౪

కం॥ 'రావణు'ని సభను డగ్గఱి
నా వలపులఱేడ! నేఁడు – నన్ననద నిటుల్
గావించి యొంటరిగఁ బడి
పోవం గతమేమి? కసటు – బుద్దిని గాదా! ౧౭౫

గీ॥ ఎంత జెప్పిన వినక న_న్నిట్టి గతికిఁ
దెచ్చితివి యెందఱాండ్రు మున్ – దిట్టి నట్టి
చెడుగునన్ గట్టికుడుపక – విడుచునొక్కొ!
పనిపలఁకుఁ గట్టికుడుపక – వదలఁగలదె! ౧౭౬

కం॥ ఆఁటది చెప్పిన మంచిని
పాటించుట లెస్స! చెడ్డ – పలికిన మగవాఁ
డోటు పడునంచు విడచుట
నేటగు నేమకము దీని – నిన్ వింటెపబూ! ౧౭౭

ఆ।వె॥ అనుచు వనరి పనవి – యలఁదురి వాపోయి
వగచి యేడ్చి తుదకు – వలను గాక
సొమ్మసిల్లి సొక్కి – బమ్మెర వీడి డా
యంగఁ జాలె మెల్ల – నంతిపురికి ౧౭౮

కం॥ ఉసురెడలు వారలకు న
ప్పస మొనరుపఁ దగిన – పనులు పనుపడి చేయన్
వెసఁబురికొలిపె 'విభీషణు'
డొసపరి కజ్జమ్ము ముగియ_నొక మేల్మి తఱిన్ ౧౭౯

కం॥ ఆలంక నేలుబడి తన
మోాలి 'విభీషణున' కొసఁగి_యోామెన్ 'రాముం'
డాలమున గెలుపు 'సీతకు'
వాలాయము 'హనుమ' విని చెఁ బలుమరు వరుసన్

కం॥ 'సీతను' 'విభీషణుఁడుఁ' గొని
యేతెంచెన్ 'రాము' పనుపు _ నెదఁ గొని బత్తిన్
'సీత'యు 'రాము'ని జూడఁగఁ
బాతరలాడంగ నెడఁదఁ_బరువులు వాఱెన్ ౧౮౧

ఉ॥ అంతట 'సీతఁ' జూచి మగు _
వా! నినుఁ గాంచఁగఁ గ్రోఁతి మూఁకతో
సంతసమారఁ జెల్మిఁ గొని -
సంద్రము దాటి యనిన్ మగంటిమిన్
వింతగఁ జూపిఁ రావణునిఁ -
బీచేమడంచి 'విభీషణున్' గడుఁ
మంతున కెక్కనోమి విను -
మానమునన్ నినుగంటి నేఁటికిన్ ౧౮౨

మ॥ తన యాలిం జెఱఁ గొన్న లేకి గెలుపొం_
దంగల్గు బీరమ్ము లే
దని వాపోయెడి వారి వాదడఁచి డా_
యంజాలితిన్ గెల్పు 'రా

వణు' నింటం దడవుండ నోర్చిన నినున్
బాగించుఁ గైకొంట చె
ల్లునె! నీయిచ్చకు వచ్చు మచ్చునను వీ-
లం జూచి పో పొమ్మికన్ ౧౮౩

కం॥ నినుఁ గొను మది లేదించుక
యని పల్కిన నన్నెఱింగి-యటు పలుకుటలొ
ప్పనె? యని పలికిన 'సీతకు'
వినిచెన్ 'రాముం' డెడందఁ-బెనఁగొను తలఁపుల్

కం॥ అచ్చెపు మా వంగడమున
మచ్చెనుమీ! యిద్ది-ముఱికి-మఱిమఱి తోమన్
పొచ్చెమగుఁ బొచ్చెమంతటఁ
జొచ్చును, నీవట్లొనర్పఁ జూడుమ సీతా! ౧౮౪

కం॥ చెఱఁబడు వారిని మఱలన్
జెఱ విడిపించుటయ పాడి-చేకొను టెందే
నుఱవగునె? రాచెదరమము
నెఱవేర్చితి నింక పొమ్ము-నీదారి బడిన్ ౧౮౫

కం॥ పొరుగింట నున్న యన్నును
మఱలన్ జేకొనఁ డదెట్టి-మగవాఁడు నిజం
బరయుగ దానికి మించిన
కొఱమాలిన చెడ్డపేరుఁ-గొఱలునె? యనినన్ ౧౮౬

కం॥ నను వెదుక వచ్చి నప్పుడ
'హనుమంతుని' కెఱుక పఱచి-నంతట నాఁడే!
పానుపడి యుసురులు విడువక
మనుము నె? నీవొప్పనట్టి-మనుగడ యేలా? ౧౮౮

చం॥ అని మది గోలు గోలు మని -
యంగద పొంగి కనుంగవన్ వొఱం
గిన నులి వెచ్చ నీటి జేడి -
నివ్వెఱఁ జేల చెఱంగు కొంగునన్
బనుపడ నద్ది కొంచు-సొదఁ -
బడ్డ ననున్ గయి కొంట సందియ
మ్మును గలదే! యటన్న_సరి -
పోవు నటంచని 'రాముఁ' డాడినన్ ౧౮౯

ఆ।వె॥ నమ్మకమ్ము లేని - నాబ్రదు కేటికి?
యగ్గి నుఱికి సాచ్చె_మైన వెనుక
యిచ్చె వచ్చి నట్టు - లే! తీసికొందు ర
టంచు విన్నవించె - నపుడ 'సీత!' ౧౯౦

చం॥ కనుఁగవ నీరు సోనలయి -
కాల్వలుఁ బాఱఁగ 'సీత'_పైట కొం
గును నిలువెల్లనుం దడిసి -
కొల్లు పదంపడి వచ్చు యంచ పో

లిన నది స్రోతు లారయఁగ -
లేక మొగమ్మున్న జేతులడ్డి బో
రన వగ పంది రమ్మ నెన -
రుం గొను బిడ్డల మాడ్కి నొక్కటన్ ౧౯౧

కం॥ అందఱు నోదారిచి పెను
ఫుం దనుపున్ నిలువుఁజూపి-పాడవగు విలు న
మ్మూం దాల్చి యున్న 'లక్ష్మణు'
ముందఱఁ బొడఁగాంచి 'సీత' మొదలిట్లనియెన్ ౧౯౨

కం॥ మఱఁదీ ! నాయీలువుతన
మెఱిఁగిన మీయన్న కింత-యెఱిఁగింపుము ! నీ
యెఱిఁగిన నా నడవడి యని
తెఱపు మఱపొకింత తేట-తెల్లము సేసెన్ ౧౯౩

కం॥ పొదఁ బేర్పుమనిన 'లక్ష్మణుఁ'
డెదురయి మాటాడ 'రాముఁ'-డెటో ! సన్న యిడన్
పొద రగిలింపన్ జేసెను
గద ! 'రాముఁడు' పట్టుదలకుఁ-గాణాచి సుమీ !౧౯౪

కం॥ పరువడి తన నడవడి జేగ
మొరవడి యగు 'సీత' 'రాము'-నొత్తరపు మదిన్
మెఱయ వలచుట్టి యొరిగలఁ
బొరిఁబొరిఁ జేకూర్చి బత్తి-మొనదేరుదుదిన్ ౧౯౫

గీ॥ 'రాము' నడుగుల నెడఁదఁ ది_రమ్ముగా తెలిపి
వేల్పు లందఱఁ గొనియాడి _ వేఁడికోలు
సలిపి తనుదా నెఱింగిన _ 'జనకు' కొమిరె
'సీత' యగ్నికి ముమ్మారు _ జోతలిచ్చి ౧౯౬

గీ॥ చెడుగు మది, 'రాము'నికిఁ దప్పి _ నడతు నేని?
నేనెడంద నొరుఁ దలఁ _ పూనె నేని?
'రాము' మెయి సగ బాలుఁ గో_రఁ దగ దేని!
అగ్గిలోఁ గాలి బూడిద _ నగుదు ననుచు ౧౯౭

కం॥ రాయంచే కొలను లోఁ బడు
చాయను నిప్పులకి 'సీత' _ చెల్లఁగ వెలికిఁ
డాయఁజనె, నచ్చెటందఱుఁ
బాయక కొనియాడి రరిది ప్రన్నని నుడులన్ ౧౯౮

కం॥ మాయురె! యీయమ క్రొత్తడి
యే యయ్యు నడెట్టిసేగి _ కెనఁగావలసెన్
యీయమ నడవడి యొరవడి
యై యేలుఁత మేలుబంతి _ యై జగమెల్లన్ ౧౯౯

కం॥ అని గుజె గుజె వోయిరి ని
ప్పున బడు నపుడ యచేట _ మూఁగిన వారల్
కనుమూసి తెఱచు లోపలఁ
గనఁబడెఁ జూపఱకుఁ గొలను_కడ తమ్మి వలెన్ ౨౦౦

ఆ|వె|| 'సీత' వలన దోసఁగు - చీమంత లేదని -
యంద ఱొప్పు కొనిరి_యవల 'రాముఁ'
డెడఁద బేట మొత్తి_వెడదయ్యె నిడుదయ్యె
కడు కొనంగ 'సీత' - గారవించె ౨౦౧

సీ|| అంగ మొలవేల్పు గట్టు దా_యు, నలువయును
వేలుపులఁ గూడి రాముతో_విన్నవించి
రిట్టి మగఁటిమిఁ జూపి_ము_న్నెవ్వఁడేని
రక్క_సుల నుక్క-డంచిన - రాజు లేడు ౨౦౨

ఆ|వె|| అలఁతి దోస మేనిఁ - గలుగదు 'సీతమ్మ'
వలన నీకడింది - పనుల వలన
పొలసుదిండ్ల మడియ - వలసి యిదంతయు
జరిగె నొండుఁ దలఁపఁ_ జేనదటంచు ౨౦౩

సీ|| పలికి వారున్న చోటికిఁ_ బయన మగుచు
నందఱును మున్ను చేసిపోయి - నట్టి గట్టు
బ్రిమ్మరుల కుసురందఁగా దీవెన లిడి
చెప్పకయ సొంత యునికిలోఁ - జేరి రవల ౨౦౪

క|| జరిగిన కత యంతయు నొం
డొరు లొకటొకటి పలుకు_ చుండి రుబుసునన్
దటిఁ గడపుచుఁ దిరుగుచు సం
బరమునఁ బుష్పకము' నెక్కి_పయనం బయినన్ ౨౦౫

కం॥ అందఱు దండడి సందడిఁ
బొందిన గెలుపులను బోలుపొందగు మాటల్
విందులటు లాడు కొనుచున్
ముందునకుఁ జేనుచుఁ-దావి మోఁపరి ఎలనఁ ౨౦౬

కం॥ ఎలమిం బొందుచు నెదురం
గలవింతలు సెప్పుకొనుచుఁ గడలిని దాటం
గలిగితి మిపుడని పలుకుచుఁ
బలు నాణియములను జూచి - పరువం బలరన్ ౨౦౭

సీ॥ నడి దారిలోఁ 'సీత' - యడిగిన దానికి
బదులాడుచును 'రాముఁ'-డిదె దురమ్ము
రావణుండు'ను మఱి రక్కసుల్ పొలిసిన
తావిదె! కట్ట సం-ద్రమునగట్టు
చోటిదె! యిచటనే!-సుగ్రీవు నేస్తమ్ముఁ
గుదిరె! వాలినినిటఁ గూల్చినాఁడ
నీ 'హనుమంతుఁ' డి - య్యెడ మమ్ముఁ గన్గొనె,
నదె! 'కబంధుని' జంపి - నట్టి బూమి

గీ॥ ఇయ్యదే! 'రావణుండు' నిన్నెత్తి కొని చ
నన్ - 'జటాయువు' కని-చేచ్చి-తల మడియ
ఆకుటిలు కాపురము సేసి-నట్టి తావు
'రావణుఁడు' నిన్నుఁ గైకొన్న-తావిది సుమి! ౨౦౮

సీ॥ పెను మాయదారి లే_డిని జంపినది యిదే!
"ఖర_దూషణులు"-క్రమంచు_నిరవు నదియె
ముకు చెవుల్ చుప్పనా_కకుఁ గోసినది యిట!
యయ్యా దగస్త్యుని_యాకుటిల్లు
'అనసూయ' మైపూఁత - నలరించె నీకెందు
నిను విరాధుఁడు' పట్టు - కొనిన దచట
నిదె 'చిత్రకూట మ_ల్లదె 'భరతుఁడు' మన
లను గొనిపోవ వ_చ్చిన తలమ్ము

సీ॥ అదియ గంగ' 'భరద్వాజు - నాకుటిల్లు
సదె! యటంచును వాలి నే_స్త - మెదఁ దలంచి
చెప్పనన్ దిగి యచ్చోటు_గొప్ప వెలుఁగు
లన్నికడలకు నెగఁ బ్రాకు_టరసి మిత్రుల! ౨౦౯

సీ॥ రావి తీవెల డాయ_రచ్చ కీడ్వఁగఁ జాలు
చెదరిన కెంజడ - సిరిఁ గలాఁడు
మొనలి వాయొంట్ల క్రొ_మ్మీసిమి నుగా జెక్కి_ళ్ళఁ
దొంగి చూచెడు పీను - దోఁయి వాఁడు
మెలివడ్డ తొలసి పే_రులు విప్పు పెదమీద
దిగజారి వెలిఁబర్వు_జిగిఁ గలాఁడు
నొసల జేన్నపు బూది - పసమించు తిగ లేక
పట్టిపై కుంకుమ - బొట్టు వాఁడు

గీ॥ భగ్గు"మని వ్రేల్మి మంట కా-వల వెడంద
పంచె టరుగున కూర్చుండి - బమ్మవోలెఁ
బొదలుచున్న 'భరద్వాజు' - నెదుర నిలిచి
చాఁగిలం బడి మోడ్పుఁగేల్ - సవదరించి ౨౧౦

గీ॥ 'భరతు'నికిఁ జెప్పి పంపు ట-క్కరయటంచు
'హనుమ'తోఁ గొన్ని మంతనా - లాడి 'రాముఁ'
డనుపఁగాఁ బోయి యయ్యయో-ధ్యఁ బొడఁ గాంచి
మఱలి పోయెను 'నందిగా'-మమ్ముఁ జేర ౨౧౧

సీ॥ మెలిపెట్టి చుట్టిన - మీను సిగఁ గట్టిన
కొండ మల్లెల తావి-గుబులుకొనఁగ
దామర తూటిలో - దారమ్ము ముప్పేట
జందెమ్ము వ్రేలి పొల్పొంది వెలుఁగఁ
బటికంపుటా సరుల్ - పచ్చని బొంతపై
నిగ నిగ తేజ మ-న్నికను దెలుప
నర చంద్రుని నొస-లందు నామము దిద్ది
గిలుకు పావల యడ్గు - లులివు లీనఁ

గీ॥ జెంకలో జింకతోల్ దల్చ-బోపఁ దెండి
రాచ కర్జమ్ము లెల్ల వే-ర్పఱచి తీర్చి
దిద్ది 'రామ' యటంచుఁ బ-దిం బదిగను
దేనమొనరించు 'భరతుని' దేరి చూచి ౨౧౨

గీ॥ క్రొత్త వాఁడొటఁ దన కతఁ గొంత చెప్పి
'సీత' - గోల్పోవుటయు మఱి - చేసుకొనుట
మొదలయిన పోలుపోందు లెట్టెదురఁ గనులఁ
గట్టినటు చెప్పి చెలికాఁర - ముట్టె పడఁగ- ౨౧౩

గీ॥ 'రాముఁ' డాడిన మాట లేర్పఱచి పలుకఁ
దల మునుకలైన నెలమి క-డల మునింగి
'రాముఁ' గన్గొన 'భరతుఁ' డా-రజము మీఱి
తల్లులను దమ్ములను గూడి - తరలి రపుడ! ౨౧౪

కం॥ అందఱకుఁ గేలు మోడ్పులఁ
బొందించిన 'భరతు' నెడఁదఁ బొంగిన తలఁపుల్
క్రందయి విందయి పొందయి
పొందామర లోని నీటి - బొట్లటు లొలసెన్ ౨౧౫

కం॥ తండ్రి మాటకు నడవుల-దారిఁబట్టి
యిడుమఁ బడు వానిఁ దండ్రియై యేలువాని
'రాము' నింజూడఁ బజలు హేరాళముగను
వచ్చి రెడసందు లేకదే - పండువనుచు- ౨౧౬

కం॥ గుంపులు గుంపులుఁ దామర
తంపరగా వచ్చి చూచి - తనిసనిరి ప్రజల్
సొంపున బెంపున నింపున
సంపతిలఁగ మనిరి-'రాము' చెల్లని చూడ్కిన్ ౨౧౭

సీ॥ ప్రజల కోరిక లినుమడిం _ పఁగ “నయోధ్య”
నేలుబడి తన మొసఁగఁ దా _ రెంచి కొలువు
చేసి తీర్మానమునకు సం_తోసమంది
యన్ని జేతనమ్ములో నరింప _ ననువు పఱచి ౨౧౮

గీ॥ పొడుగు మడుగున నీరు గొ_బ్బున గడించి
తాన మాడించి యావుల _ మాని పూలు
కోసికొని వచ్చి ‘సీతమ్మ కొప్పున నిడి
దొరతనపు హంగు లన్నిటఁ _ గొఱఁతఁ దీర్చి ౨౧౯

గీ॥ కొలపు టాజ్ఞ ‘వసిష్ఠుఁడు’ గెలన నిలువ
బుద్ధి వచ్చిన ‘కైకమ్మ’, ముందు-వెలయ
‘రాము’నకు దొరతనమ్ముఁ గూర్పంగ దలఁచి
ప్రజల తోడ్పాటు నొడగూర్చు-పనులఁ దీర్చి ౨౨౦

గీ॥ ‘భరత’ ‘శత్రుఘ్ను’ లిరుదెసల్ _ వరుస నిలువ
యెడమ దెస ‘సీత’ యును ‘లక్ష్మణుఁడు’ గుడికడ
నిలువఁ దల్లుల దీవెనల్ _ నిండుకొనఁగ
వేల్పులును జడదార్లు దీ _ వెనల నీయ ౨౨౧

గీ॥ బండ్ల కొలఁదిగ కానుకల్ _ ప్రజ లొసంగఁ
జెట్టుపట్టులు_ జేజేలుఁ గొట్టుచుండ
నెల్ల యాణియపుఁ బ్రజే _ లేగుదేరఁ
నేలుబడిఁ బూనె ‘రాముఁ’ డో_ఘ్రలగమున_ ౨౨౨

గీ॥ ఐదువలు నేసఁ బ్రాలు వో-యంగఁ బజేలు
నిండెలమిఁ బండుగలొనర్చి - నివ్వటిలఁగ
తండ్రి-లేని కొఱఁతఁ దీర్చి - తండ్రివోలె
పజేల నేలెను 'రాముఁ' డ-క్క-జ ముమీర ౨౨౩

గీ॥ అపుడ ముత్తైదువలు 'సీత'-యుండ జేరి
క్రొత్తడి వటంచుఁ గొండాడి-కొలువుఁదీర్చి
యడుగులకుఁ బూసి పారాణి-నవలఁ బోయి
గంతమంచి దటంచు సీ-తమ్మఁ బొగడి ౨౨౪

సీ॥ వంకరల్ కురులందుఁ-బొఱు నేఱుల యందు
కుదిరికల్ మలలందు-గుబ్బలందు
అలకన దొసఁగు చేఁ-తలయందు నడుమందు
పెనకువల్ పగఱందు-పెదవులందు
పొందిక నేస్తమ్ము-నందుఁ గౌఁగిలి యందు
మత్తు నిద్దురయందు-మగత యందు
బరవసం బెదురొడ్డు-పనియందు-మనుటందుఁ
జెలిమి ప్రోయాండ్రందుఁ-గలిమి యందు-

గీ॥ కట్టడులుఁ దనయందు-వ-క్క-ణము నందు
జాలి కొల్వారు-లందుఁ గై-సరుల యందు
బలిసి మోరంత ప్రొద్దులు-వెలయఁ దల్లి
పిల్లలటు 'రాము' నేల్బడి-పెంపు నింపె! ౨౨౫

ఉ॥ వేరుల గొల్చు పంటలొద-
వెన్ దటి వానలువచ్చి పంటము
క్కారును బండె లేమిడియుఁ -
గాటకమున్ దెవులింత లేక చె
న్నారి రయోధ్యఁగాకఁ జేగ -
మంత పజేల్ సిరులంది హాయిఁ బొ
ల్పారిరి 'రాముఁ'డేలు నవు -
డట్టిద ముందొడఁ గూడుఁ గావుతన్ ౨౨౬

కం॥ రామా! నీ యేలుబడిన్
మేముండని కతనఁ గొఱఁత- మెండొడ్డెను నీ
ప్రేముడి నేఁ డైనను మా
పై మోపిన నంతకంటె-భాగ్యముఁ గలదె! ౨౨౭

చం॥ తెవులున గ్రుగ్గియుఁ దుదకుఁ-
దేరి నినుఁ గొనియాడి మన్గడన్
దవిలితి నిబ్బరంపు టెడఁ -
దన్ ననుఁ బ్రోవుమ! యింతకంటె నే
నెవియును గోర నన్ని విడి -
పించిన నాకొక నీవుఁదప్ప నె
య్యవియు సయింప దిద్దినిజే -
మాదిట నారసి కావుమో ప్రభూ! ౨౨౮

కం॥ నీవానరుచు పను లివె ! యని
నే వాకొనఁ దరమె! జెగమె — నీవుండని చో?
వే వెలుఁగు లేని పవలటు
ఠాఫుల్ సెడు బూతముల యెడాటమె, తప్పున్ ౨.

గద్దెము —

కం॥ ఇది నారు నాగనార్యుని
కెదనచ్చిన "రామకత" కయీాసరు తెలమిఙ్
బొదలాడి చేదువ బాసకుఁ
గుదురేర్పడు బుత్తి ముత్తిఁ గూడుట లసదే ? ౨

మేల్మేల్.

రమణుని యడుగుదోయి కిది యప్పనము.

ముగిసినది.

శ్రీ బాలాజి ప్రెస్ గాంధీరోడ్, చిత్తూరు.

తప్పొప్పుల పట్టిక

బాలకాండము	పద్యసంఖ్య	తప్పు	ఒప్పు
,,	౧౦	బత్తమ్ములు	బతమ్ములు
,,	౧౧	సేయమను	సేయగను
,,	౨౨	బూసుదు	బూనుదు
,,	౨౮	కులమఁగ	మలమఁగ
,,	౩౩	డోన	దోన
,,	౩౭	జేన్నమఁదు	జేన్నమందు
,,	,,	ఊడపు	ఊడప్డు
,,	౪౬	నల్గురను	నల్గురును
,,	౪౮	వలఁతి	నలఁతి
,,	౪౯	{డెందము	డెందము
,,	౫౬	మీనమ్ము	మీసమ్ము
,,	౬౪	యసువై	యనువై
,,	౬౬	నెనె	నేనె
,,	౭౦	బఱఁగినది	బఱఁగినదిడి
,,	౭౯	లంబాడుదు	లంచాడుదు
,,	,,	వంచకులగు	వంచేకులగు
,,	౧౦౦	బొనర్ప	బొనర్ప
,,	౧౦౭	గూడికసు	గూడికను
,,	,,	విసుట	వినుట
,,	౧౧౦	మిత్తి	మిత్రి
,,	౧౨౩	బొనరించి	బొనరించు
,,	౧౨౮	వెలనాగలు	లెలనాగలు
అయోధ్యాకాండము	౬	టెరుల	టేరుల
,,	౨౦	టలపల	బలపల
,,	౪౯	{మెలంగస్	మెలంగ
,,	౬౯	భరతుఁడిట్లని	భరతుండిట్లు
,,	౮౨	మొలడేమి	మొండేమి
,,	౮౪	దశరథుండగు	దశరథుఁడగు
,,	౯౨	నుండ	గుండ
అరణ్యకాండము	౬	నా కొనె	వా కొనె
,,	౨౮	కురవగునని	కురవని
,,	౪౫	నొటి	నోటి

అరణ్యకాండము	౫౯	నొడుదాన	నోడుదాన
,,	౬౮	వెడఁద	తెడఁద
,,	,,	తెపుడెపుడు	నెపుడెపుడు
,,	౬౬	నచ్చోట	నచ్చోట
,,	౨౦	నిగార్త్మ్ముు	నిగారమ్ము
,,	౩౧	యె త్తిని	యెత్తిన
,,	౩౬	నీ తీరు	యీ తీరు
,,	౪౦	వినపు	విసపు
,,	౪౩	యుక్కవు	యుక్కివు
,,	,,	గైకొన	గైకొని
,,	౪౪	రవళున్	రవళుల్
,,	,,	మార్మ్యొయ	మాౚ్రోయ
,,	౯౧	దాటి	దాట
,,	౯౬	దీనీ	డీనీ
,,	౧౦౩	దమనెద	దమయెద
,,	౧౧౧	కింతేనియు	కంతేనియు
,,	౧౧౩	మాయసు	మాయను
,,	౧౭౭	ట్లైపార	ట్లైపార
కిష్కింధాకాండము	౪	మ్మొర్చి	మ్మొనర్చి
,,	౭౩	నిది	యిది
,,	౪౪	యడలి	యడలె
,,	౫౩	బోదిలో	బోరిలో
,,	౬౨	నలుఁగుఙ	యలుఁగుఙ
,,	౬౪	యానల	యావల
,,	,,	వంచనన్	వంచెనన్
,,	౬౦	తేరుదిస	తేరును దిన
,,	౨౧	స ననేల	స ననేల
,,	,,	యెుఱుక	యెఱుక
,,	౨౫	వేడఁగ	వేడంగ
,,	౨౪	దనాస	దనాన
,,	౯౫	యిటు	యిట్లు
,,	౯౦	కెలగేలన్	కెంగేలన్
,,	౧౦౬	సువమ్ము	సుకమ్ము

సుందరకాండము	౪	గ్రొమ్మ	గొమ్మ
,,	౯	దాలుఁగ	దాటఁగ
,,	౧౪	దెలిపఁడ్లు	దెలిపండ్లు
,,	౧౬	లేనటంచు	లౌనటంచు
,,	౨౨	యొకని	యొకరి
,,	౨౩	గ్రైసేని	గ్రైసేసి
,,	౩౪	దేవెలుఁగు	రేవెలుఁగు
,,	౪౧	కేలుపుల	వేలుపుల
,,	౫౩	ప్రెంపు	పెంపు
,,	౫౯	మఁదమెంచి	మందమెంచి
,,	౬౯	దనముం గలవాఁడున్	దనము గలవాఁడు
,,	౭౪	బ్రుమ్మిన	బ్రమ్మిన
,,	౭౮	బ్రాఁచితి	బ్రాఁచిత
,,	౮౬	తనమ్మలంతి	తనమలంతి
,,	౮౯	నగరుల్ బదిం	నగరుల్ వెసం బదిం
,,	౯౦	కయిర్	కయిల్
యుద్ధకాండము,	౩౧	విభీషణు	విభీషణుని
(1-వ భాగము)	౩౮	నొక్క	నొక్కా ।
,,	౫౦	నెల్ల	యెల్ల
,,	౭౪	మాటార్పు	వోదార్పు
,,	,,	కౌసల్యత	కౌసల్యమ్మ
,,	౮౩	బట్టుదలిం	బట్టుదలం
,,	౮౭	బెట్టులైన	బెటులైన
,,	౧౦౬	రాము	యా రాము
,,	౧౦౯	గాన	నాస
,,	౧౧౦	చూపల	నల్వాలఁకుల
,,	౧౧౭	దంగద	డంగద
,,	౧౨౮	ప్రిదిలిరో	ప్రిదిలినరో
,,	౧౨౯	గొంతమందిను క్కరుల మిగుల	గొందఱంబిల్చి యుక్కుమిగుల
,,	౧౩౯	మహాపార్శ్వుండా	మహాపార్శ్వుండున్ రా
,,	౧౪౯	లేమ	లేమి
,,	౧౫౯	నిద్రం	నింద్ర

యుద్ధకాండము,	౧౮౦	తెలిని	తెలివి
(2-వ భాగము)	౧౩	గొట్టైలై	గొట్టైలై
,,	౧౬	జుదల	జేదల
,,	౪౧	రండన	రమ్మన
,,	౪౫	విందుల	విందుం
,,	౭౭	నెనుయుట	నెనయుట
,,	౮౫	గొనీ	గానీ
,,	౮౯	రామా!	రావణా!
,,	౯౩	బెడ	జెడ
,,	౧౦౯	టెక్కెవల	టెక్కెము
,,	,,	వలంకుల	వలంకుల
,,	౧౧౦	మివి	మిని
,,	౧౧౭	కొలువరల్	కొలువరుల్
,,	౧౨౦	బొలుపోక	బోలుపోక
,,	౧౨౭	పెంకెక్కగ	పెంపెక్కఁగ
,,	౧౨౫	డవావో!	డహాహో !
,,	౧౩౦	పలుకనేలా బమ్మో!	పలుకులొండననేల
,,	౧౩౬	రక్కెసయుక్తివులును	రక్కెసయుక్కివులున
,,	౧౪౪	మొలిచి	మొలువ
,,	౧౫౯	తోడుసూ	తొడుసూ
,,	౧౬౦	నన్మరా	మన్నురా
,,	౧౩౩	చేయుఁగల	చేయుఁగల
,,	౨౧౦	నపుడ	సీతఁగని
,,	౨౦౫	డొరలొకటొకటి	డొరులపుడొక టొక
,,	౨౦౮	చేచ్చితల	చేచ్చినతల
,,	౨౦౯	యిదే	యిందె
,,	౨౧౦	మొనలి	మొసలి
,,	౨౧౨	దల్చ	దర్ప
,,	౨౧౬	దంౘ్రి	దంౘ్రి
,,	౨౨౨	జజే	బజే
,,	౨౨౭	గలదె!	గలదే!
,,	౨౨౮	ౘ్రమగ్గియుఁ	ౘ్రమగ్గియుం
,,	,,	మాదిటు	మాదటు

నాయనాగనార్య వ్రాసిన కబ్బములు

1. వీరపూజ-విద్వత్పరీక్ష పఠనీయ వీరగాథ	2—50
2. తెలుఁగుతల్లి-అన్నిపక్షముల విమర్శించునది	1 00
3. తిలోత్తమ	1—25
4. తిలోత్తమా సాహసికము	1—25
5. ఉషారాజ్ఞి	1—25
6. ధాన్యమాలిని 7. వసంతోదయము (ఒక్కొక్కటి)	1—25
8. దేవయాని 1, 2 భాగములు ,,	1—25
9. శ్రీ రమణాభ్యుదయము	2—00
10. శ్రీరామకృష్ణ మహోదయము	2—00
11. సత్యాన్వేషి (శ్రీ గాంధీమహాత్మ చరిత్రము)	2—00
12. పృథ్వీరాజ విజయము	2—00
13. పరాధీనభారతము (ప్రౌఢ కావ్యము)	2—00
14. హృదయాభ్యుదయము సీతా-రామాదుల హృదయ వివరణము	2—00
15. పరివర్తనము	2—00
16. ఉద్బోధ సామ్యవాద-నిరూపణ-కల్పితకథ	2—00
17. ప్రణయిని-ఒక కవిదంపతుల ప్రణయగాథ	2—00
18. త్రిపురారహస్యము (వేదాంతము)	3—00
19. గీతానుగీత (భగవద్గీత)	3—00
20 మెచ్చులవచ్చె ముచ్చిలి - పారిజాతాపహరణము	2—00
21. మనువు పుట్టువు - మనుచరిత్ర (ఒక్కొక్కటి)	2—50
22. ఊర్వశి 23. శకుంతల 24. వెన్నెల పెండ్లి	1—50
25. రామకథ	4—00

ఈ 5—ను అచ్చుతెనుగు

అచ్చుకావలసినవి: 1. శ్రీహరిసాహస్రి 2. ఆర్యవాణీసాహస్రి
3. టంకసాల 4. రమణవాఙ్మయదశకము
5. ప్రబోధశతకపంచకము 6 ఉపనిషదను
వాద పంచకము రత్న వివణి వగైరా.

ఇవి ప్రాచీన కావ్యములవలె సలలిత విరచిత పద్యకావ్యములు.

యుద్ధకాండము, (2-వ భాగము)	౧౮౦	తెలిని	తెలివి
	౧౩	గొజ్జైలై	గొజ్జైలై
,,	౧౬	జూదల	జేదల
,,	౪౧	రండన	రమ్మన
,,	౪౫	విందుల	విందుం
,,	౭౭	నెనుయుట	నెనయుట
,,	౮౫	గానీ	గానీ
,,	౮౯	రామా!	రావణ!
,,	౯౩	బెడ	జెడ
,,	౧౦౯	టెక్కెవల	టెక్కెము
,,	,,	పలంకుల	వలంకుల
,,	౧౧౦	మివి	మిని
,,	౧౨౪	కొలువరల్	కొలువరుల్
,,	౧౨౦	బొలుపోక	బోలుపోక
,,	౧౨౪	పెంకెక్కఁగ	పెంపెక్కఁగ
,,	౧౨౫	డవావో!	డహాహా!
,,	౧౩౦	పలుకనేలా బమ్మో!	పలుకులొండననేలా
,,	౧౩౬	రక్కెసయుక్తివులును	రక్కెసయుక్కివులును
,,	౧౪౪	మొలిచి	మొలువ
,,	౧౫౯	తోడుసూ	తొడుసూ
,,	౧౬౦	నన్మరా	మన్నురా
,,	౧౭౭	చేయుఁగల	చేయఁగల
,,	౨౦౦	నపుడ	సీతఁగని
,,	౨౦౫	డొరులొక టొకటి	డొరులపుడొక టొక
,,	౨౦౮	చేచ్చితల	చెచ్చినతల
,,	౨౦౯	యిదే	యిందె
,,	౨౧౦	మొనలి	మొసలి
,,	౨౧౨	దల్చ	దర్ప
,,	౨౧౬	దంద్రి	దంద్రి
,,	౨౨౨	బజే	బజే
,,	౨౨౭	గలదె!	గలదే!
,,	౨౨౮	ముగ్గియుఁ	మ్రుగ్గియుం
,,	,,	మాదిట	మాదట

నాపునాగనార్య వ్రాసిన కబ్బములు

1.	వీరపూజ-విద్వత్పరీక్ష పఠనీయ వీరగాథ	2—50
2.	తెలుఁగుతల్లి-అన్నిపక్షముల విమర్శించునది	1 00
3.	తిలోత్తమ	1—25
4.	తిలోత్తమా సాహసికము	1—25
5.	ఉషారాజ్ఞి	1—25
6.	ధాన్యమాలిని 7. వసంతోదయము (ఒక్కొక్కటి)	1—25
8.	దేవయాని 1, 2 భాగములు ,,	1—25
9.	శ్రీ రమణాభ్యుదయము	2—00
10.	శ్రీరామకృష్ణ మహోదయము	2—00
11.	సత్యాన్వేషి (శ్రీ గాంధీమహాత్మ చరిత్రము)	2—00
12.	పృథ్వీరాజ విజయము	2—00
13.	పరాధీనభారతము (ప్రౌఢ కావ్యము)	2—00
14.	హృదయాభ్యుదయము సీతా-రామాదుల హృదయ వివరణము	2—00
15.	పరివర్తనము	2—00
16.	ఉద్బోధ సామ్యవాద-నిరూపణ-కల్పితకథ	2—00
17.	ప్రణయిని-ఒక కవిదంపతుల ప్రణయగాథ	2—00
18.	త్రిపురారహస్యము (వేదాంతము)	3—00
19.	గీతానుగీత (భగవద్గీత)	3—00
20	మెచ్చులవచ్చి ముచ్చిలి - పారిజాతాపహరణము	2—00
21.	మనువు పుట్టువు - మనుచరిత్ర (ఒక్కొక్కటి)	2—50
22.	ఊర్వశి 23. శకుంతల 24. వెన్నెల పెండ్లి	1—50
25.	రామకత	4—00

ఈ 5-ను అచ్చతెనుగు

అచ్చుకావలసినవి: 1. శ్రీహరిసాహస్రి 2. ఆర్యవాణీసాహస్రి
3. టంకసాల 4. రమణవాఙ్మయదశకము
5. ప్రబోధశతకపంచకము 6 ఉపనిషదనువాద పంచకము రత్నవివణి వగైరా.

ఇవి ప్రాచీన కావ్యములవలె సలలిత విరచిత పద్యకావ్యములు.